




www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM

NAVABHOOMI TELUGU DAILY — నవతరం తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada

ఎడిటర్ : అజీద్

హైదరాబాద్ | 19 సోమవారం | మే 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 244

Navabhoomi daily fallows..

Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur







## 3 దాడుల సూత్రధారి హతం

- లష్కర్-ఎ-తైబా, ఇతర ఉగ్రవాద నెట్‌వర్క్‌లలో కలకలం
- పాకిస్తాన్‌లోని సింధ్ ప్రావిన్స్‌లో ఘటన
- సైఫుల్లా ఖాలిద్‌ను కాల్చి చంపిన గుర్తుతెలియని దుండగులు
- ఖాలిద్ భద్రతపై ఇటీవలే లష్కర్ ఏ తైబా హెచ్చరిక

2



**ఇస్లామాబాద్-నవభూమి:** పాకిస్తాన్‌లోని సింధ్ ప్రావిన్స్‌లో జరిగిన ఒక సంఘటన లష్కర్-ఎ-తైబా, ఇతర ఉగ్రవాద నెట్‌వర్క్‌లలో కలకలం రేపింది. లష్కర్-ఎ-తైబా టాప్ కమాండర్ రజావుల్లా నిజామానీ అలియాస్ సైఫుల్లా ఖాలిద్ గుర్తు తెలియని దుండగుల చేతిలో కాల్చి చంపబడ్డాడు. సింధ్ ప్రావిన్స్‌లోని మట్లి నగరంలోని ఫాల్కారా చౌక్ సమీపంలో ఈ ఘటన జరిగింది. నిందితులు అతను ఇంటి నుంచి బయలుదేరుతుండగా లక్ష్యంగా చేసుకుని అక్కడికక్కడే హతమార్చారు. అబూ సైఫుల్లా ఖాలిద్ మలన్ ప్రాంతానికి చెందినవాడు. చాలా కాలంగా కాశ్మీర్‌లో ఉగ్రవాద కార్యకలాపాలలో చురుకుగా పాల్గొన్నాడు. కాశ్మీర్ జిహాద్ నుంచి తిరిగి వచ్చిన తరువాత లష్కర్-ఎ-తైబా అతనికి గాజీ అబూ సైఫుల్లా అనే బిరుదును ఇచ్చింది. అయితే, ఇటీవల సంస్థ అతడిని అప్రమత్తం చేసి అతని కార్యకలాపాలను పరిమితం చేయమని ఆదేశించినట్లు చెబుతారు. అంతేకాకుండా అతనికి భద్రత కూడా కల్పించారు. కానీ అతను మట్లి నగరంలోని తన ఇంటి నుంచి బయటకు వచ్చిన రోజునే దుండగులు అతని తల, ఛాతీలో కాల్పులు జరిపారు. అబూ సైఫుల్లా భారతదేశంలో లష్కర్ నిర్వహించిన అనేక పెద్ద దాడులకు సూత్రధారి. అతను భారతదేశంలో కనీసం మూడు ఉగ్రవాద దాడుల కుట్రలో కీలక పాత్ర పోషించినట్లు భావిస్తున్నారు. సైఫుల్లా బుర్రలో ఉన్న మూడు దాడులు లి రాంపూర్ సీఆర్‌పీఎఫ్ క్యాంప్‌పై దాడి... 2001లో ఉత్తరప్రదేశ్‌లోని రాంపూర్‌లోని సీఆర్‌పీఎఫ్ గ్రూప్ సెంటర్‌పై జరిగిన ఉగ్రవాద దాడి కుట్రను రజావుల్లా నిజామానీ రచించాడు. ఈ దాడిలో ఉగ్రవాదులు భారీగా

## గుల్జార్ హౌస్‌లో అగ్నిప్రమాదం 17 మంది మృతి ప్రధాని దిగ్భ్రాంతి

# మృత్యుఘోష

- పాతబస్తీ గుల్జార్ హౌజ్ వద్ద ఓ భవనంలో అగ్నిప్రమాదం
- 17 మంది దుర్మరణం..పలువురికి గాయాలు
- సంఘటనాస్థలంలో పలువురు సజీవదహనం
- రంగంలోకి దిగి 16 మందిని కాపాడిన అగ్నిమాపక సిబ్బంది
- షార్ట్ సర్క్యూటే కారణమని ప్రాథమిక నిర్ధారణ
- దుర్ఘటనపై ప్రధాని మోదీ,సీఎంలు రేవంత్,చంద్రబాబు దిగ్భ్రాంతి
- కేంద్రం తరఫున 2లక్షలు,రాష్ట్రం తరఫున 5లక్షల ఎక్స్‌గ్రేషియా

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో

హైదరాబాద్ నగరంలోని పాతబస్తీ చార్మినార్ వద్ద గల గుల్జార్ హౌజ్ పక్కనే ఇంట్లో ఘోర విషాదం చోటు చేసుకుంది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల భవనం మొదటి అంతస్తులో మంటలు చెలరేగి 17 మందిని బలితీసుకున్నాయి. మృతుల్లో ఇద్దరు చిన్నారులు,నలుగురు మహిళలు ఉన్నారు.ప్రమాదంలో పొగ కారణంగా పలువురికి ఊపిరి ఆడక స్పృహ కోల్పోయారు. వారిని ఉస్మానియా,యశోదా ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతున్నారు.మరికొందరు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ భారీ అగ్ని ప్రమాద ఘటనలో పలువురు గాయపడ్డారు. గాయపడినవారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు స్థానిక అధికారులు తెలియజేశారు. భారీ మంటల్లో పలువురు సజీవ దహనం ప్రమాద సమాచారం అందుతూనే, 11 ఫైర్ ఇంజన్లు రంగంలోకి దిగి మంటలను అదుపు చేయటానికి పని చేశాయి. 16 మందిని సహాయ సిబ్బంది రక్షించినట్లు పోలీసులు చెప్పారు. నేడు ఉదయం భవనం మొదటి అంతస్తులో మంటలు చెలరేగడంతో స్థానికుల సమాచారంతో అగ్నిమాపక సిబ్బంది రంగంలోకి దిగారు. భారీ మంటలు చెలరేగడంతో పలువురు భవనంలోనే సజీవ దహనమయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి .. కీలక ఆదేశాలతో ఇంకా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మరోవైపు పోలీసులు కేసు నమోదు చేసి అగ్ని ప్రమాదానికి గల కారణాలను దర్యాప్తు చేస్తున్నారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్టుగా తెలుస్తుంది. కాగా, ప్రమాద ఘటనపై దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గాయపడ్డవారికి మెరుగైన చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. పోలీస్, ఫైర్ విభాగం చేపడుతున్న చర్యలను సీఎం రేవంత్ రెడ్డి ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుంటున్నారు. దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన పీఎం.. హైదరాబాద్ ఇన్ ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ సహాయ చర్యలను పర్యవేక్షిస్తున్నారు. కాగా ప్రమాద కారణాలపై

## దారి తప్పిన పీఎస్ఎల్వీ-సీ 61 రాకెట్

- పీఎస్ఎల్వీ-సీ 61 రాకెట్ మూడో దశలో సాంకేతిక లోపం
- పూర్తికాని ప్రయోగం..వివరాలు చెబుతామన్న ఇస్రో ఛైర్మన్
- రెండు దశలు పూర్తి..మూడో దశలో తగ్గిన వేగం

2



**శ్రీహరికోట-నవభూమి:** పీఎస్ఎల్వీ-సీ 61 రాకెట్ మూడో దశలో సాంకేతిక లోపం తలెత్తింది. ప్రయోగం ఇంకా పూర్తికాలేదు. వివరాలన్నీ మళ్లీ వెల్లడిస్తామంటూ మిషన్ కంట్రోల్ సెంటర్ నుంచి ఇస్రో ఛైర్మన్ నారాయణన్ ప్రకటించారు. లైవ్ ఆగిపోయింది. అంతే.. ఏం జరిగిందనే దానిపై అందరిలోనూ

## కారు డోర్ లాక్.. నలుగురు చిన్నారుల మృతి

- విజయనగరం మండల పరిధి ద్వారపూడిలో తీవ్ర విషాదం
- విషాద సంద్రంలో ద్వారపూడి
- మరో ఘటనలో కుంటలో మునిగి మరో ముగ్గురు చిన్నారులు

2



## త్వరలోనే వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థ పునరుద్ధరిస్తాం

2

- ధరణి వల్ల సామాన్య రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారు
- అర్ధరాత్రి వీఆర్ఏ, వీఆర్వో వ్యవస్థను తీసేశారని పొంగులేటి మండిపాటు
- ప్రజలు కోరుకున్నట్టే కాంగ్రెస్ పాలన ఉంటుందన్న మంత్రి పొంగులేటి
- జూన్ 2వ తేదీ నాటికి ప్రభుత్వం ద్వారా లైసెన్స్ ఇచ్చి 6 వేల మంది సర్వేయర్లను తీసుకుంటాం



హైదరాబాద్-నవభూమిబ్యూరో

నలుగురు వ్యక్తుల స్వార్థం కోసమే గత ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను తీసుకువచ్చారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విమర్శలు గుప్పించారు. నాలుగు గోడల చర్చించి ఇష్టానుసారంగా ఆ నిర్ణయం తీసుకున్నారని ఆరోపించారు. ధరణి వల్ల సామాన్య రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని.. అందుకే ఆ దొరలను ఫామ్ హౌసుకి పంపారని వ్యాఖ్యానించారు. దొరకి ఏం ఆలోచన వచ్చిందో కానీ అర్ధరాత్రి వీఆర్ఏ, వీఆర్వో వ్యవస్థను తీసేశారని పొంగులేటి మండిపడ్డారు. త్వరలోనే వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థను పునరుద్ధరణ చేస్తామని మంత్రి తెలిపారు. ఇది పేదోడి ప్రభుత్వమని.. ప్రజలు కోరుకున్నట్టే కాంగ్రెస్ పాలన ఉంటుందని పేర్కొన్నారు. జూన్ 2వ తేదీ నాటికి ప్రభుత్వం ద్వారా లైసెన్స్ ఇచ్చి 6 వేల మంది సర్వేయర్లను తీసుకుంటామని స్పష్టం చేశారు. అంతే కాకుండా

## వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేశ్ అరెస్టు

- తాజాగా బెయిల్ పొందిన నందిగం
- తాజాగా మళ్లీ తుళ్ళూరులో కేసు నమోదు
- ఉద్దండరాయుని పాలెంలో నందిగం అరెస్టు
- ఇసకపల్లిరాజుపై నందిగం దాడి చేశారన్న అభియోగం

2



అమరావతి-నవభూమిబ్యూరో

రాష్ట్రంలో వైసీపీ అధికారం కోల్పోయిన నాటి నుంచీ బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేశ్‌కు కాలం కలిసి రావడం లేదు. ఇప్పటికే పలు కేసుల్లో నిందితుడుగా ఉన్న నందిగం సురేశ్ తాజాగా బెయిల్ రావడంతో కాస్త రిలాక్స్ అవుతున్నారు. ఇలాంటి సమయంలో మరోసారి ఆయనపై ఇంకో కేసు నమోదు చేసిన పోలీసులు ఏకంగా అరెస్టు కూడా చేశారు. దీంతో వైసీపీ నేతల వరుస అరెస్టుల క్రమంలో ఇది కూడా చేరిపోయింది. గుంటూరు జిల్లా ఉద్దండరాయుని పాలానికి చెందిన టీడీపీ కార్యకర్త ఇసకపల్లి రాజుపై నిన్న రాత్రి వైసీపీ నేత నందిగం సురేశ్ దాడికి పాల్పడ్డారు. సోదరుడు ప్రభుదాస్, బంధువులతో కలిసి టీడీపీ కార్యకర్తపై ఆయన దాడి చేసారని పోలీసులకు ఫిర్యాదు అందింది. దీంతో వెంటనే కేసు నమోదు చేసిన తుళ్లూరు పోలీసులు.. మధ్యాహ్నం ఉద్దండరాయుని పాలెంలో వైసీపీ నేత నందిగం సురేశ్ ను అరెస్టు చేశారు. అయితే టీడీపీ కార్యకర్త రాజుపై నందిగం సురేశ్ తో పాటు ఆయన బంధువులు దాడి చేయడం వెనుక కీలక కారణాలు వెలుగుచూశాయి. నిన్న రాత్రి ఉద్దండరాయుని పాలెంలోకి ఓ కారు

## అమరావతికి క్లియరెన్స్?

- నేడు రాజధాని ప్రాంత అభివృద్ధి మండలి భేటీ
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన భేటీ
- రాజధాని నిర్మాణానికి సంబంధించి పలు కీలక నిర్ణయాలు
- కొత్తగా చేపట్టదలిచిన భూసేకరణపై ప్రస్తావన

2



అమరావతి-నవభూమిబ్యూరో

రాజధాని అమరావతిపై నిర్మాణ వ్యవహారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- బీజేపీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం.. ముందడుగు వేయబోతోంది. నిర్మాణాలకు శ్రీకారం చుట్టబోతోంది. అమరావతిలో నిర్మాణాలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా పునః ప్రారంభానికి నోచుకున్న నేపథ్యంలో.. ఈ పనుల్లో వేగం పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. నిర్ణీత గడువులోగా ప్రధాన భవన సముదాయాలను అందుబాటులోకి తీసుకుని రావాలని భావిస్తోంది. దీనికి అనుగుణంగా అన్ని రకాల చర్యలు చేపట్టింది. ఈ పరిస్థితుల మధ్య రేపు రాజధాని ప్రాంత అభివృద్ధి మండలి భేటీ కాబోతోంది. ఇది- 48వ సమావేశం. దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షత వహించనున్నారు. రాజధాని నిర్మాణానికి సంబంధించి పలు కీలక నిర్ణయాలను తీసుకునే అవకాశం ఉంది. ఇందులో చర్చకు వచ్చిన అంశాలు, ప్రతిపాదనలను మంత్రివర్గంలో ఆమోదించవచ్చు. కేపిటల్ రీజియన్ పరిధిలో ఇప్పటివరకు మంజూరు చేసిన నిధులు- భూముల కేటాయింపు, చేపట్టిన నిర్మాణ పనులను సమీక్షించడం, జంగిల్ క్లియరెన్స్, రోడ్లు, ఔటర్ రింగ్ రోడ్డు, ఎక్స్ ప్రెస్ వే, ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ ప్రతిపాదనలపై చర్చిస్తారు. కొత్తగా చేపట్టదలిచిన భూసేకరణ కూడా ఇందులో ప్రస్తావనకు రానుంది. సీఆర్డీఏ 47వ సమావేశంలో ఆమోదించిన ప్రతిపాదనలపైనా చర్చిస్తారు. ఇదివరకు సీఆర్డీఏ భేటీలో గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారుల నివాస భవనాల సముదాయాలు, వాటికి కల్పించాల్సిన మౌలిక సదుపాయాలకు ప్రభుత్వం 1,732.31 కోట్ల రూపాయలకు అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే.లా యూనివర్సిటీ, క్వాంటం వ్యాలీ నిర్మాణానికి కేటాయించిన భూముల స్థితిగతులు ఈ సందర్భంగా చర్చకు రానున్నట్లు తెలుస్తోంది. ఈ రెండింటి కోసం ఇదివరకటి సీఆర్డీఏ సమావేశంలోనే ప్రభుత్వం భూములను కేటాయించింది. ఆదాయపు పన్ను విభాగం, రెడ్ క్రాస్ సొసైటీ, కోస్టల్ బ్యాంక్, ఐఆర్‌సీటీసీకి భూములను కేటాయించింది అప్పట్లో. ఆయా అంశాలపై చర్చించి ప్రభుత్వం తుది ఆమోదం తెలపనుంది. సీఆర్డీఏ సమావేశంలో ఆమోదం

## మద్యం ప్రియులకు దిమ్మతిరిగే షాక్..

- మళ్ళీ మద్యం ధరల పెంపు!
- మార్కెట్ ధరల ఆధారంగా కొత్త రేట్లు అమలులోకి
- మద్యం షాపులకు ఎక్సైజ్ శాఖ అధికారులు సర్క్యులర్లు
- 180 మిల్లీ లీటర్లకు క్వార్టర్ బాటిల్ పైన పది రూపాయలు,
- హాఫ్ బాటిల్ పైన రూ.20, ఫుల్ బాటిల్ పైన రూ.40

2



## మావో మూలాలపైనే దెబ్బ

- 126 నుంచి 6 జిల్లాలకు పడిపోయిన ఎర్రదండు
- ఆపరేషన్ కగార్ ప్రారంభం తర్వాత మావో ఉద్యమానికి దెబ్బ
- ఆరు దశాబ్దాల మావోయిస్టు ఉద్యమం అవసాన దశకు..
- నక్సల్స్ హింస 81 % తగ్గిందని కేంద్రం వెల్లడి

2



న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో

దేశంలో ఆపరేషన్ కగార్ ప్రారంభమైన తర్వాత మావోయిస్టు ఉద్యమం పూర్తిస్థాయిలో దెబ్బతిన్నది.దేశంలో ఆపరేషన్ కగార్ ప్రారంభమైన తర్వాత మావోయిస్టు ఉద్యమం పూర్తిస్థాయిలో దెబ్బతిన్నది. వచ్చే ఏడాది మార్చి 31 నాటికి నక్సల్స్ రహిత భారత్ ను ఆవిష్కరిస్తామని కేంద్రం ప్రభుత్వం ప్రకటిస్తోంది. ఆ లక్ష్యం చేరుకునేందుకు వడివడిగా అడుగులు వేస్తోంది. దీంతో ఆరు దశాబ్దాల మావోయిస్టు ఉద్యమం అవసాన దశకు చేరుకున్నట్లేనని అంటున్నారు. గత పదేళ్లలో దేశంలో నక్సలిజం చాలా వరకు తగ్గిపోయిందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం దీనికి ఉతమిస్తోందని అంటున్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాలతో నక్సల్స్ హింస 81% తగ్గిపోయిందని తాజాగా కేంద్రం ప్రకటించింది. తమ ప్రభుత్వం తీసుకున్న చర్యలతో దేశంలో నక్సల్స్ ప్రభావం 126 జిల్లాల నుంచి ఆరు జిల్లాలకు తగ్గిందని ఓ నివేదకలో కేంద్రం వెల్లడించింది. ఒకప్పుడు మావోయిస్టులకు కంచుకోటలుగా ఉన్న ప్రాంతాల్లో కేంద్ర బలగాలు క్యాంపులు ఏర్పాటు చేయడంతో మావోయిస్టులు తమ స్థావరాలను ఖాళీ చేయాల్సివచ్చిందని అంటున్నారు. పైగా నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో చిన్నారులకు విద్య, యువతకు వృత్తి నైపుణ్యంలో శిక్షణ, రోడ్ల నిర్మాణం, 4జీ నెట్ వర్కుతో సెల్ ఫోన్ సౌకర్యం, పోలీసు స్టేషన్ల ఏర్పాటుతో మావోయిస్టుల ఉద్యమం బాగా దెబ్బతిన్నదని చెబుతున్నారు. మావోయిస్టుల రిక్రూట్మెంట్లు, కమ్యూనికేషన్, రవాణా వనరులపై దెబ్బకొట్టింది కేంద్ర ప్రభుత్వం. 2014లో కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత నక్సల్స్ ఏరివేతను వేగవంతం చేసిందని ప్రకటించింది. దీనిలో భాగంగా 2014లో 126 జిల్లాల్లో మావోయిస్టులు ప్రభావం చూపగా, 2018 వచ్చేసరికి 90 జిల్లాలకు పడిపోయారని, 2021లో 70 జిల్లాలకు 2024లో 38 జిల్లాలకు ప్రస్తుతం

## చైనాను కుదిపిన భూకంపం

- 3 రోజుల తేడాతో ఒకే ప్రాంతంలో భూమి ప్రకంపించడం ఇది రెండోసారి
- భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్ పై 4.5గా నమోదు
- ఉపరితలం నుంచి 10 కిలోమీటర్ల లోతున టెక్టానిక్ ప్లేట్స్‌లో చోటు చేసుకున్న పెను కదలిక

2



బీజింగ్-నవభూమిబ్యూరో

చైనాలో భూకంపం సంభవించింది. ఆ దేశ ఉత్తర ప్రాంతాన్ని వణికించింది. సరిగ్గా మూడు రోజుల తేడాతో ఒకే ప్రాంతంలో భూమి ప్రకంపించడం ఇది రెండోసారి కావడం, దాని తీవ్రత కూడా దాదాపుగా ఒకేరకంగా ఉండటం ప్రాధాన్యతను సంతరించుకుంది.

తాజా భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్ పై 4.5గా రికార్డయింది. ఆదివారం రాత్రి సరిగ్గా 11 గంటల సమయంలో చైనా ఉత్తర ప్రాంతంలో ఉన్న నగ్కు ప్రీ-ఫెక్షర్‌లో భూమి ప్రకోపించింది. ఉపరితలం నుంచి 10 కిలోమీటర్ల లోతున టెక్టానిక్ ప్లేట్స్ లో చోటు చేసుకున్న పెను కదలికల వల్ల భూమి ప్రకంపించినట్లు నేషనల్ సెస్మాలజీ సెంటర్ తెలిపింది. ఈ భూకంపం వల్ల ప్రాణనష్టం సంభవించినట్లు ఇప్పటివరకు

## అమెరికాను వణికించిన టోర్నడో



- 27 మంది దుర్మరణం
- కర్ఫ్యూ విధించిన అధికారులు

2

లారెల్ కౌంటీ-నవభూమిబ్యూరో

అమెరికా మధ్య-పశ్చిమ ప్రాంతాన్ని ఒక భయంకరమైన తుఫాను అతలాకుతలం చేసింది. ఈ బీభత్సంలో ఇప్పటివరకు కనీసం 27 మంది ప్రాణాలు కోల్పోయారు. అమెరికా మధ్య-పశ్చిమ ప్రాంతాన్ని ఒక భయంకరమైన తుఫాను అతలాకుతలం చేసింది. ఈ బీభత్సంలో ఇప్పటివరకు కనీసం 27 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో కెంటకీలో సంభవించిన పెనుగాలుల కారణంగా మరణించిన తొమ్మిది మంది కూడా ఉన్నారు. శుక్రవారం రాత్రి లారెల్ కౌంటీలో వచ్చిన టోర్నడో కారణంగా చాలా మంది తీవ్రంగా గాయపడ్డారని కెంటకీ అధికారులు తెలిపారు. లారెల్ కౌంటీ షెరీఫ్ జాన్ రూట్ కార్యాలయం సోషల్ మీడియాలో ఒక ప్రకటన విడుదల చేస్తూ, ప్రాణాలతో బయటపడిన వారి కోసం ప్రభావిత ప్రాంతంలో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపింది. ఇదిలా ఉండగా మిస్సోరీలో ఏడుగురు మరణించారు. అధికారులు ఇంటింటికి వెళ్లి చిక్కుకున్న లేదా గాయపడిన వారి కోసం వెతుకుతున్నారు. మిస్సోరీలో కనీసం ఒక టోర్నడోతో సహా అనేక తుఫానులు సంభవించాయి. ఈ తుఫానులు శుక్రవారం వచ్చిన భీకరమైన వాతావరణ వ్యవస్థలో భాగం, దీని

## నవ వార్త



# ఎస్సీవర్గీకరణ వ్యతిరేకిస్తూ తెలంగాణ హైకోర్టులో కేసు పెండింగ్



**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి, మే 18:** తెలంగాణ ప్రభుత్వం గౌరవ సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పు మరియు గైడ్లైన్సును సరి అయిన విధంగా పరిశీలించకుండా ఉమ్మడి రాష్ట్రంలో 2011 జనాభా లెక్కల ప్రాతిపదికన వర్గీకరణ చేశారు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అనుసరించి ఎమ్మరిటికల్ డేటా చేయలేదు సుప్రీమ్ కోర్టు తీర్పును అనుసరించి అన్ని విషయాలు పరిగణలోకి తీసుకోకుండా దేశంలో మేమే మొదటి సారిగా ఎస్సీ వర్గీకరణ చేశాము అని గొప్పలు చెప్పుకోవడానికి తొందర పడి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ చేశారు ఈ విషయం పైన మాల మహానాడు ఎస్సీ హక్కుల పోరం తరఫున తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేయడం జరిగింది. రెండు వాయిదాల తర్వాత కూడా రాష్ట్ర ప్రభుత్వం కౌంటర్ దాఖల చేయలేదు కేసు పెండింగ్ లో ఉన్నది. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం తొందరపడి ఉద్యోగాల నియామకం గురించి ఎలాంటి నోటిఫికేషన్ ఇవ్వరాదని మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు పూర్వ సహాయ ప్రభుత్వ న్యాయవాది తల్లమల్ల హసేన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిడ్ల పరంజ్యోతి రావు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడ్ల నాగరాజు, మాల మహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ముండ్లగిరికాంతయ్య, జాతీయ ప్రధాన కార్యదర్శి మేకతొట్టి కాంతయ్య బండి అశోక్ మంచాల వెంకటస్వామి రాష్ట్ర ఉపాధ్యక్షులు కామర్ల జానయ్య రాష్ట్ర కార్యదర్శి దాసరి దేవయ్య బేగరి శివరాజ్ మన్నే కృష్ణయ్య వెలుతురు సదానందం బంజ భూమన్న గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బండ వరప్రసాదరావు ప్రధాన కార్యదర్శి బొల్లు సత్యం మాల మహానాడు ఉద్యోగ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎడ్ల ముక్కంటి జి నర్సింగరావు కట్ట దుర్గాప్రసాద్ సంద యాదయ్య తెలిపారు.





## పెదపాడు శాఖా గ్రంథాలయంలో శిక్షణ తరగతులు

**దెందులూరు మే 18 నవభూమి :** పెదపాడు శాఖా గ్రంథాలయం నందు ఉచిత వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా ఆదివారం విద్యార్థిని విద్యార్థులకు రిసోర్స్ పర్సన్ వి. సత్యనారాయణ "సరోజినీ నాయుడు" జీవిత చరిత్రను విపులంగా తెలియపరచి , వీరి తల్లిదండ్రులు డాక్టర్ అఘోరనాథ చటోపాధ్యాయ, సుందరీ దేవి వీరికి తొలి సంతానంగా సరోజినీ నాయుడు ది:13/02/1879 లో జన్మించినారు. వీరు జన్మత కవయిత్రి,వీరిని భారత కోకిల అని ప్రశం సించే వారు. ఆమె కవితలు రచనలకు "కైసర్-ఇ- హింద్" బంగారు పతకాన్ని సరోజిని నాయుడుకి సంపాదించి పెట్టాయి. తరువాత మహాత్మా గాంధీ, నెహ్రూతో పరిచయాలు వారితో కలిసి స్వాతంత్రోద్యమంలో పాల్గొన్నారు. 1947 ఆగస్టు 15న భారతదేశనికి స్వతంత్రం వచ్చిన తర్వాత దేశంలో అతి పెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ కు ఈమె తొలి మహిళా గవర్నర్‌గా పనిచేశారని తెలియజేశారు. అనంతరం పాణ్యం రామ శేష శాస్త్రి రచించిన "అనగనగా యదార్ధ గాథలు"అనే పుస్తకం నుండి "పిల్లల పెంపకంలో క్రమశిక్షణ" అనే నీతి కథను రిసోర్స్ పర్సన్ అట్లూరి సతీష్ కుమార్ విద్యార్థులచే చదివించడం, పుస్తక పఠనం చేయించడం, చదవటం నాకు ఇష్టం అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తరువాత ఆటవిడుపులో భాగంగా బాల,బాలికలకు ఇండోర్ గేమ్స్" లూడో మరియు స్నేక్ గేమ్స్"నేర్పించి ఆడించడం జరిగింది. ఈ కార్యక్రమంనకు 16 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొనినారు. ఈ కార్యక్రమం అంతయు పెదపాడు గ్రంథాలయ అధికారి దుగ్గిపోగు జాన్ బాబు గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది.పాల్గొనిన విద్యార్థిని విద్యార్థులకు స్నాక్స్ పంచిపెట్టడం జరిగినదని తెలియజేశారు.

## జవాన్లు సేవలు ప్రజలు ఎప్పటికి మరువలేరు

### కొల్లేరు సంక్షేమ సమితి చైర్పర్సన్ ముంగర ఉమాదేవి





**దెందులూరు మే 18 నవభూమి** 2001లో ఐదుగురు ఉగ్రవాదులు ఆర్మీ డ్రెస్సులు వేసుకొని అంబాసిడర్ కార్ లో పార్లమెంట్ గేటు నెంబర్ ఒకటి వైపు వేగంగా దూసు కొచ్చారు. పార్లమెంట్ మీద దాడి చేసి 200 మంది ఎంపీలను మట్టు పెట్టాలనేది ఉగ్రవాదుల వ్యూహం. అదే సమయంలో అక్కడ విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ అయిన కమలేష్ యాదవ్ కార్ స్పీడ్ లో తేడాను గమనించి ఏదో తప్పు జరుగుతుందని భావించి కారు ఆపడానికి కారు వెంబడి పరిగెత్తింది. పార్లమెంట్లో సాధారణ సెక్యూరిటీ పోస్ట్ లో ఉన్న వాళ్ళ దగ్గర ఆయుధాలు ఉండకూడదు అనే రూల్ వలన చేతిలో ఆయుధం లేని ఆమె పైన ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరిపి దాడి చేసి 11 బుల్లెట్లు ఆమె కడుపులో దింపారు. చనిపోయే చివరి నిమిషంలో కూడా వాకీటాకీలో ఉగ్రవాదులు పార్లమెంట్లోకి వచ్చారని సెక్యూరిటీని అలర్ట్ చేసి వారిని మట్టుపెట్టి చంపేంత సమయం వారికి ఇచ్చింది .200 మందిల ప్రాణాలను కాపాడిన ఆమె వీరత్వానికి నిజంగా సెల్యూట్ అని మనం దేశ రక్షణ కోసం నిరంతరం పనిచేస్తున్న జవానులకు దేశ ప్రజలందరూ రుణపడి ఉంటారని దెందులూరు నియోజకవర్గ మహిళా నాయకురాలు పైడిచింతపాడు గ్రామానికి చెందిన కొల్లేరు సంక్షేమ సమితి చైర్పర్సన్ ముంగర ఉమాదేవి అన్నారు

## 100 ఏళ్ళ ఆలయంలో రాజగోపురం నిర్మాణం ఒక అద్భుత కట్టడం

### మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి ప్రశంస



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** నేరేడ్మెట్ ప్రధాన రోడ్డులో ఉన్న శ్రీ అన్నపూర్ణ సహిత శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయం లో నిర్మించిన ఆలయ రాజ గోపురం నిర్మాణం ఒక అద్భుతమైన కట్టడం అని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రశంసించారు. ఆదివారం అయన ఆలయాన్ని సందర్శించి ప్రతిష్ట పూజా కార్యక్రమాలలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం ఒక సంవత్సరం వ్యవధిలోనే ఆలయ కమిటీ పట్టుదల తో ఈ అద్భుతమైన రాజగోపారాన్ని నిర్మించడం అభినందనీయమన్నారు ఇంకా ఆధ్యాత్మిక కార్యక్రమాలు మరిన్ని కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులతో పాటు పార్టీ నాయకులు గంగాధరి కృష్ణ మాజీ కార్పొరేటర్ ఎన్ జగదీష్ గౌడ్ కొత్తింటి అశోక్ జనార్ధన్ శైలేష్ తదితరులు పాల్గొన్నారు.



# కారు డోర్ లాక్..నలుగురు చిన్నారుల మృతి

**విజయనగరం-నవభూమి:** విజయనగరం మండల పరిధి ద్వారపూడిలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కారులో డోర్ వేసుకుని ఉన్న నలుగురు పిల్లలు ఊపిరాడక మృతి చెందారు. చిన్నారుల మృతదేహాలను మహారాజ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చిన్నారులు కంది మనేశ్వరి (6), బూర్ల చారులత(7), బూర్ల జాస్రిత (8), పంగి ఉదయ్ (7) ఆడుకుంటూ కారులోకి ఎక్కి కూర్చొన్నారు. తర్వాత కారు డోర్ తీసేందుకు చిన్నారులు ప్రయత్నించినా వాళ్లకి వీలు కాలేదు. డోర్ ఆటోమెటిక్ లాక్ పడడంతో చిన్నారులు ఊపిరాడక తుదిశ్వాస వదిలారు. ఈ ఘోరమైన ఘటనతో గ్రామమంతా విషాదం నెలకొంది. పిల్లల తల్లిదండ్రులతో పాటు, వాళ్ల బంధువులు, ఊర్లోని వాళ్లు కన్నీరుమున్నీరవుతున్నారు. ఆ క్లిష్ట సమయంలో కారులోని చిన్నారులు ఊపిరందక పడుతున్న నరకయాతనను ఎవరూ గుర్తించకపోవడంతో చివరికి ముక్కుపచ్చలారని పసివాళ్లు విగతజీవుల్లా మారిపోయారు.ఇదిలా ఉండగా, ఏపీలోనే జరిగిన మరో రెండు ఘోర ఘటనల్లో పసివాళ్లు ప్రాణాలు కోల్పోయారు. చిత్తూరు జిల్లా దేవరాజపురంలో ఆడుకుంటూ వెళ్లి ప్రమాదవశాత్తూ కుంటలో పడి గౌతమి(7), షాలిని(6), అశ్విన్(7) ప్రాణాలు కోల్పోయారు. ఇక, ఏలూరు జిల్లాలో జల్లేరు జలాశయం చూసేందుకు వెళ్లిన షేక్ సిద్ధిఖ్(10), అబ్దుల్(7)నీట మునిగి ప్రాణాలొది లారు. ఇలా ఈ ఒక్కరోజులో మొత్తం తొమ్మిది మంది చిన్నారులు దురదృష్టవశాత్తూ ప్రాణాలు కోల్పోయారు.

# దారి తప్పిన పీఎస్ఎల్వీ-సీ 61 రాకెట్

**(1వపేజీ తరువాయి)**ఉత్కంఠ. కాసేపటికే మూడో దశలో రాకెట్ వేగం తగ్గి తన గమనాన్ని వీడి దిశ మార్చుకుని విఫలం చెందడంతో శాస్త్రవేత్తలు నిరాశ చెందారు. ఒక్కసారిగా బాధతో కూడిన నిశ్శబ్దం ఆవరించింది. షార్, శ్రీహరికోట సమీపంలోని సూళ్లూరుపేట, సమీప గ్రామాలన్నీ రాకెట్ ప్రయోగమని సందడిగా ఉన్నాయి. తెల్లవారు జామునుంచే అందరి కళ్లు షార్ వైపే. శనివారం ఉదయం 7.59 గంటలకు ప్రారంభమైన కౌంట్‌డౌన్ నిర్విఘ్నంగా 22 గంటల పాటు కొనసాగి.. ఆదివారం ఉదయం సరిగ్గా 5.59 గంటలకు నిర్దేశిత సమయానికే పీఎస్ఎల్వీ-సీ 61 రాకెట్ నింగిలోకి ఎగిరింది. వీక్షకులతో పాటు షార్ శాస్త్రవేత్తలు, భవనాల పైకెక్కి రాకెట్‌ను చూస్తున్న వారంతా చప్పట్లు కేరింతలు కొడుతూ ఆనందంగా చూశారు. మిషన్ కంట్రోల్ సెంటర్‌లో రాకెట్ గమనాన్ని చూస్తున్న ఇస్రో చైర్మన్ డాక్టర్ వి.నారాయణన్, సహచర శాస్త్రవేత్తలు చూస్తుండగానే రాకెట్ రెండు దశలు సునాయసనంగా పూర్తిచేసుకొంది. మూడో దశ ప్రారంభమై గమనం వేగం తగ్గి దారితప్పింది. శాస్త్రవేత్తల్లో ఉత్కంఠ. రాకెట్ ప్రయోగ లైవ్ కూడా కాసేపు నిలిపివేశారు. అందరిలో ఏం జరిగిందో తెలియని పరిస్థితి. సరిగ్గా 12 నిమిషాలకు ఇస్రో చైర్మన్ మిషన్ కంట్రోల్ సెంటర్ నుంచి పీఎస్ఎల్వీ-సీ 61 రాకెట్ మూడో దశలో సాంకేతిక లోపం తలెత్తిందని, ప్రయోగం ఇంకా పూర్తికాలేదని చెప్పారు. మరోవైపు లైవ్ ఆగింది. దీంతో అప్పటి వరకు సందడిగా ఉన్న మీడియా సెంటర్‌తో పాటు షార్ ప్రాంతమంతా నిశ్శబ్ద వాతావరణంతో మూగపోయింది. ఈ రాకెట్ ద్వారా పంపిన నిఘా నేత్ర ఉపగ్రహం నింగిలోకి పోకుండా విఫలం చెందింది. ఇస్రో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రయోగించిన ఈవోఎస్-09 (రీశాట్-1బీ) ఉపగ్రహ ప్రయోగం విఫలమవడం అందరినీ నిరాశ పరిచింది.

**శాస్త్రవేత్తల్లో తీవ్ర నిరాశ**

ప్రయోగం విఫలమని ఇస్రో చైర్మన్ డాక్టర్ వి.నారాయణన్, షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్‌తో కలిసి మీడియా సెంటర్‌కు వచ్చి చెప్పారు. ఇప్పటి వరకు సాలిడ్ మోటారు మూడో దశలో చిన్నపాటి లోపం కూడా తలెత్తలేదు. భారీ ఉపగ్రహాలు, ఒకేసారి 103 ఉపగ్రహాలను కూడా పీఎస్ఎల్వీ రాకెట్ల ద్వారా ఇస్రో శాస్త్రవేత్తలు అలవోకగా అంతరిక్షంలోకి పంపి విజయకేతనం ఎగురవేశారు. అలాంటిది కీలకమైన దేశ రక్షణకు సంబంధించిన ఉపగ్రహ ప్రయోగంలో ఎందుకిలా జరిగిందని తలలుపట్టుకుంటున్నారు. జనవరిలో జీఎస్ఎల్వీ-ఎఫ్ 15 ద్వారా ఎన్‌వీఎస-02 ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించారు. మూడు రోజుల తరువాత ఉపగ్రహం నుంచి సంకేతాలు అందలేదు. దీంతో ఆ ప్రయోగం పాక్షిక విజయంగానే మిగిలింది. ఇప్పుడు 101వ ప్రయోగం సాంకేతిక సమస్య తలెత్తి విఫలం చెందడంతో శాస్త్రవేత్తలు తీవ్ర నిరాశ చెందారు.

**ప్రయోగాన్ని తిలకించిన పార్లమెంటరీ కమిటీ**

పీఎస్ఎల్వీ-సీ 61 ప్రయోగాన్ని పార్లమెంటరీ స్థాయి కమిటీ సభ్యుల బృందం తిలకించింది. ఏడుగురితో కూడిన ఈ సభ్యుల బృందం శనివారం రాత్రి శ్రీహరికోటలోనే బసచేసి మిషన్ కంట్రోల్ సెంటర్ నుంచి రాకెట్ ప్రయోగాన్ని వీక్షించారు.

దేశ రక్షణకు సంబంధించిన ఉపగ్రహ ప్రయోగం కావడంతో వీరు ఆసక్తిగా తిలకించారు. ప్రయోగం విఫలమైందని తెలిసి.. వీరు శాస్త్రవేత్తల భుజం తట్టి అభినందిస్తూ లోపాన్ని సరిచేసి మరో ప్రయోగాన్ని విజయవంతం చేయాలని ప్రోత్సహించారు.

# మద్యం ప్రియులకు దిమ్మతిరిగే షాక్..

**(1వపేజీ తరువాయి)**తెలంగాణ రాష్ట్రంలో మందు బాబులకు ఊహించని షాక్ తగిలింది. ఇప్పటికే ధరా ఘాతంతో ఇబ్బంది పడుతున్న మందుబాబులు, తాజాగా మరో మారు లిక్కర్ ధరలు పెంచాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో వడదెబ్బ కొట్టినట్టు షాక్ లో ఉన్నారు. ఇటీవల బీర్ల ధరలను పెంచిన రాష్ట్ర ప్రభుత్వం, ఇప్పుడు ఇతర మద్యం ధరలను కూడా పెంచడానికి సిద్ధమైంది.

**మద్యం ధరల పెంపు సర్క్యులర్**

మార్కెట్ ధరల ఆధారంగా కొత్త రేట్లు అమలులోకి రానున్నాయని తెలుస్తుంది. తాజాగా తెలంగాణ రాష్ట్రంలో కొత్త ధరలు అమలులోకి వచ్చే అవకాశం కనిపిస్తుంది. మద్యం ధరలను పెంచుతున్నట్టు ఇప్పటికే మద్యం షాపులకు ఎక్సైజ్ శాఖ అధికారులు సర్క్యులర్లు పంపినట్లు సమాచారం. ఆ సర్కులర్ ప్రకారం లిక్కర్ ధరలను పెంచి విక్రయించవలసి ఉంటుంది. ఈ మేరకు లిక్కర్ షాపులు సిద్ధం అవుతున్నాయి.

**లిక్కర్ ధరల పెంపు ఇలా ఉండే అవకాశం**

దీని ప్రకారం 180 మిల్లీ లీటర్లకు క్వార్టర్ బాటిల్ పైన పది రూపాయలు, హాఫ్ బాటిల్ పైన 20 రూపాయలు, ఫుల్ బాటిల్ పైన 40 రూపాయలు లిక్కర్ ధరలు పెంచుతున్నట్టు సమాచారం. అయితే మద్యం దుకాణాలకు జారీ చేసిన సర్కులర్ లో ఈ విషయాన్ని ఎక్సైజ్ శాఖ స్పష్టంగా పేర్కొన్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే ఈ సంవత్సరం ఫిబ్రవరి మాసంలో బీరు ధరలను 15 శాతం పెంచింది ప్రభుత్వం.

**అధికారిక ప్రకటన చెయ్యని ఎక్సైజ్ శాఖ**

లిక్కర్ ధరలను కూడా పెంచడానికి ప్రతిపాదనలు సిద్ధం చేసింది. 10 నుంచి 15 శాతం వరకు లిక్కర్ ధరలను పెంచాలని తెలంగాణ ప్రభుత్వం భావించింది. ఇక ఫైనల్‌గా త్వరలోనే మద్యం ధరల షాక్ ఇవ్వడానికి రంగం సిద్ధం చేస్తుంది .అయితే ఇప్పటివరకు లిక్కర్ ధరలను పెంపు చేస్తున్నట్టు ఎక్సైజ్ శాఖ అధికారికంగా ప్రకటన చేయలేదు.

**ధరల పెంపుపై మందుబాబుల ఆందోళన**

దీంతో మద్యం ప్రియులను లిక్కర్ ధరల పెంపు పైన ఆందోళన నెలకొంది. ఇటీవలే బీర్ల ధరలు పెంచారని, మళ్ళీ ఏం ధరల పెంపు అని మద్యం ప్రియులు వాపోతున్నారు. అయితే ధరలను పెంచినా మందు బాబులు మాత్రం లిక్కర్ కొనుగోలు చేసి తాగడంలో తగ్గేదే లేదు అన్నది మనందరికీ తెలిసిందే.

### హైదరాబాద్‌లో కొత్త కార్పొరేట్ కార్యాలయాన్ని

# ప్రారంభించిన గోల్డ్‌మెడల్ ఎలక్ట్రికల్స్



**ఖైరతాబాద్ మే 18( నవభూమి ప్రతినిధి)** భారతదేశంలోని ప్రముఖ ఫాస్ట్ మూవింగ్ ఎలక్ట్రికల్ గూడ్స్ (.ఎఫ్ ఎం ఈ జి ) కంపెనీలలో ఒకటైన గోల్డ్‌మెడల్ ఎలక్ట్రికల్స్ ఇటీవల హైదరాబాద్‌లో తమ కొత్త కార్పొరేట్ కార్యాలయం , ప్రత్యేక షోరూమ్‌ను ప్రారంభించింది. ఈ అత్యాధునిక సౌకర్యాన్ని గౌరవనీయులైన తెలంగాణ ప్రభుత్వ రోడ్లు %డ% భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు ప్రారంభించారు. హైదరాబాద్‌లోని ప్రముఖ వాణిజ్య కేంద్రమైన జాంబాగ్ రోడ్డులో వ్యూహాత్మకంగా ఏర్పాటు చేసిన గోల్డ్‌మెడల్ కార్యాలయం, కొఠారి ల్యాండ్‌మార్క్ భవనంలోని ఐదు అంతస్తులకు విస్తరించి ఉంది. 70,000 చదరపు అడుగులకు పైగా విస్తరించి ఉన్న ఈ కేంద్రంలో ఆధునిక కార్యాలయ స్థలాలు, గిడ్డంగి సామర్థ్యం తో పాటుగా గోల్డ్‌మెడల్ యొక్క విస్తృత శ్రేణి మాడ్యులర్ స్విచ్‌లు, హోమ్ ఆటోమేషన్ సొల్యూషన్స్, విద్యుత్ ఆదా చేసే ఎల్ఈడి లైట్లు, అధిక-నాణ్యత కలిగిన ఫ్యాన్‌లు, లీనమయ్యే మ్యూజిక్ ప్లేయర్‌లు మరియు మరిన్నింటిని ప్రదర్శించే ప్రీమియం షోరూమ్ ఉన్నాయి. ఉత్పత్తులను ప్రదర్శించడంతో పాటు, గోల్డ్‌మెడల్ బృందంతో కలవడానికి మరియు సంభాషించడానికి సందర్శకులకు ఆధునిక మరియు సౌందర్యపరంగా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఈ షోరూమ్ అందిస్తుంది. కొత్త కార్యాలయం ప్రారంభం గురించి గోల్డ్‌మెడల్ ఎలక్ట్రికల్స్ డైరెక్టర్ శ్రీ ప్రవీణ్ జైన్ మాట్లాడుతూ, "దక్షిణ భారతదేశ విద్యుత్ రంగంలో చాలా కాలంగా విశ్వసనీయమైన సంస్థగా గోల్డ్‌మెడల్వెలుగొందుతుంది. హైదరాబాద్‌లో పూర్తి స్థాయి కార్పొరేట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం మా చిరకాల కోరిక. మేము కొత్త ఆర్థిక సంవత్సరాన్ని ప్రారంభించిన వేళ, దీనిని సాధ్యం చేసుకోవటం మాకు సంతోషంగా ఉంది. ఈ కొత్త కార్యాలయం రాబోయే కాలంలో మరింత వృద్ధి , విజయానికి వేదికగా నిలుస్తుందని మేము విశ్వసిస్తున్నాము" అని అన్నారు. గోల్డ్‌మెడల్ త్వరలో ప్రారంభించబోయే అత్యాధునిక సిపివిసి తయారీ కేంద్రానికి కూడా హైదరాబాద్ వేదికగా నిలువనుంది. చందన్‌వెల్లిలో 10 ఎకరాల స్థలంలో విస్తరించి ఉన్న ఈ ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తి స్థాయిలో వేగవంతంగా జరుగుతోంది. సంవత్సరాంతానికి ఇక్కడ కార్యకలాపాలను ప్రారంభించనున్నారు. ఈ ప్రాజెక్టుకు తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ ( టి ఎస్ ఐ ఐ. ) మద్దతు ఇస్తూ , పారిశ్రామిక ప్రాంతాల అభివృద్ధి పథకం ద్వారా మౌలిక సదుపాయాలను అందిస్తుంది. దక్షిణ భారతదేశంలో గోల్డ్‌మెడల్ కార్యకలాపాల వృద్ధిలో హైదరాబాద్‌లోని కొత్త కార్పొరేట్ కార్యాలయం మరో ముందడుగు. ఇది ఆవిష్కరణ, వృద్ధి మరియు ప్రాంతీయ అభివృద్ధికి గోల్డ్‌మెడల్ నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది.

# కొనసాగుతున్న కుల వివక్షత

**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, మే 18 :** తరతరాలుగా భారతదేశంలో కుల వివక్షత కొనసాగుతుందని నేటి ఆధునిక కాలంలో కూడా అన్ని స్థాయిల్లో వివక్షత కొనసాగడం ఆందోళనకరమని సీనియర్ జర్నలిస్ట్ లోతుకుంట జ్ఞాన మాల కమిటీ సభ్యులు అస శ్రీరాములు ఆందోళన చేశారు . ఆదివారం లోతు గుంటలో 115 వ వారం జ్ఞానమాల కార్యక్రమంలో పాల్గొన్నారు. నేటి ఆధునిక కాలంలో కూడా కులం దేవుడు మతం పేరుమీద వివక్షత కొనసాగడం సమాజాభివృద్ధికి గొడ్డలి పెట్టు లాంటిదని అని చెప్పారు. ఒకే మతంలోని రకరకాల పేర్లమీద వాదనలు చేస్తున్నారని చెప్పారు. సమసమాజ నిర్మాణం కావాలంటే కుల రహిత సమాజం కావాలని నాటి సంఘసంస్కర్తలు కోరుకున్నారని వివరించారు. సమాజంలోని పేదలు అనగారిన వర్గాలకు చేయూతనిచ్చి సమాజంలో వారికి గౌరవ స్థానాన్ని నెలకొల్పాలని సంఘసంస్కర్తలు పాటుపడుతుంటే మూడ ఆచారాలు వ్యవహారాల పేరుతో ఇంకా మతం కులమంటూ కొట్టుకుంటున్నారని ఇది మంచి పరిణామం కాదని చెప్పారు.

## మృత్యుఘోష

**(1వపేజీ తరువాయి)**పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గాయపడ్డవారిని సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా హైదరాబాద్ మీర్‌చౌక్‌లో ఆదివారం తెల్లవారుజామున జరిగిన భారీ అగ్ని ప్రమాద విషాదంపై పీఎం మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున పరిహారాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. రెండు లక్షల పరిహారం ప్రకటన చార్మినార్ పరిధి గుల్జార్‌హౌస్‌లో జరిగిన అగ్నిప్రమాద ఘటనపై స్పందించిన ప్రధాని అగ్ని ప్రమాదంలో పలువురి మృతి కలచివేసిందన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. క్షతగాత్రులకు రూ.50 వేల పరిహారం అందిస్తామని తెలిపారు.

## అమెరికాను వణికించిన టోర్నడో

**(1వపేజీ తరువాయి)**కారణంగా విస్కాన్సిన్‌లో టోర్నడో వచ్చింది. గ్రేట్ లేక్స్ ప్రాంతంలో లక్షలాది మంది వినియోగదారులు విద్యుత్ లేకుండా ఉండాల్సి వచ్చింది. టెక్సాస్‌లో తీవ్రమైన వేడి గాలులు వీచాయి. తుఫాను కారణంగా భవనాలు ధ్వంసమయ్యాయి. చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. అధికారులు స్థానికులను సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. సెయింట్ లూయిస్ మేయర్ కారా స్పెన్సర్ మాట్లాడుతూ.. ఈ విపత్తు కారణంగా 5,000 కంటే ఎక్కువ ఇళ్లు దెబ్బతిన్నాయని తెలిపారు. అనేక ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించారు. పరిస్థితి నిజంగా వినాశకరమని స్పెన్సర్ అన్నారు. నగరంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించే ప్రక్రియ కొనసాగుతోందని, అత్యధిక నష్టం జరిగిన ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించామని ఆమె తెలిపారు. వాతావరణ శాఖ ప్రకారం.. సెయింట్ లూయిస్ ప్రాంతంలోని మిస్సౌరీలోని క్లేటన్‌లో మధ్యాహ్నం 2:30 నుంచి 2:50 గంటల మధ్య భీకరమైన తుఫాను సంభవించింది.

## త్వరలోనే వీఆర్వో, వీఆర్ఏ

**(1వపేజీ తరువాయి)**ధరణి పోర్టల్‌ను అడ్డం పెట్టుకుని గత బీఆర్ఎస్ నాయకులు భూములను దోచుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంపాదించిన భూముల వివరాలు బయటపడతాయని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కుటుంబం, కోటరీ రూ.కోట్ల విలువైన భూములు కాజేసిందని కామెంట్ చేశారు. అలాగే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా తల తాకట్టు పెట్టి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు, సబ్సిడీ సిలిండర్, సన్న బియ్యం ఇస్తున్నామని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వం పేదల వైద్యం కోసం 400 కోట్లు ఖర్చు పెడితే.. కాంగ్రెస్ ప్రభుత్వం 1375 కోట్ల రూపాయలు ఖర్చు పెడుతుందన్నారు. దేశంలోనే తెలంగాణని రోల్ మోడల్ గా నిలబెట్టడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రెవెన్యూ వ్యవస్థలో చిన్న తప్పు కూడా జరగొద్దని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. గత పాలకులు దొరికిచోటల్లా అప్పులు చేశారని పొంగులేటి అన్నారు. రాబోయే నాలుగేళ్ల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున కేటాయించామని తెలిపారు. పూర్తయిన ఇళ్లకు గాను లబ్ధిదారులను ఎంపిక చేసే ప్రక్రియ ఈనెల 20 నుంచి 25 వరకు ఉంటుందని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఈ మేరకు జగిత్యాల జిల్లా బుగ్గారంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో మంత్రి పాల్గొన్నారు.

## చైనాను కుదిపిన భూకంపం

**(1వపేజీ తరువాయి)**ఎటువంటి సమాచారం అందలేదు. స్వల్పంగా ఆస్తినష్టం చోటు చేసుకున్నట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ఈ నెల 16వ తేదీన చైనాలో భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. రిక్టర్ స్కేల్ పై దీని తీవ్రత 4.6గా నమోదైంది.

25.05 నార్త్ అక్షాంశం, 99.72 ఈస్ట్ రేఖాంశం పరిధిలోకి వచ్చే యునాన్ ప్రావిన్స్ పశ్చిమ ప్రాంతంలోని బావోషాన్, కున్మింగ్, అటానమస్ ప్రీ-ఫెక్చర్ లో భూమి ప్రకంపించినట్లు నేషనల్ సెస్మాలజీ సెంటర్ వెల్లడించింది. ఈ ప్రాంతం మయన్మార్ సరిహద్దులకు ఆనుకుని ఉండటం వల్ల ప్రకంపనలు ఆ దేశంలో కూడా కనిపించాయి. మూడు రోజుల వ్యవధిలో దాదాపుగా ఒకేరకమైన తీవ్రతతో భూమి ప్రకంపించడం చర్చనీయాంశమైంది. దీనిపై చైనా భూగర్భ శాస్త్రవేత్తలు దృష్టి సారించారు. అది కూడా ఒకే ప్రీ- ఫెక్చర్ లో ప్రకంపనలు రావడం అనేది చైనా భౌగోళికపరంగా అరుదుగా సంభవిస్తుంటుందని చెబుతున్నారు.కాగా- ఈ నెల 5వ తేదీన ఖైబర్ ఫఖ్తున్‌ఖ్వా ప్రావిన్స్, 12వ తేదీన సెంట్రల్ పాకిస్తాన్‌లో భూకంపం సంభవించింది. దీనివల్ల ప్రాణ నష్టం సంభవించలేదు. ఆస్తినష్టం స్వల్పంగా కనిపించింది. 15వ తేదీన టర్కీలోనూ భూమి కంపించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేల్ పై 5.1 గా రికార్డు అయింది. ఆ మరుసటి రోజే అంటే 16న, మళ్లీ ఇప్పుడు చైనాలో ఈ విపత్తు చోటు చేసుకోవడం అరుదుగా భావిస్తోన్నారు.

## అమరావతికి క్లియరెన్స్?

**(1వపేజీ తరువాయి)**పొందిన ప్రతిపాదనలపై మంత్రివర్గం సమావేశంలో చర్చించనుంది ప్రభుత్వం. అనంతరం- వీటన్నింటిపైనా మంత్రివర్గం పచ్చజెండా ఊపితే.. పనులు వేగం పుంజుకొంటాయని అధికార వర్గాలు చెబుతున్నాయి.

## వైసీపీ మాజీ ఎంపీ నందిగం

**(1వపేజీ తరువాయి)**వేగంగా దూసుకువచ్చింది. ఇదే కారులో ఉన్న టీడీపీ కార్యకర్త ఇసుకపల్లి రాజు .. తన డ్రైవర్ ను కారు వేగంగా నడపటంపై మందలించారు. అంతలోనే అదే ఊరిలో ఉన్న నందిగం సురేశ్, అతని బంధువులు అక్కడికి చేరుకుని రాజును ఎత్తుకెళ్లారు. సురేశ్ ఇంట్లోనే అతనిపై దాడికి పాల్పడ్డారు. దీంతో రాజుకు గాయాలయ్యాయి. అతన్ని బంధువులు మంగళగిరిలోని ఎయిమ్స్ లో చేర్చి చికిత్స ఇప్పిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు నందిగం సురేశ్ ను అదుపులోకి తీసుకున్నారు. అతని సోదరుడు ప్రభుదాస్ తో పాటు దాడికి పాల్పడిన ఇతర బంధువులు పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది. వారి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. నందిగం సురేశ్ పై దాడి, హత్యాయత్నంతో పాటు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు తెలుస్తోంది.

## మావో మూలాలపైనే దెబ్బ

**(1వపేజీ తరువాయి)**ఆరు జిల్లాలకు మాత్రమే పరిమితమయ్యారని కేంద్రం ఓ నివేదికలో పేర్కొంది. అదేసమయంలో గత పదేళ్లలో 8 వేల మంది మావోయిస్టులు హింసామార్గాన్ని వీడారని, 81 శాతం హింస తగ్గిందని, 85 శాతం మేర హింసాత్మక ఘటనలు తగ్గాయని కేంద్రం వెల్లడించింది. ఏజెన్సీ ప్రాంతంలో 14 వేల కోట్ల రోడ్డు మార్గం నిర్మాణం, 10 వేల సెల్ టవర్ల ఏర్పాటుతో మావోయిస్టులకు ఆదరణ తగ్గిందని ఆ నివేదికలో కేంద్రం వివరించింది. బ్యాంకు సేవలు, ఏటీఎంలు, పోస్టాఫీసులు, ఏకలవ్య పాఠశాలలు, ఐటీఐలు ఇలా అనేక కార్యక్రమాలతో నక్సల్స్ ను పూర్తిగా అదుపులో పెట్టినట్లు కేంద్రం ప్రకటించింది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3
హైదరాబాద్
శనివారం
17 ; మే ; 2025

# మేనల్లుడికి తిరిగి కీలక బాధ్యతలు అప్పగించిన మాయావతి



**న్యూఢిల్లీ నవభూమి** బహుజన్ సమాజ్ పార్టీ చీఫ్ మాయావతి మరోసారి తన మేనల్లుడికి పార్టీ కీలక బాధ్యతలు అప్పగించారు. పార్టీ చీఫ్ నేషనల్ కోఆర్డినేటర్‌గా ఆయనను నియమించారు. ఢిల్లీ లోధిరోడ్‌లోని సెంట్రల్ ఆఫీస్‌లో బీఎస్పీ జాతీయస్థాయి సమావేశం ఆదివారం నాడు జరిగింది. దేశవ్యాప్తంగా ఉన్న పార్టీ నేతలు, వివిధ రాష్ట్రాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన అన్ని జిల్లాల అధ్యక్షులు, కోఆర్డినేటర్లతోపాటు జాతీయ కోఆర్డినేటర్లు, జనరల్ సెక్రటరీలు, రాష్ట్రాల అధ్యక్షులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఆకాష్ ఆనంద్‌కు పార్టీ చీఫ్ నేషనల్ కోఆర్డినేటర్‌గా మాయావతి బాధ్యతలు అప్పగించారు. ఈసారి పార్టీని, పార్టీ ఉద్యమాన్ని అత్యంత జాగరూకతతో, నిబద్ధతతో ఆయన ముందుకు తీసుకువెళ్తారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. బహిష్కరణ, తిరిగి పార్టీలోకి..ఆకాష్ ఆనంద్‌ను పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్టు గత మార్చి 3న మాయావతి ప్రకటించారు. ఆకాష్ తన మామగారైన అశోక్ సిద్ధార్ధ్ ప్రభావానికి లోనుకావడంతో మాయావతి ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ ప్రయోజనాల దృష్ట్యా బహిష్కరణ నిర్ణయం తీసుకున్నట్టు ప్రకటించారు. పార్టీ నేషనల్ కోఆర్డినేటర్‌గా పనిచేసిన ఆకాష్‌ను అంతకు ముందు తన రాజకీయ వారసుడిగానూ మాయావతి ప్రకటించారు. పార్టీ నుంచి బహిష్కరించిన 40 రోజుల తర్వాత తిరిగి ఏప్రిల్ 13న ఆయనను పార్టీలోకి మాయవతి తీసుకున్నారు. గతంలో చేసిన పొరపాట్లకు ఆకాష్ విచారం వ్యక్తం చేయడంతో మాయవతి ఈ నిర్ణయం తీసుకున్నారు.

## ఆపరేషన్ సిందూర్.. మరో వీడియో విడుదల చేసిన ఆర్మీ



**పహల్గామ్-నవభూమి** ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి ఇండియన్ ఆర్మీ మరో వీడియో విడుదల చేసింది. వెస్ట్రన్ కమాండ్ ఇండియన్ ఆర్మీ ఆదివారం ఆ వీడియోను తమ ట్విటర్ ఖాతాలో పోస్టు చేసింది. ' ప్లాన్డ్, ట్రైన్డ్, ఎగ్జిక్యూటెడ్.. జస్టిస్ సర్వ్డ్' అని పేర్కొంది. ఆ వీడియోలో ఓ జవాన్ మాట్లాడుతూ.. ' పహల్గామ్ టెర్రరిస్ట్ అటాక్‌తో ఇదంతా మొదలైంది. ఆగ్రహం భగభగ మండే లావా లాగా ఉండింది. మా అందరిలో ఒకే ఆలోచన.. గుణ పాఠం చెప్పాలి. అది కూడా తరతరాలకు గుర్తుండి పోయేలా గుణ పాఠం చెప్పాలి. మేము పగతో అదంతా చేయలేదు. న్యాయం కోసం మాత్రమే చేశాం' అని అన్నాడు.ఆ వీడియో గూస్‌బమ్స్ తెప్పించేలా ఉంది. సోషల్ మీడియాలో సైతం వీడియో వైరల్‌గా మారింది. కాగా, పహల్గామ్ ఉగ్రదాడికి సమాధానంగా భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సూపర్ సక్సెస్ అయింది. భారత సాయుధ దళాలు పాకిస్తాన్‌తో పాటు పాకిస్తాన్ ఆక్రమిత జమ్మూకాశ్మీర్లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేశాయి.మొత్తం 9 స్థావరాలను ధ్వంసం చేశాయి. ఈ దాడుల్లో 100 మంది ఉగ్రవాదులు చనిపోయారు. భారత ఆర్మీ ఎంతో విజయవంతంగా ఈ ఆపరేషన్ పూర్తి చేయటం వెనుక చాలా కష్టం ఉంది. పక్కా ప్లాన్‌తో పాటు వెల్ ఎగ్జిక్యూషన్‌తో ఆర్మీ అద్భుతమైన ఫలితాలను రాబట్టింది.

## 24న ఢిల్లీ వెళ్లనున్న సీఎం స్టాలిన్



**చెన్నై-నవభూమి** రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ ఈ నెల 24న ఢిల్లీ బయలుదేరి వెళుతున్నారు. ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన జరిగే నీతి ఆయోగ్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొననున్నారు. 2015లో కేంద్ర ప్రణాళికా సంఘానికి బదులుగా నీతి ఆయోగ్ కమిటీ ఏర్పాటైంది. ప్రధాని నరేంద్రమోదీ ఈ కమిటీ అధ్యక్షుడిగా ఉన్నారు. ఇప్పటి వరకూ 9 సార్లు ఈ కమిటీ సమావేశాలు జరిగాయి. ఈ కమిటీ పదో సమావేశం ఈ నెల 24న ప్రధాని మోదీ అధ్యక్షతన జరుగనుది.ఈ వార్తను కూడా చదవండి: భారత్‌ను కాపీ కొడుతున్న పాక్.. తప్పుడు ప్రచారాలకు తెర..ఈ సమావేశంలో పాల్గొనాలని దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు కేంద్ర ప్రభుత్వం ఇదివరకే ఆహ్వానించింది. ఈ సమావేశంలో పాల్గొనేందుకు స్టాలిన్ వెళ్తున్నారు. గత ఏడాది జూలై 27న జరిగిన నీతి ఆయోగ్ 9వ సమావేశాన్ని స్టాలిన్ బహిష్కరించారు. ఈ పరిస్థితులలో ఈ నెల 24న జరిగే నీతి ఆయోగ్ సమావేశంలో స్టాలిన్ పాల్గొననున్నారు. ఆ సందర్భంగా రాష్ట్రానికి విడుదల చేయకుండా పెండింగ్‌లో ఉంచిన నిధులను విడుదల చేయాలని స్టాలిన్ ఈ సమావేశంలో డిమాండ్ చేయనున్నారు.

## పీఎస్ఎల్వీ సీ 61 రాకెట్ ప్రయోగంలో సాంకేతిక సమస్య



**శ్రీహరికోట-నవభూమి:** పీఎస్ఎల్వీ-సీ 61 రాకెట్ ప్రయోగంలో సాంకేతిక సమస్య తలెత్తింది. మూడవ దశ తర్వాత నుంచి ఇబ్బందులు మొదలయ్యాయి. దీంతో రాకెట్ ప్రయోగం విఫలం అయింది. రాకెట్ ప్రయోగం విఫలం అవ్వటంపై ఇస్రో ఛైర్మన్ నారాయణన్ స్పందించారు. పీఎస్ఎల్వీ-సీ 61 రాకెట్ ప్రయోగం పూర్తి కాలేదని తెలిపారు. మరికొద్దిసేపట్లో ఆ వివరాలను వెల్లడిస్తామని చెప్పారు. విశ్లేషణ తర్వాత తిరిగి వస్తామని అన్నారు.ఇక, సరిహద్దుల్లో నిరంతర నిఘా కోసం ఉద్దేశించిన ఈవోఎస్-09 (రీశాట్-1బీ) ఉపగ్రహాన్ని నింగిలోకి తీసుకెళ్లడానికి పీఎస్ఎల్వీ-సీ 61 రాకెట్ ప్రయోగం జరిగింది. శనివారం ఉదయం 7.59 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభం అవ్వగా.. ఆదివారం ఉదయం 5.59కి నింగిలోకి వెళ్లాల్సి ఉంది. రాకెట్ లాంచ్ చేసే సమయంలో సాంకేతిక సమస్యలు తలెత్తటంతో ప్రయోగం విఫలం అయింది.

## భారత్ పాక్‌లు చర్చించుకోవాలి

**న్యూఢిల్లీ-నవభూమి:** సమస్యల పరిష్కారానికి భారత్,పాకిస్థాన్‌లు చర్చలు జరుపుకోవాలని రష్యా సూచించింది. ఇప్పటికే అమెరికా, చైనాలు ఇలాంటి అభిప్రాయాన్ని వ్యక్తం చేయగా తాజాగా ఆ జాబితాలో రష్యా చేరింది. సరిహద్దుల్లో మిలటరీ చర్యల నిలుపుదల, కాల్పుల విరమణకు ఈ నెల పదో తేదీన కుదిరిన ఒప్పందం స్ఫూర్తిని కొనసాగించాలని తెలిపింది. ఘర్షణలు పునరావృతం కాకుండా విభేదాలను చర్చలు, సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవాలని, రాజకీయ అంగీకారానికి రావాలని పేర్కొంది. మాస్కోలో రష్యా విదేశాంగ అధికార ప్రతినిధి మారియా జఖరోవా ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. భారత్-పాక్‌ల మధ్య తలెత్తిన ఘర్షణ, అనంతరం కుదిరిన కాల్పుల ఒప్పందంపై రష్యా వైఖరి ఏమిటంటూ విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆమె ఈ సమాధానం ఇచ్చారు. రెండు దేశాల మధ్య ప్రత్యక్ష చర్చలు జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. చర్చలను పునఃప్రారంభించాలని అన్నారు.



### ఐఎస్ఐ ఆహ్వానంపై పాక్ వెళ్లిన కాంగ్రెస్ ఎంపీ..

# సీఎం సంచలన వ్యాఖ్యలు



**గౌహతి నవభూమి** పాకిస్తాన్ ప్రాయోజిత ఉగ్రవాదంపై భారత వైఖరిని ప్రపంచదేశాల ముందుకు తీసుకువెళ్లేందుకు ఎంపీల ప్రతినిధుల బృందాలను విదేశాలకు పంపాలని కేంద్రం ఇటీవల నిర్ణయం తీసుకుంది. వివిధ పార్టీలకు చెందిన ఎంపీలతో ఏడు ప్రతినిధి బృందాలను ప్రకటించింది. అయితే కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదిత నలుగురు ఎంపీల్లో ఒకరైన గౌరవ్ గొగోయ్ విషయంలో అసోం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ అభ్యంతరాలు వ్యక్తం చేశారు. తాజాగా ఆయనపై మరింత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పాక్ గూఢచార సంస్థ ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్ ఆహ్వానం మేరకు గొగోయ్ పాక్ వెళ్లారని ఆరోపించారు. అక్కడ శిక్షణ పొందేందుకే ఆయన వెళ్లారని కూడా చెప్పారు. ఇందుకు సంబంధించిన డాక్యుమెంట్లు కూడా తమ వద్ద ఉన్నట్టు చెప్పారు.''పాకిస్తాన్ హెూం శాఖ నుంచి లేఖ రావడంతో గౌరవ్ గొగోయ్ ఆ దేశానికి వెళ్లారు. పాక్ ప్రభుత్వం ఆహ్వానం మేరకే ఆయన వెళ్లారు. విదేశాంగ శాఖ, సాంస్కృతిక శాఖ ఆహ్వానంతో కాదు. ఇది చాలా సీరియస్ అంశం. దీనిపై తగిన చర్యలు తీసుకోవాలి'' అని హిమంత బిస్వ శర్మ అన్నారు.అసోం సీఎం ఏమన్నారు? దీనికి ముందు, విదేశాలకు వెళ్లే భారత ప్రతినిధి బృందంలో ఈశాన్య ప్రాంతాల ఎంపీలను ఎంపిక చేయడంపై హిమంత బిస్వ శర్మ హర్షం వ్యక్తం చేశారు. ఈశాన్య ప్రాంతాల నుంచి ముగ్గురు ఎంపీలను ఎంపిక చేయడం చాలా సంతోషమని, నాగాలాండ్ నుంచి ఒకరిని, అసోం నుంచి ఇద్దరిని ఎంపిక చేశారని చెప్పారు. విదేశాలకు పంపే ప్రతినిధి బృందం కోసం కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసిన జాబితాలోని గౌరవ్ గొగోయ్ పేరును తొలగించాలని రాహుల్ గాంధీని కోరారు. కాంగ్రెస్ ఎంపిక చేసిన నేతల జాబితాను ఆ పార్టీ నేత జైరామ్ రమేష్ సామాజిక మాధ్యమంలో పోస్ట్ చేశారు. దీనిపై శర్మ స్పందిస్తూ, జాతీయ భద్రతా ప్రయోజనాల దృష్ట్యా అసోం ఎంపీ పేరును తొలగించాలని నేరుగా గొగోయ్ పేరును ప్రస్తావించకుండా అన్నారు. ''జాబితాలో పేర్కొన్న ఎంపీల్లో ఒకరు (అసోం నుండి) పాకిస్తాన్‌లో ఎక్కువ కాలం ఉన్న విషయాన్ని ఖండించలేదు. రెండు వారాల పాటు ఉన్నట్టు తెలుస్తోంది. ఆయన భార్య భారతదేశంలో పనిచేస్తున్నప్పుడు పాకిస్తాన్‌కు చెందిన ఒక ఎన్జీవో నుంచి జీతం పొందుతున్నట్టు విశ్వసనీయ పత్రాలు చూపిస్తున్నాయి'' అని శర్మ ఒక ట్వీట్‌లో తెలిపారు.

### యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా కేసులో

# వెలుగులోకి షాకింగ్ ఫాక్ట్స్



**నవభూమి** పాకిస్థాన్‌కు గోప్యమైన సమాచారం లీక్ చేసిందన్న ఆరోపణలపై హర్యానా హిసార్‌కు చెందిన ట్రావెలర్ యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా సహా పలువురిని పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. ఆమె యూట్యూబ్ ఛానెల్ ట్రావెల్ విత్ జో ద్వారా పాకిస్థాన్?కు సీక్రెట్ సమాచారం పంపించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో విచారణలో భాగంగా కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. హిసార్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శశాంక్ కుమార్ సావన్ ఈ సందర్భంగా పలు విషయాలను పంచుకున్నారు.సోషల్ మీడియా ద్వారా..ఈ క్రమంలో మోడరన్ యుద్ధం సరిహద్దులు దాటిందని, విదేశీ ఏజెన్సీలు సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లను టార్గెట్ చేసుకుని వారి ఎజెండాను అమలు చేయడానికి ప్రయత్నించినట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో జ్యోతి మల్హోత్రా పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్స్‌తో ముఖ్యంగా ఈషాన్-ఉర్-రహీమ్ (దానిష్)తో,వంటి ఎన్‌క్రిప్టెడ్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా గోప్య సమాచారాన్ని పంచుకున్నట్లు గుర్తించామన్నారు.పాకిస్థాన్, చైనా పర్యటనలు అంతేకాదు 2023లో జ్యోతి పాకిస్థాన్‌కు రెండు సార్లు పర్యటించినట్లు వెల్లడించారు. అక్కడ ఆమెకు పాకిస్థాన్ హై కమిషన్ ఉద్యోగి దానిష్ వసతి ఏర్పాట్లు చేశారని పేర్కొన్నారు. అలీ ఎహ్వాన్ ఆమె పర్యటనలను చూసుకున్నాడని, దీంతోపాటు ఆమె చైనాకు కూడా ఒకసారి పర్యటించినట్లు చెప్పారు. ఆ క్రమంలో ఆమె వీడియోలు పాకిస్థాన్ పర్యటనల గురించి ఉండేవని గుర్తించినట్లు వెల్లడించారు. వాటిలో పాకిస్థాన్ స్థలాల గురించి సమాచారం ఉండేది. ఆ వీడియోల ద్వారా పాకిస్థాన్ సమర్థతను పెంచేందుకు ప్రయత్నం చేసినట్లు గుర్తించారు.దానిష్, ఇతర %ూ×ూ%లతో సంబంధం దానిష్, పాకిస్తాన్ హై కమిషన్‌లో పనిచేసే ఉద్యోగి, జ్యోతి మల్హోత్రాకు హ్యాండ్లర్‌గా వ్యవహరించారు. అతను ఆమెను ఇతర %ూ×ూ%లతో పరిచయం చేశారు. వారిలో షకీర్, రానా షాహ్‌బాజ్ కూడా ఉన్నారు. జ్యోతి మల్హోత్రా ఇతర యూట్యూబ్ ఇన్ఫ్యూయెన్సర్లతో కూడా సంప్రదింపులు జరిపారు. ఈ క్రమంలో వారు కూడా %ూ×ూ%లతో సంబంధాలు కలిగి ఉన్నట్లు అనుమానిస్తున్నారు.ఆమె ప్రయాణాలకు ఆమె ప్రకటించిన ఆదాయంతో సంబంధం లేకుండా ఉందన్నారు ఎస్పీ సావన్. ఆమె స్పాన్సర్డ్ ట్రిప్‌ల ద్వారా పాకిస్థాన్ సందర్శించినట్లు చెప్పారు. అంతేకాదు పహల్గామ్ దాడికి ముందు జ్యోతి అక్కడే ఉన్నట్లు గుర్తించారు. ప్రస్తుతం జ్యోతి మల్హోత్రాను ఐదు రోజుల పోలీస్ రిమాండ్‌లో ఉంచారు. ఈ క్రమంలో అధికారులు ఆమె ఆర్థిక లావాదేవీలు, డిజిటల్ కమ్యూనికేషన్లను పరిశీలిస్తున్నారు.

## ప్రశాంత్ కిషోర్ పార్టీలో కేంద్ర మాజీ మంత్రి పార్టీ విలీనం




**పాట్నా:నవభూమి** బిహార్ అసెంబ్లీ ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ స్థాపించిన 'జన్ సురాజ్' పార్టీలో తన పార్టీ 'ఆప్ సబ్‌కా ఆవాజ్'ను విలీనం చేస్తున్నట్టు కేంద్ర మాజీ మంత్రి ఆర్‌సీపీ సింగ్ (%=జూ ంఱఅస్త్రష్ట%) ఆదివారం నాడు ప్రకటించారు. రాష్ట్ర అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని, జన్ సురాజ్ పై ప్రజలకు చాలా అంచనాలు ఉన్నాయని చెప్పారు.''జన్ సురాజ్ నుంచి ప్రజలు ఎంతో ఆశిస్తున్నారు. మా లక్ష్యం చిన్నది కాదు. బిహార్ అభివృద్ధికి పనిచేస్తాం. బిహార్‌కు సమున్నత చరిత్ర ఉంది'' అని ఆర్‌సీపీ సింగ్ మీడియాతో మాట్లాడుతూ చెప్పారు.బిహార్‌కు పెద్దన్న: పీకే జన్ సురాజ్ పార్టీతో తన పార్టీని విలీనం చేస్తూ ఆర్‌సీపీ సింగ్ తీసుకున్న నిర్ణయాన్ని ప్రశాంత్ కిషోర్ స్వాగతించారు. ఒక పెద్ద సోదరుడిగా ఆర్‌సీపీ సింగ్‌కు బిహార్ రాజకీయాలు, ప్రజల జీవన విధానంపై ఎంతో అవగాహన ఉందని అన్నారు. ఇటు రాజకీయాలు, అటు సామాజిక వ్యవస్థపై లోతైన అవగాహన కొద్దిమందికే ఉంటుందన్నారు. స్వచ్ఛమైన పాలన, సమ్మిళిత అభివృద్ధికి కట్టుబడి ఉన్న కొత్త రాజకీయ శక్తి బిహార్‌కు అవసరమని చెప్పారు.కాగా, బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు గత ఏప్రిల్ 16న భారత ఎన్నికల కమిషన్ సన్నాహకాలు మొదలుపెట్టింది. ఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్మెంట్‌పై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 200కు పైగా బూత్ లెవల్ ఏజెంట్లు పాల్గొన్నారు. బిహార్ ఎన్నికలు ఈ ఏడాది అక్టోబర్, నవంబర్ మాసాల్లో జరగాల్సి ఉన్నాయి. ఈ ఎన్నికల్లో బీజేపీ, జేడీయూ, ఎల్‌జేపీతో కూడిన ఎన్డీయే మరోసారి అధికారంలోకి రావాలని పట్టుదలగా ఉండగా, నితీష్ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వానికి ఈసారి గట్టి జవాబు ఇవ్వాలని విపక్ష 'ఇండియా' కూటమి పావులు కదుపుతోంది. పీకే 'జన్ సురాజ్' పార్టీ తొలిసారిగా బిహార్ అసెంబ్లీ ఎన్నికల బరిలోకి దిగుతోంది. ఎన్డీయే, ఇండియా కూటమికి తామే ప్రత్యామ్నాయం అని చెబుతోంది పీకే పార్టీ.

### ఆపరేషన్ సిందూర్‌పై వ్యాఖ్యలు..

# యూనివర్శిటీ ప్రొఫెసర్ అరెస్టు



**న్యూఢిల్లీ-నవభూమి** పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాక్‌పై భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'పై సోషల్ మీడియాలో చేసిన వ్యాఖ్యలకు గాను హర్యానాలోని అశోకా యూనివర్శిటీలో పొలిటికల్ సైన్స్ విభాగం అధిపతి, అసోసియేట్ ప్రొఫెసర్ అలీ ఖాన్ మహమూదాబాద్‌ను పోలీసులు అరెస్టు చేశారు. బీజేపీ యువజన విభాగం సభ్యుడు ఒకరు చేసిన ఫిర్యాదుపై ఢిల్లీలో ఆయనను కస్టడీలోకి తీసుకున్నారు. హర్యానా మహిళా కమిషన్ సైతం మహమూదాబాద్ వ్యాఖ్యలపై నోటీసులు జారీ చేసింది.కల్నల్ సోఫియా ఖురేషిని ప్రశంసిస్తున్న రైట్-వింగ్ సపోర్టర్లను మహమూదాబాద్ తన సోషల్ మీడియా పోస్ట్‌లో ప్రశ్నించారు. ఇదే వ్యక్తులు మాబ్ లించింగ్, ఏకపక్షంగా ఇళ్ల కూల్చివేత ఘటనల్లో బాధితులను గురించి కూడా మాట్లాడితే బాగుంటుందని అన్నారు. కాగా, తన కామెంట్లను తప్పుగా అర్థం చేసుకున్నారంటూ మహమూదాబాద్ ఆ తర్వాత వ్యాఖ్యానించారు.మహమూదాబాద్ అరెస్టును హర్యానా పోలీస్ అసిస్టెంట్ కమిషనర్ అజీత్ సింగ్ ధ్రువీకరించారు. కాగా, ప్రొఫెసర్ అరెస్టు వ్యవహారం ఆన్‌లైన్‌లో చర్చకు దారితీసింది. ఈ అరెస్టును ఏఐఎంఐఎం చీఫ్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఖండించారు. ఆయన వ్యాఖ్యలు దేశవ్యతిరేకంగానో, స్త్రీద్వేషంతో కానీ చేసినవి కావని, తమ అభిప్రాయాలను చెప్పిన వ్యక్తులను పోలీసులు టార్గెట్ చేస్తున్నారని విమర్శించారు. ''హర్యానా పోలీసల్ను ప్రొఫెసర్‌ను ఢిల్లీలో అరెస్టు చేసినదే నిజమైతే అది న్యాయ ్ం [ప ్ర కి య ్ం న ం ఉల్లంఘించడమే అవుతుంది. ఆయన చేసిన వ్యాఖ్యల్లో దేశవ్యతిరేకత కానీ, స్త్రీద్వేషం కానీ ఎక్కడా లేదు. కేవలం ఒక బీజేపీ కార్యకర్త చేసిన ఫిర్యాదుతోనే ఈ అరెస్టు చోటుచేసుకుంది'' అని ఒవైసీ ఒక ట్వీట్‌లో పేర్కొన్నారు. ప్రొఫెసర్ అరెస్టు షాకింగ్‌గా ఉందని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు సుభాషిణి అలీ వ్యాఖ్యానించారు. మహమూద్ కామెంట్లు ఆయన వ్యక్తిగతమని, సంస్థ అభిప్రాయం కాదని అశోక్ యూనివర్శిటీ ఒక ప్రకటనలో తెలిపింది.

## భారత్‌ను కాపీ కొడుతున్న పాక్.. తప్పుడు ప్రచారాలకు తెర..



**భారత్-నవభూమి** పాకిస్తాన్ అరాచకాలను ప్రపంచానికి చాటి చెప్పడానికి భారత్ ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం అఖిల పక్షానికి చెందిన నాయకులతో ఏడు బృందాలను ఏర్పాటు చేసింది. ఈ ఏడు బృందాలు ఎంపిక చేసిన దేశాల్లో పాకిస్తాన్ ఉగ్రవాదులకు సహకరించటం గురించి వివరించి చెప్పనున్నాయి. పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్లు.. ఈ విషయంలోనూ పాక్.. భారత్‌కు పోటీ రావాలని చూస్తోంది. భారత ప్రతినిధుల బృందం.. పాకిస్తాన్ ఉగ్రవాదులకు సాయం చేయడంపై.. ఉగ్రవాదంపై భారత్ విధానాలను ప్రచారం చేయడానికి వెళుతుంటే.. పాక్ మాత్రం.. తాము శాంతికి పెద్ద పీట వేశామని చెప్పడానికి సిద్ధమైంది.ఈ మేరకు ఓ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఈ విషయంపై మాజీ విదేశాంగ మంత్రి బిలావల్ బుట్టో జర్దారీని పిలిపించారు. పాకిస్తాన్ శాంతి కోసం పరితపిస్తోందంటూ ప్రపంచ దేశాలకు వివరించాలని బుట్టోకు చెప్పారు. బుట్టో ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ' ఈ రోజు ఉదయం ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ నన్ను పిలిపించారు. పాక్ శాంతి కోసం పరితపిస్తున్న విధానాన్ని అంతర్జాతీయ వేదికలపై వివరించాలని చెప్పారు. ఆ బాధ్యతను తీసుకోవడానికి నేను ఎంతో గర్వపడుతున్నాను. ఇలాంటి గడ్డు పరిస్థితుల్లో కూడా దేశానికి సేవ చేయడానికి కట్టుబడి ఉన్నాను' అని అన్నారు.

## సీజ్‌ఫైర్‌పై భారత ఆర్మీ సంచలన ప్రకటన.. ఏం చెప్పిందంటే..




**న్యూఢిల్లీ-నవభూమి** భారత్-పాకిస్థాన్ మధ్య తాత్కాలికంగా పాటిస్తున్న కాల్పుల విరమణపై మన ఆర్మీ సంచలన ప్రకటన చేసింది. సీజ్‌ఫైర్‌కు ఎలాంటి గడువు లేదని స్పష్టం చేసింది. కాల్పుల విరమణతో పాటు ఆదివారం నాడు జరగాల్సిన డీజీఎంవో చర్చల మీదా క్లారిటీ ఇచ్చింది. ఈ రోజు ఎలాంటి చర్చలు లేవని తెలిపింది. మే 12వ తేదీన జరిగిన డీజీఎంవోల చర్చల్లో భాగంగా కాల్పుల విరమణను కొనసాగించాలని నిర్ణయించినట్లు భారత ఆర్మీ అధికారులు తెలిపారు. దీనికి ఎటువంటి గడువు లేదని స్పష్టం చేశారు.నో డిస్కషన్స్ ఇండియా-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ముగుస్తున్నట్లు వస్తున్న న్యూస్‌ను కేంద్ర రక్షణ శాఖ వర్గాలు ఖండించాయి. సీజ్‌ఫైర్ అవగాహనకు డెడ్‌లైన్ లేదని తెలిపాయి. ఈ నెల 10వ తేదీన ప్రకటించిన కాల్పుల విరమణ అవగాహనే ఇంకా కొనసాగుతుందని రక్షణ శాఖ వర్గాలు క్లారిటీ ఇచ్చాయి. పదో తేదీన జరిగిన డీజీఎంవో జరిగిన చర్చల్లో తీసుకున్న నిర్ణయానికి ఎలాంటి కాలపరిమితి లేదని పేర్కొన్నాయి. ఇవాళ ఇరు దేశాల డీజీఎంవో స్థాయిలో ఎలాంటి చర్చలు లేవని రక్షణ శాఖ వర్గాలు వివరించాయి.

## పిల్లల్లో స్వీట్లు తినే అలవాటు తగ్గించండి

**న్యూఢిల్లీ-నవభూమి** మధుమేహంపై చిన్నతనం నుంచే విద్యార్థులకు అవగాహన కలిగించాలని సీబీఎసఈ నిర్ణయించింది. ఒకప్పుడు పెద్దలకే పరిమితమైన టైప్-2 డయాబెటిస్ ఇప్పుడు పిల్లల్లోనూ పెరుగుతుండడంపై ఆందోళన వ్యక్తం చేసింది. దీనిపై పాఠశాల స్థాయి నుంచే అప్రమత్తత పాటించేలా చర్యలు తీసుకోనుంది. విద్యార్థులు పరిమితికి మించి స్వీట్లు, చక్కెర పదార్థాలు తినకుండా, శీతల పానీయాలు తాగకుండా చర్యలు తీసుకోవాలని అన్ని పాఠశాలలకు సూచించింది. పాఠశాలల్లో సుగర్ బోర్డులు ఏర్పాటు చేయాలని, ఏ తినుబండారంలో చక్కెర ఎంత శాతం ఉందో రాయాలని సూచిస్తూ అన్ని పాఠశాలల ప్రిన్సిపాళ్లకు లేఖలు రాసింది. 4 నుంచి 10 ఏళ్లలోపు విద్యార్థులు తినే ఆహారంలో 13 శాతం చక్కెర ఉంటోంది. 11-18 ఏళ్ల పిల్లల్లో ఇది 15 శాతంగా ఉంది. అనుమతించిన పరిమితి కన్నా ఇది 5 శాతం అధికం. అందువల్ల ఏ తినుబండారంలో ఎంత చక్కెర ఉందో, అధికంగా తింటే ఎలాంటి ముప్పు ఉంటుందో బోర్డులపై రాయాలని తెలిపింది. ఈ ఆదేశాల అమలుపై జులై 15లోగా సంక్షిప్తంగా నివేదిక, ఫొటోలు పంపాలని సూచించింది.

## పెళ్లి పీటలపై వరుడి మృతి

**బెంగళూరు-నవభూమి** వధువు మెడలో తాళి కట్టిన 20 నిమిషాలకే, పెళ్లి పీటలపైనే వరుడు మృతిచెందాడు. ఈ విషాద సంఘటన కర్ణాటక రాష్ట్రం బాగల్‌కోటె జిల్లా జమఖండి పట్టణంలో శనివారం జరిగింది. జమఖండి తాలూకా కుంబారహళ్లికి చెందిన ప్రవీణ్ కుర్నే(24) వ్యవసాయం చేసేవాడు. ఈ యువకుడికి ఇదే ప్రాంతానికి చెందిన యువతితో పెళ్లి నిశ్చయించారు. రిసెప్షన్ వేడుకలు జమఖండి పట్టణంలో శుక్రవారం సాయంత్రం ఘనంగా జరిగాయి. బంధుమిత్రులంతా సంతోషంగా పాల్గొన్నారు. ప్రత్యేకంగా ఏర్పా టు చేసిన మండపంలో శనివారం మధ్యాహ్నం 12.15గంటలకు వధువు మెడలో వరుడు తాళికట్టాడు. బంధుమిత్రులు వధూవరులను ఆశీర్వదించారు. పెళ్లి పీటలపైనే మరిన్ని ప్రక్రియలు పురోహితులు కొనసాగిస్తుండగా, వరుడు ప్రవీణ్ తన తండ్రి శ్రీశైలను దగ్గరకు పిలిచాడు. తనకు తల తిరుగుతోందని చెప్పాడు. తండ్రి నీళ్లు తెప్పించి తాగించేందుకు ప్రయత్నిస్తుండగానే ఒక్కసారిగా కుప్పకూలాడు. దీంతో వెంటనే ఆస్పత్రికి తరలించారు. పరీక్షలు జరిపిన వైద్యులు, అప్పటికే ప్రవీణ్ గుండెపోటుతో మృతి చెందిన ట్టు నిర్ధారించారు. బంధుమిత్రులంతా దుఃఖంలో మునిగిపోయారు.



నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
4 హైదరాబాద్ శనివారం 17 । మే । 2025



## ఏపీలో త్వరలోనే నంది అవార్డులు

**ఏలూరు-నవభూమిబ్యూరో:** ఈ ఏడాది నవంబర్‌లో నంది నాటకోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని ఏపీ మంత్రి కందుల దుర్గేశ్ పేర్కొన్నారు. నిన్న అంబికా సంస్థలు, హిందూ యువజన సంఘం, హేలాపురి కళాపరిషత్ ఆధ్వర్యంలో ఏలూరులోని శ్రీ మోతే గంగరాజు ప్రాంగణంలోని వైఎంహెచ్ఏ హాల్‌లో జరిగిన అంబికా సంస్థల వ్యవస్థాపకులు ఆలపాటి రామచంద్రరావు శతజయంతి ఉత్సవాల్లో, జాతీయ స్థాయి తెలుగు నాటక పోటీలో మంత్రి కందుల దుర్గేశ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా కళా, సాంస్కృతిక రంగాల వైభవాన్ని, కూటమి ప్రభుత్వం కళలకు, సాంస్కృతిక రంగానికి అందిస్తున్న చేయూతను, పర్యాటక, సినీ రంగ అభివృద్ధి విశేషాలను, పద్య నాటకం గత ఐదేళ్లలో నాటక, కళా రంగాలకు ఇవ్వని పురస్కారాలను తాము అధికారంలోకి రాగానే అందిస్తున్నామని ఆయన తెలిపారు. ఇప్పటికే ఉగాది, కందుకూరి పురస్కారాలు అందించామని గుర్తు చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఘనత తెచ్చిన నంది నాటకోత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. టీవీ, సినిమా రంగానికి ఇచ్చే నంది అవార్డులను పునరుద్ధరించి నంది నాటకోత్సవాలతో పాటు కలిపి నవంబర్‌లో అందిస్తామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రతిభావంతులైన కళాకారుల కోసం నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామాను ఇవ్వాలని ఇటీవల న్యూఢిల్లీలో కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ను కలిసి కోరినట్లు ఆయన వెల్లడించారు.కళలకు కాణాచి అయిన రాజమహేంద్రవరంలో నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ఏర్పాటుకు అవకాశం ఉందని ఆయన అన్నారు. పీపీపీ విధానంలో రాష్ట్ర పర్యాటక రంగాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని భావిస్తున్నామని తెలిపారు.

## ఎడారి బతుకులకు ఇక సెలవు!

'నౌకరీ ఎంత చిన్నదయినా చాలు బిడ్డా.. నాలుగు ముద్దలు నోట్లోకి పోతాయ్' అనే మాట తెలంగాణలో ఏ మూలకు పోయినా వినిపించే ముచ్చట. సర్కారీ కొలువులు తగినన్ని లేకపోవడం, ఉన్నా వాటిని భర్తీ చేయడంలో గత ప్రభుత్వాలు చూపిన నిర్లక్ష్యం, ప్రైవేటు రంగంలోనూ తగినంత ఉపాధి చూపే పరిశ్రమలు, సంస్థలు లేకపోవడంతో తెలంగాణ వ్యాప్తంగా యువత ప్రతి పల్లె నుంచి పొట్ట చేతపట్టుకొని ఎడారి దేశాలకు చిన్నాచితకా పనులకు వలసపోతోంది. వీసా మోసాల బారినపడి ఎడారి దేశాల్లో కనుచూపు మేర మనిషి అనేవాడే కనపడని ఇసుక నేలల్లో ఒంటరిగా గొర్రెలు, ఒంటెలు కాస్తూ సంవత్సరాల తరబడి చిత్రహింసలు అనుభవిస్తున్న తెలంగాణ బిడ్డలు ఎందరో లెక్కాపత్రం లేదు.బతుకుదెరువుకు ఎడారి దేశాలకు వలస వెళ్లిన వారిలో మోసపోయిన వారు అక్కడ అనుభవించే కష్టాలపై ఇటీవల మలయాళంలో 'ఆడుజీవితం' అనే సినిమా వచ్చింది. తెలంగాణ బిడ్డలు కూడా ఎందరో తెలియనితనంతో ఎడారి దేశాల్లో ఎన్నో కష్టాలు పడుతున్నారు. దేశ చట్టాల బారిపడి ఏళ్లకేళ్లు జైళ్లలో మగ్గుతున్నారు. ఉరిశిక్షల పాలవుతున్నారు. గల్ఫ్ దేశాల్లోని చట్టాల కాఠిన్యంతో చనిపోయిన తర్వాత వారి శవాలు సొంత ఊళ్లకు రావడానికి నెలల తరబడి పడుతోంది. ఇంట్ల మనిషి చనిపోయాడని తెలుసు. ఆఖరి చూపు చూసుకోలేక, అంత్యక్రియలు చేయలేక, ఆచారాలతో బయటకు వెళ్లలేక ఆ కుటుంబ సభ్యులు పడే గోస ఎంత భయంకరంగా ఉంటుందో మాటల్లో చెప్పలేం. ఇన్ని కన్నీళ్లకు, కష్టాలకు, గోసలకు కారణం ఏమిటి– ఉన్న ఊళ్లోనో, సొంత రాష్ట్రంలోనే పని దొరక్కపోవడమే. ఆ కష్టాల నుంచి, ఆ కన్నీళ్ల నుంచి మన బిడ్డలను, మన కుటుంబాలను దూరం చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కంకణం కట్టుకున్నారు. అందుకే ప్రతి బిడ్డకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో పెట్టుబడుల సాధనకు నిద్రపోకుండా శ్రమిస్తున్నారు.మన రాష్ట్రం వస్తే కొలువులన్నీ మనకే అంటూ తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ అనేక ప్రగల్భాలు పలికారు. అందుకే యువకులు నిలువునా నిప్పుకణికలై మండారు. అగ్గి పెట్టుకొని ఆత్మహత్యలు చేసుకున్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు అంటూ సాగిన పోరుకు యువత తమ ప్రాణాలను సమిధలుగా మార్చారు. యువత ప్రాణాలు కోల్పోతుండడంతో ఆవేదన చెందిన కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వాలని నిర్ణయించారు. ఫలితంగా 2014లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కల సాకారమైంది. కానీ తెలంగాణ ఏర్పడిన తర్వాత పదేళ్ల పాటు కొలువుదీరిన కేసీఆర్ సర్కారు యువతను గాలికొదిలేసింది. కొడుకు, బిడ్డ, అల్లుడు, సడ్డకుని కొడుకు, చుట్టపోళ్లందరికీ కొలువులు ఇచ్చుకున్న కేసీఆర్ తెలంగాణ బిడ్డల కొలువుల ముచ్చట మర్చిపోయిండు. అదేమిని అడుగుదామని నోరు తెరిస్తే అరెస్టులు, జైళ్లపాలు చేయించిండు. కడుపు మండిన బిడ్డలు, వారి కుటుంబాలు శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఓడించి ఆ కుటుంబంలో కొలువులన్నీ ఊడగొట్టిండ్రు. కాంగ్రెస్ పార్టీపైనా, రేవంత్‌రెడ్డిపైనా గంపెడు ఆశలు పెట్టుకుండ్రు. వారి ఆశలను నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కంటిపై కునుకు లేకుండా పనిచేస్తుండు.తెలంగాణ ఉద్యమ నినాదం, ప్రజల ఆకాంక్షల్లో ఒకటైన నియామకాల విషయంలో రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం తొలిరోజు నుంచే దృష్టి పెట్టింది. వివిధ కేసులతో కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేసి 30 వేలకుపైగా నియామకాలు పూర్తి చేసింది. ఆయా కుటుంబాల్లో ఎనలేని సంతోషాన్ని నిలిపింది. 11,062 ఉపాధ్యాయ నియామకాలకు నోటిఫికేషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఆ పరీక్షలకు సంబంధించిన కీ విడుదలైంది. త్వరలోనే ఫలితాల విడుదల, నియామకాల ప్రక్రియ పూర్తికానుంది. ఈ నియామకాలు పూర్తయితే ఆ కుటుంబాల్లో కొత్త వెలుగులు రానున్నాయి. వైద్యారోగ్య శాఖలోనూ ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. అసమర్థతకు మారుపేరుగా నిలిచిన టీజీపీఎస్సీని ప్రజా ప్రభుత్వం సమూల ప్రక్షాళన చేసింది. కొత్త పోస్టులు కలిపి గ్రూప్–1 నోటిఫికేషన్ విడుదల చేసింది. నోటిఫికేషన్ల కోసం యువత సంవత్సరాల తరబడి ఎదురుచూపులు చూడకుండా, ఇబ్బంది లేకుండా చదువుకునేందుకు వీలుగా జాబ్ క్యాలెండర్‌ను ప్రజా ప్రభుత్వం జారీ చేసింది. ఓ వైపు సర్కారీ కొలువుల సందడి కొనసాగు తుండగానే, మరోవైపు ప్రైవేటు రంగంలోనూ కొలువులు పెద్ద సంఖ్యలో దొరికేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శక్తివంచన లేకుండా కృషి చేస్తుండు. సుమారు పదేళ్లపాటు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ పెట్టుబడుల సాధనలో విఫలమైండు. కానీ ఎనిమిది నెలల కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ విషయంలో ఎంతగానో విజయవంతమయ్యారు. తొలుత దావోస్‌లో పర్యటించి వివిధ దేశాలకు చెందిన ప్రముఖ సంస్థలతో పెట్టుబడుల ఒప్పందం చేసుకున్నారు. తాజాగా అమెరికా, దక్షిణ కొరియా దేశాల్లో ఆయా దేశాల్లోని దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో భేటీ అయ్యారు. మొత్తంగా వివిధ దేశాలకు చెందిన ప్రముఖ కంపెనీల నుంచి రూ.75వేల నుంచి రూ.80వేల కోట్ల పెట్టుబడులు తెలంగాణలో పెట్టేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఒప్పించారు. ఈ పెట్టుబడులతో రానున్న ఐదేళ్లలో ప్రత్యక్షంగా సుమారు లక్షన్నర కొలువులు, పరోక్షంగా మరో ఆరు లక్షల కొలువులు తెలంగాణ బిడ్డలకు దొరకనున్నాయి.ఒకవైపు ప్రైవేటు కంపెనీలను పెట్టుబడులకు ఒప్పిస్తూనే మరోవైపు ఆ కంపెనీల్లో కొలువులకు అవసరమైన నైపుణ్యాలు యువతకు అందించేందుకు రాష్ట్రంలోని 65 ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేయిస్తున్నారు. నైపుణ్యం ఉన్నప్పుడు ఆయా కంపెనీల్లో మన తెలంగాణ బిడ్డలకు సులువుగా కొలువులు దొరుకుతయి.
ఎడారి బతుకుల వెత తప్పుతుంది. ఈ విధంగా మన బిడ్డల

# ముస్లిముల కథలు కావివి..మనుషుల కథలు




గత పాతికేళ్ళుగా సైబాబ రాస్తూ వచ్చిన కథల నుంచి 17 కథల్ని జి.వెంకటకృష్ణ ఎంపికచేసి ఈ సంపుటంగా తీసుకువచ్చారు. ఇందులో 14 కథలు 2015 కన్నా ముందువి. మూడు కథలు ఆ తర్వాతవి. ఇందులో రెండు మూడు కథలు తప్ప తక్కిన కథలన్నీ నేనిదే మొదటిసారి చదవడం. చదువుతూ ఉండగానే ఈ కథలు నన్ను ముగ్ధుణ్ణి చేస్తూండటం నాకు అనుభవానికి వస్తూండింది. మరీ ముఖ్యంగా 'ఫరిష్తా' (2016) కథ చదివేటప్పటికి నా హృదయాన్ని అపారమైన ఆనందం ముంచెత్తింది. కథగాని, కవితగాని, అసలు ఏ రచననుంచైనా నేను కోరుకునేది అటువంటి ఒక దివ్యానుభూతిని. ఆ కథ నా సమకాలికుడైన ఒక తెలుగుపిల్లవాడు రాసేడంటే నాకెంతో గర్వంగా అనిపించింది. అది పాఠ్యపుస్తకాల్లో చేర్చవలసిన కథ. లఘుచిత్రంగా తీయవలసిన కథ. చిన్న నాటికగా రాసి ప్రతి ఒక్క పాఠశాల వార్షికోత్సవంలోనూ ప్రదర్శించవలసిన కథ.
ఈ ఒక్క కథ అనే కాదు, దాదాపుగా చాలా కథలు నాకు పదేపదే ప్రేమ్ చంద్ ని గుర్తుకు తెస్తూ ఉన్నాయి. పుస్తకం చదవడం ముగించేక, 2013 లో ఆయన వెలువరించిన 'ఏక్ కహానీ కే తీన్ రంగ్' కి నేను రాసిన ముందుమాట మరోసారి తీసి చదివాను. ఆశ్చర్యంగా అప్పుడు కూడా నాకు ప్రేమ్ చంద్ గుర్తొస్తున్నాడనే రాసాను. అంటే నా అనుభూతి నిక్కమైనదేన్నమాట. నా **epiphany** స్థిరంగానే ఉందన్నమాట!

**ఎందుకని ప్రేమ్ చంద్ గుర్తొచ్చాడు?**

ఈ సందర్భంగా ఒకటిరెండు మాటలు వివరంగా రాయాలి. సాధారణంగా ఇప్పుడెవరేనా ఇటువంటి కథాసంపుటాలు తేగానే మన సమీక్షకులు, విమర్శకులు ఆ కథల్ని సంతోషంగా స్వాగతిస్తారుగాని, వాటి సాహిత్యవిలువకన్నా ముందు వాటి సామాజిక సందర్భం గురించి రాయడం మొదలుపెడతారు. కాని వాళ్ళు మర్చిపోతున్నదేమంటే, కథలు అన్నిటికన్నా ముందు %ంశీఎఋశ్రీ ౯బఎఱవం% కావు. ఆ కథలు ఏ సామాజిక నేపథ్యం లోంచి వెలువడ్డాయో ఆ సమాజాన్ని అర్థం చేసుకోడానికి ఆ కథలు ఉపకరిస్తాయనే మాట నిజమేకాని, అది వాటి ప్రాథమిక ప్రయోజనం కాదు.
ఉదాహరణకి ఈ కథలు చదవగానే మనకు బీద, దిగువ మధ్య తరగతి ముస్లిం కుటుంబాలూ, వారి మతం, వారి జీవనసంస్కృతి పరిచయమయ్యేమాట నిజమేగాని, కథలుగా అవి తాము మనకి అందించాలనుకునేది ఇంతకన్నా విలువైన పార్శ్వాన్ని. కేవలం సామాజిక పార్శ్వాన్నే పరిచయం చెయ్యాలనుకుంటే వ్యాసాలు, డాక్యుమెంటరీలు ఆ పని ఇంతకన్నా ప్రభావశీలంగా చెయ్యగలవు. పాఠకుడు తన **self** తాలూకు పరిమితుల్లో కూరుకుపోయినప్పుడు అతడికి **other** ని పరిచయం చేసే **discourse** ఆ **social studies** లో మరింత శక్తిమంతంగా కనిపించగలదు.
కాని సాహిత్య ప్రయోజనం **other** ని **other** గా పరిచయం చెయ్యడం కాదు. అది అన్నిటికన్నా ముందు ఆ **other** కూడా నీ **self** లాంటిదే, నీ **self**లో ఒక భాగమే అని ఎంతో సున్నితంగా చెవిలో చెప్పే సన్నిహిత వాక్యం. ఉదాహరణకి టాల్ స్టాయి, డొస్టొవిస్కీ వంటి రష్యన్ రచయితల్ని తీసుకోండి. నేనెప్పుడూ రష్యాకి వెళ్ళకపోయినా, సెంట్ పీటర్స్ బర్గ్ చూడకపోయినా, వారి నవలలు చదువుతున్నప్పుడు, అన్నిటికన్నా ముందు నాకు కలిగే అనుభూతి, ఆ కథల్లో కనిపించే మనుషులు నాలాంటి వాళ్ళే అన్నది. వాళ్ళ జీవితచిత్రణలు చదివినతర్వాత నాకు నేను మరింత బాగా అర్థమవుతాను. నా చుట్టూ ఉండే ఇక్కడి మనుషులు మరింత తేటతెల్లంగా గోచరించడం మొదలుపెడతారు. నిజమైన సాహిత్యలక్షణం ఇది, లక్ష్యం ఇది. చినువా అచెబె రాసిన **Things Fall Apart** చదివినప్పుడు నాకు నైజీరియాలోని ఇగ్బొ తెగ గురించి తెలిసినదానికన్నా, మా శరభవరం లోని కొండరెడ్ల గురించి మరింత బాగా తెలియడానికి కారణం అది గొప్ప సాహిత్యం కావడమే.
కాబట్టి, ఇదుగో, ఈ కథలు చదివినప్పుడు, ఈ కథల్లోని సల్మా, ఆయేషా, అతీషా, సోఫియా, గౌసియా, జబీన్, పర్వీన్, కరిమా, జాని, సలీం, మహబూబ్, ఉస్మాన్ లాంటివాళ్ళు వేరే మతానికి చెందిన వాళ్ళనే స్ఫురణకన్నా కూడా ముందు నాకు చాలా కావలసినవారుగా, చాలా దగ్గరిమనుషులుగా కనిపించారు. చివరికి 'ఫరిష్తా' కథలో కనిపించే సులేమాన్ సాబ్ వంటి వ్యక్తి హిందువుల్లోనూ, ముస్లిముల్లోనూ కూడా కనిపించే మనిషి కాదని తెలిసినప్పటికీ, ఆయన లాంటి మనిషిని నా ఇన్నేళ్ళ జీవితంలో ఎక్కడో ఎప్పుడో ఒక్కసారేనా చూసి ఉంటాననీ, పరాకుగా దాటి వచ్చేసి ఉంటాననీ పదే పదే అనిపిస్తూ ఉండింది.
ఆ విధంగా చూసినప్పుడు ఈ కథలు సాహిత్యంగా ఎంతో సఫలమయ్యాయి అనిపించింది. కాబట్టి ఈ కథలపైన మాట్లాడాలనుకునేవాళ్ళు ముందు ఈ సాహిత్యసాఫల్యానికి కారణాలు వెతకవలసి ఉంటుంది. ఈ కథలు సాహిత్యంగా రూపుదిద్దుకోకుండా, కేవలం **social studies** గా మిగిలిపోయినా కూడా వీటికి ఎంతో కొంత ప్రాసంగికత ఉంటుందనే మాట నిజమేకాని, అప్పుడు నాలాంటివాడు, ఇలా కూచుని ఈ నాలుగు వాక్యాలూ రాయడానికి సిద్ధపడి ఉండడు.
ఈ కథలు ముస్లిముల కథలు అనేదానికన్నా ముందు మనుషుల కథలు అని చెప్పాలి. ఆ మనుషులు నీ చుట్టూ, నా చుట్టూ ఉన్న మనుషులే. ఇన్నేళ్ళ నా జీవితంలో ఎన్నిసార్లు నేను నల్గొండ, దేవరకొండ, మిర్యాలగూడ ప్రాంతాల్లో తిరిగి ఉండలేదు! కాని సైబాబ చూపించినందువల్ల మాత్రమే ఆ ప్రాంతాల్లో జీవిస్తున్న ముస్లిముల జీవితాల్ని దగ్గరగా చూడగలిగాను. కాని అలా చూసినందువల్ల, వాళ్ళు కూడా నాలాంటి మనుషులేననీ, వాళ్ళ కుటుంబ సమస్యలకీ, మా కుటుంబసమస్యలకీ మధ్య పెద్ద తేడా ఏమీ లేదనీ తెలుసుకున్నాను.
ఈ ఎరుక కేవలం 'జ్ఞానం' లో సంభవించిన కదలిక కాదు. ఇది నా హృదయంలో తలెత్తింది. ఎందుకని? బహుశా అన్నిటికన్నా ముందు ప్రతి కథలోనూ రచయిత నాకు కనిపిస్తూ ఉండటమే నాకు కారణమనుకుంటాను. ఆ రచయిత ఒక సున్నితమనస్కుడిగా, తనవాళ్ళని ప్రేమించినవాడుగా, వాళ్ళ కష్టసుఖాల్ని తనవిగా తన హృదయానికి ఎత్తుకున్నవాడిగా కనిపించడమే కారణమనుకుంటాను. కథల్లో పాత్రలు కనిపించాలిగాని, రచయిత కనిపించడమేమిటి అని మీరడగవచ్చు. కాని ఒక టాగోర్నో, ఒక ప్రేమ్ చంద్ నో, ఒక చలాన్నో చదివినప్పుడు కూడా నాకిలాంటి అనుభూతి కలిగిందనే చెప్పగలను.
ఈ కథలు చెప్తున్న కథకుడిలో ఇంకా ఒక **innocence** ఉంది. ఈ పాతికేళ్ళుగా మన చుట్టూ సంభవిస్తున్న సామాజిక-మతధార్మిక రాజకీయాలు అతడిలోని ఆ అమాయికత్వాన్ని భగ్నం చేయలేకపోయాయి. పైగా తనని ఏదైనా ఒక జీవితసన్నివేశం కలవరపరుస్తుంటే, బస్సులో ప్రయాణించే ఒక గ్రామీణుడు తన డబ్బుల సంచీని మరింత జాగ్రత్తగా పట్టుకున్నట్టు, అతడు తన నిర్మలహృదయాన్ని మరింత పదిలంగా చూసుకుంటున్నాడనిపించింది.
ఈ **innocence**లోంచి అతనిలో ఒక ఆదర్శవాదం రూపొందింది. అందుకనే ఇతడి కథలు 2013 లోనూ, 2025 లోనూ కూడా నాకు ప్రేమ్ చంద్ ని గుర్తుచేసాయి.
ప్రేమ్ చంద్ మనకన్నా సంక్షుభితమైన కాలంలో జీవించాడు. భారతీయ సమాజం ఆధునీకరణ చెందుతున్న రోజుల్లో, జాతీయపరంగా, అంతర్జాతీయంగా ఎన్నో పెనుతుపాన్లు సంభవిస్తున్న కాలంలో జీవించాడు. కాని మనిషిలోని మానవత్వసుగుణశీలంపట్ల ఆయనకి నమ్మకం పోలేదుసరికదా ఎప్పటికప్పుడు మరింత బలపడుతూ వచ్చింది. ఎందుకంటే ఆయన మనుషుల్ని మనుషులుగా చూసాడు. కాబట్టే ఆ కథల్లో మనుషులు **types** గా కనిపించరు. మనుషులుగా కనిపిస్తారు. ఆ మనుషులనుంచి ముందు ఆయన తానేదో తెలుసుకున్నాడు, తానేదో నేర్చుకున్నాడు కాబట్టి మనం ఆ కథలు చదివినప్పుడు మనం కూడా ఏదో తెలుసుకుంటాం, ఏదో నేర్చుకుంటాం. అలాకాక, ఆయన తాను మనకేదో చెప్పడానికి ఆ మనుషుల్ని %ఝంవ-౯బఎఱవం% గా వాడుకుని ఉంటే, ఆ కథలు చదివినప్పుడు మన హృదయంలో సంభవించే ఒక నిర్మలానుభూతి సంభవిచేదేకాదు.
ఇప్పుడు సైబాబ కథల్లో నన్ను అపరిమితంగా ముగ్ధుణ్ణి చేసిన అంశం ఇదే. అతడు ఆ కథల్లో పాత్రల్ని పాత్రలుగానూ, మనకి పరిచయం చేయవలసిన **sociological samples** గానూ భావించడు. అసలు వాళ్ళని మనకి పరిచయం చెయ్యడం కాదు అతడికి ముఖ్యం. వాళ్ళని తలుచుకోడం, వాళ్ళ జీవితాల్లో ఆ కష్టాల్ని చూసి, వాళ్ళకేదన్నా మంచి జరిగితే బాగుణ్ణని కోరుకోడం కోసమే అతడు ఆ కథలు రాసాడు. రాసాడు అనేకన్నా, రాసుకున్నాడు అనడం సముచితంగా ఉంటుంది.
ఉదాహరణకి 'కబూతర్' (2011) కథ చూడండి. అందులో తన బిడ్డకు పెళ్ళి సంబంధం కుదిరేక, ఆ షాదీకయ్యే ఖర్చుకోసం అప్పుచేయడానికి ఆ తల్లి ఫాతిమా ఎక్కని గడప లేదు, తట్టని తలుపు లేదు. కాని చివరికి ఇంకా కూడవలసిన సొమ్ము పూర్తిగా కూడాకుండానే, వచ్చిన సంబంధం తాము ఇంకా ఆగలేమనీ, మరో సంబంధం తమ కోసం ఎదురుచూస్తున్నారనీ వెళ్ళిపోతారు. ఆ సమయంలో ఫాతిమా నిస్సహాయత్వాన్ని ముందు రచయిత తన నిస్సహాయత్వంగా తీసుకున్నాడు. కాబట్టి అతడు ఆ కథ చెప్తున్నప్పుడు, అది మన నిస్సహాయత్వంగా మారకుండా ఉండదు. మనం కూడా రచయితలానే, ఏదన్నా అద్భుతం జరిగి, ఫాతిమా ఆ నిస్సహాయత్వం నుంచి బయటపడాలని కోరుకుంటాం. కాబట్టే, అప్పటిదాకా ఆమెని తన సైకిలు మీద ఇంటింటికీ తిప్పిన సలీం తనే ఆమె బిడ్డను పెళ్ళిచేసుకుంటానని ముందుకు వచ్చినప్పుడు, ఆ క్షణంలో, ఫాతిమా కన్నా, సైబాబ కన్నా మనమే ఎక్కువ సంతోషానికి లోనవుతాం. అలా వచ్చినపిల్లవాడు ఎక్కడో దేవరకొండలో ఒక ముస్లిం కుటుంబాన్ని ఆదుకోడానికి వచ్చిన ముస్లిం పిల్లవాడుగా కాక, ముందు మనల్ని ఆదుకోడానికి వచ్చిన దేవదూతలాగా కనిపిస్తాడు. నిజమైన సాహిత్యం చెయ్యగలిగేదిదే. చెయ్యవలసిందీ ఇదే.



అలాగని ఈ కథల్లో ముస్లిం సమాజం ఎదుర్కొంటున్న సమస్యల గురించిన చిత్రణలేదని కాదు. ఒక **insider** గా రచయిత తన మతం తాలూకు పరిమితులపట్లా,సంకుచిత ధోరణుల పట్లా కలాన్ని ఎక్కుపెట్టలేదని కాదు. కాని నేను చెప్పదలచుకున్నదేమంటే, అవి నా వరకూ, రెండో ప్రాధాన్యత ఉన్న అంశాలు మాత్రమే. ఆ మనుషులు వేషభాషలు నాలాంటికావనీ, వాళ్ళ ఆహారవిహారాలు నాలాంటికావనీ అయినా వాళ్ళు కూడా నాలాంటి మనుషులేననీ తెలుసుకోవడం కాదు ఈ కథల ద్వారా నాకు కలిగిన ప్రయోజనం. అసలు అన్నిటికన్నా ముందు వాళ్ళు మనుషులనీ, మామూలు మనుషులనీ, చిన్న చిన్న జీవితాల్లో, చాలా సాధారణమైన సమస్యలే-చదువు, ఉద్యోగం, పెళ్ళి, ప్రేమవివాహం, తీర్థయాత్ర-లాంటి సమస్యలే, మన జీవితాల్లోలానే వాళ్ళ జీవితాల్లో కూడా, ప్రాణాంతకంగా పరిణమిస్తుండం చూసి మనం తల్లడిల్లిపోతాం. తన సమాజ జీవనస్రవంతిని అలా మన హృదయపు గడపదాకా ప్రవహింపచెయ్యడంలోనే రచయితా సైబాబ సాధించిన విజయం దాగి



ఉంది.
రచయితలోని ఆదర్శవాది ఆదర్శంకోసం ఆదర్శవాది కాలేదు. తన మనుషుల పట్ల వల్లమాలిన ప్రేమ అతణ్ణి ఒక నిజమైన మానవుడిగా మార్చడంవల్ల, లేదా మార్చాలని కోరుకుంటున్నందువల్ల అతడు ఆదర్శవాదిగా కనిపిస్తాడు. 'మౌసమీ'(2013) 'అనమోల్ రిష్తే' (2015), 'ఉర్సు' (2011), ఏక్ నయీ ఖిడికీ (2014) లాంటి కథలు కన్నీటిబిందువులంత నిర్మలంగా కనిపించడానికి కారణం అవి ఒక మానవుడి కంటివెంట వెడలిన అశ్రువులు కావడమే కారణం. అతడిలోని ఆదర్శవాది ఎంత బలంగా ఉన్నాడంటే తనకి ఒకప్పుడు దూరమైన మిత్రుడికి మళ్ళా చేరువకావడమెలా అనుకునే ఒక పాత్ర చివరికి తాను చనిపోయినట్టుగా భావించడానికి కూడా సిద్ధంకావడాన్ని మనం 'జీవం' (2011) కథలో చూస్తాం.
ఈ కథల్లో మౌసమీ కథ గురించి ప్రత్యేకంగా ఒక మాట చెప్పాలి. నా దృష్టిలో అది ఒక కావ్యం. ఎవరైనా సున్నిత హృదయం కలిగిన దర్శకుడు దానిని ఒక చలనచిత్రంగా తీస్తే ఆ కథలోని సౌందర్యం మరింత దృశ్యమానమవుతుంది.
అలాగే ఒక కథలో నన్ను ముగ్ధుణ్ణి చేసిన ఘట్టం ఒకటుంది. 'కబూతర్' కథలో తన బిడ్డ షాదీకోసం అప్పుకోసం తిరుగుతున్న ఫాతిమా తన తమ్ముడు జమీర్ దగ్గరకు వెళ్ళినప్పుడు అతడు ఆమెకి ధైర్యం చెప్పి, అక్కడితో ఆగకుండా, ఈ ఎండలో కాలినడకన తిరక్కు, ఆటోల్లో తిరుగు అని రెండువందలు ఆమె చేతిలో పెడతాడు. అప్పుడు ఆమె ఉన్న పరిస్థితుల్లో, ఆ రెండువందలు ఎంతో విలువైనవి. ఆ విలువ మన చేతులకి కూడా తెలుస్తూ ఉంటుంది. ఆ తర్వాత ఆమె దేవరకొండలో ఉన్న తన అన్న మక్సూద్ భాయిని చూడటానికి వెళ్తుంది. వెళ్ళేదాకా ఆమె అతడి ఆర్థికపరిస్థితి గురించి ఊహించుకున్నదివేరు, అక్కడికి వెళ్ళాక కనిపించిన దృశ్యం వేరు. తాగుడికి బానిసై, రోగిష్టిగా మారి మంచమెక్కిన ఆ సోదరుణ్ణి చూసి ఆమె చలించిపోతుంది. అతనితో మాట్లాడి వచ్చేస్తూ తన దగ్గరున్న డబ్బుల్లో, తిరుగుప్రయాణానికి కావలసింది అట్టేపెట్టుకుని, మిగిలిన సొమ్మంతా ఆ కుటుంబం చేతుల్లో పెట్టేస్తుంది. నిజానికి ఈ దృశ్యం లేకపోయినా ఈ కథకి లోటు లేదు. కాని ఇది రచయిత మనస్సుని ప్రతిబింబించే దృశ్యం. అతడు తాను అటువంటి సన్నివేశంలో ఉంటే అలాగే చేసి ఉంటాడని మనం నమ్మదగ్గ ఘట్టం ఇది. ఇటువంటి హృదయం ఉంది కాబట్టే, అతడు ఆ ఫాతిమా కూతురిని పెళ్ళిచేసుకోడానికి ఒక సలీం ముందుకు రాగలడని ఊహించగలిగాడు.
ఇలా ప్రతి ఒక్క కథలోనూ కనీసం ఒక్క సన్నివేశాన్నైనా ఎత్తిచూపవచ్చు. ఒక కథని సాహిత్యంగా మార్చే తావులివి. తెహ్ జీబ్ అనే మాటకి సభ్యత, సంస్కృతి, నాగరికత అని డిక్షనరీలో అర్థాలు కనిపించాయి. కాని నేనేమనుకుంటానంటే తెహ్ జీబ్ అంటే సంస్కారం. ఇది ఒక మనుష్య సమాజం గురించిన సంస్కారాన్ని మాత్రమే కాదు, ఆ జీవితాన్ని చిత్రించిన రచయిత సంస్కారాన్ని కూడా మనకి పరిచయం చేసే కథలు. సాహిత్య ప్రయోజనం గురించి రాస్తూ ఒకప్పుడు కొడవటిగంటి కుటుంబరావు చట్టం చేయలేని పని సంస్కారం చేస్తుందని రాసాడు. నేను ఆ వాక్యాన్ని పొడిగించి ఇలా చెప్తాను: సామాజిక విశ్లేషణలు చేయలేని పని సాహిత్యసంస్కారం చేస్తుంది అని. ఒకసారి సాహిత్యం మన హృదయంలో అటువంటి కదలిక తెచ్చిన తర్వాత అప్పుడు అటువంటి మానవుల గురించి, మానవ సమూహాల గురించి మరింత తెలుసుకోవడానికి సామాజిక విశ్లేషణలు సహకరిస్తాయి.
ఈ కథల్లో రచయితకి స్త్రీలపట్ల ఉన్న అనుకంపన సామాన్యమైనదికాదు. సమాజం రెండు విభాగాలుగా చీలిపోయే సందర్భం ఏర్పడ్డ 'అంటు' (2013) లాంటి కథలో కూడా అతడు ఆడబిడ్డ వైపే ఆలోచిస్తాడు. తన సమాజంలోని స్త్రీలు చెల్లెళ్ళుగా, అక్కలుగా, తల్లులుగా, అభాగినులుగా కనిపించే ప్రతితావులోనూ అతడు ముందు కరిగి నీరవుతాడు. ఏ రచయితనుంచైనా నేను కోరుకునేది ఇటువంటి సహానుభూతినే.
మొన్నటి ప్రసంగంలో ఇదంతా చెప్పాను. దీంతో పాటు మరొక రెండు మాటలు కూడా చెప్పాను. మొదటిది, ముస్లిం బాలికల విద్య గురించిన కథలు అతడు విస్తారంగా రాయవలసి ఉంటుందని. నాలుగైదేళ్ళ కిందట నేను సమగ్రశిక్ష రాష్ట్రప్రాజెక్టు అధికారిగా పనిచేసినప్పుడు మైనార్టీ బాలికల కస్తూర్బాగాంధీ విద్యాలయాల్లో సీట్లు నిండకపోవడం గమనించాను. చివరికి ఆ సీట్లు వేరే బీదబాలికలతో నింపక తప్పని పరిస్థితి కూడా చూసాను. అన్నిటికన్నా ముందు ముస్లిం బాలికల విద్య చాలా అవసరం. ఒక లెక్క ప్రకారం నేడు ఆంధ్రప్రదేశ్ లో ముస్లిం అక్షరాస్యత గిరిజనఅక్షరాస్యత కన్న తక్కువగా ఉంది. మరొకవైపు తెలంగాణలో ముస్లిం అక్షరాస్యత జాతీయ ముస్లిం అక్షరాస్యత కన్నా ఎక్కువగా ఉన్నమాట నిజమేగాని, విద్యాప్రమాణాల్లోనూ, ఉన్నత విద్యకు చేరడంలోనూ తెలంగాణా ముస్లిములింకా చాలా వెనకబడి ఉన్నారు. కాని ముస్లిం పిల్లలు ప్రతిభలో ఎవరికీ తీసిపోరు. నేనొక మదర్సా సందర్శించినప్పుడు, అక్కడ రాహిల్లా అనే ఆరేడేళ్ళ అమ్మాయి, అరబిక్, ఉర్దూ, హిందీ, తెలుగు, ఇంగ్లిషు- అయిదు భాషల్లోనూ అలవోకగా మాట్లాడటం చూసేను. వాళ్ళకి అవకాశాలు కూడా తక్కువ కాదు. కాని ఆ అవకాశాల్ని అందిపుచ్చుకోడానికి వారికి అడ్డుపడుతున్న శక్తులేవి, వాటిని అధిగమించిన పిల్లలు ఎలా అధిగమించగలుగుతున్నారు– వాటిని సైబాబ పరిశీలించాలని నా కోరిక.
ఇక రెండోది, ఈ సంపుటంలో కథల్ని తేదీలబట్టి చూస్తే, 2015 తర్వాత అతడు కథలు చెప్పడం తగ్గినట్టుగా కనిపిస్తున్నది. అతడు 2025 నుంచి మరింత విస్తారంగా కథలు చెప్పాలి. వెళ్ళాలి, ఎన్ని గ్రామాలకు వీలైతే అన్ని గ్రామాలకు వెళ్ళాలి, ఎన్ని కుటుంబాలకు చేరువకాగలిగితే అన్ని కుటుంబాలకు దగ్గర కావాలి. వారి హృదయఘోష తాను వినాలి, మనకి వినిపించాలి.



# నవతార

## ఏ టైమ్‌లో బీపీ చూసుకుంటే కరెక్ట్‌గా వస్తుంది?

మన గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో రక్తపోటు (బీపీ)ను క్రమం తప్పకుండా పర్యవేక్షించుకోవడం చాలా కీలకమైన అంశం. రోజూ నిర్దిష్ట సమయాల్లో బీపీని చెక్ చేసుకోవడం ద్వారా గుండె సంబంధిత సమస్యలను ముందుగానే గుర్తించి, సరైన చికిత్స తీసుకోవడానికి వీలవుతుంది. వైద్య నిపుణులు కూడా ఇదే విషయాన్ని నొక్కి చెబుతున్నారు.

రక్తపోటు ఎక్కువగా ఉన్నా లేదా తక్కువగా ఉన్నా చాలా సందర్భాల్లో ఎలాంటి లక్షణాలు బయటకు కనిపించవు. దీనివల్ల తెలియకుండానే శరీరంలోని ముఖ్యమైన అవయవాలు కాలక్రమేణా దెబ్బతినే ప్రమాదం ఉంది. రోజూ బీపీని చెక్ చేసుకోవడం ద్వారా రక్తపోటులో వచ్చే హెచ్చుతగ్గులను గమనించి, మన ఆరోగ్యంపై దాని ప్రభావాన్ని అర్థం చేసుకోవచ్చు. ఇలా చేయడం వల్ల హైపర్‌టెన్షన్ (అధిక రక్తపోటు) వంటి సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి, తీవ్రమైన గుండె జబ్బులు రాకుండా నివారించుకోవచ్చు.

వైద్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, రక్తపోటును ప్రతిరోజూ రెండుసార్లు చెక్ చేసుకోవడం మంచిది. మొదటిసారి ఉదయం నిద్రలేచిన గంటలోపు, అల్పాహారం తీసుకునే ముందు, వ్యాయామానికి ముందు లేదా ఏవైనా మందులు వేసుకునే ముందు చూడాలి. ఈ సమయంలో బీపీ రీడింగ్ శరీర సహజ ధోరణికి అనుగుణంగా కొంత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నప్పటికీ, ఇది ఒక కచ్చితమైన ప్రాథమిక అంచనాను ఇస్తుందని ధర్మశిల నారాయణ సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్ కార్డియాలజీ డైరెక్టర్ డాక్టర్ సమీర్ కుబ్బా తెలిపారు. "ఉదయం పూట తీసుకునే రీడింగ్, రోజులోని సహజ శారీరక లయల కారణంగా రక్తపోటు ఎలా ఉందో స్పష్టమైన ఆధారాన్ని అందిస్తుంది," అని ఆయన వివరించారు.



# ప్రియ సంకల్పం..

ఒకరోజు మీరు నిద్ర లేచారు.. వీధులన్నీ చెత్తతో నిండిపోయున్నాయి.. సముద్రపు ఒడ్డున సేద తీరాలనుకున్నారు..అక్కడా అదే పరిస్థితి.. అడవిలోకి వెళ్లినా.. కుప్పలు తెప్పలుగా ఉన్న చెత్త మిమ్మల్ని పలుకరిస్తే?ఇండ్లల్లో.. బడిలో.. టాయిలెట్స్ ఉంటాయి.. కానీ, అక్కడ నీటి కొరత వల్ల వాడలేకపోతే.. అప్పుడు మీ పరిస్థితి ఏంటి?ఈ సమస్యలు పరిష్కారమయ్యేనా? అవుతాయో.. లేదో తెలియదు కానీ.. చెన్నైకి చెందిన విష్ణుప్రియ.. నీటి కొరత.. వ్యర్థ నిర్వహణ గురించి.. మీల్ అనే డాక్యుమెంటరీలో చక్కగా పించింది.. ఎంతో కొంతమంది దీన్ని చూసైనా మారితే బాగుంటుందని భావిస్తున్నది.చాలామంది అమ్మాయిలు ఈ కారణంగానే ఆ రోజుల్లో స్కూల్స్ మానేస్తున్నారు. చిన్న వయసులోనే గ్రామాల్లో ఆడపిల్లలు చనిపోతున్నారన్న విషయం తెలిసి ఆశ్చర్యానికి లోనైంది. సరైన టాయిలెట్స్ నిర్మాణం జరుగకపోవడం వల్ల వాళ్లు అనారోగ్యాల బారిన పడి చనిపోతున్నారన్నదే ఆమె బాధ. ప్లాస్టిక్ ప్యాకింగ్‌లో వచ్చేవాటి మీద నాకు నేనుగా నిషేధం విధించుకున్నా. నేనే స్వయంగా సబ్బులు, షాంపూలు తయారు చేసుకున్నా.

టాయిలెట్ మోడల్స్‌ని రూపొందించాలని భావించింది. ఇదే విషయం ఫ్రెండ్స్‌తో షేర్ చేసుకుంది. వారి సహకారంతో రీసెర్చ్ మొదలుపెట్టింది. ఇదంతా ఒక డాక్యుమెంటరీలా తీసి అందిస్తే మరింత బాగుంటుందని భావించారు ఆమె స్నేహితులు.

**కథ ఆరంభం..**

చైనాలాంటి దేశాల్లో నీరు లేకుండా టాయిలెట్ల నిర్మాణం చేస్తుంటారు. అది కూడా పెద్ద పెద్ద అపార్టుమెంట్లలో. అదంతా ఆర్కిటెక్ట్ చేతిలో ఉంటుంది. తాను కూడా ఒక ఆర్కిటెక్ట్. అందుకే తానూ ఏదైనా ఇన్నోవేటివ్‌గా ఎకో ఫ్రెండ్లీ టాయిలెట్స్ నిర్మాణం చేయించాలనుకుంది. దీనిగురించి ఆన్‌లైన్‌లో రీసెర్చ్ చేసింది. ఎన్నో కేస్ స్టడీస్, ఫారినర్స్ రాసిన ఆర్టికల్స్ తిరగేసింది. కానీ లైవ్ వర్కింగ్ మోడల్ ఉంటేనే అది సాధ్యమని రంగంలోకి దిగింది. తిరుచ్చిలోని ముసురికి పయనమైంది. అక్కడికి వెళ్లాక ఆశ్చర్యపోవడం తనవంతయింది. అక్కడ కంపోజిట్ గార్బేజ్‌ని ఏర్పాటు చేసి చెత్తను వేరుచేసే యూనిట్ ఉంది. అంత చిన్న టౌన్‌లో అలాంటి టెక్నిక్‌లను వాడడం నిజంగా ఆశ్చర్యాన్ని

ఎర్త్ ఆర్కిటెక్చర్ చేశాను. అంటే సిమెంట్, కాంక్రీటు కాకుండా రాళ్ళు, బురదతో సుందరమైన ఇంటిని నిర్మించవచ్చు అని ప్రచారం చేస్తున్నా. యమునా నది, బెంగళూరులో ఉన్న నది మనకు ఇప్పటికే డేంజర్ బెల్స్ మోగిస్తున్నాయి. ఎండాకాలంలో వర్షాలు.. ఇలా వాతావరణంలో అనుకోని మార్పులు చోటు చేసుకుంటున్నాయి. మనం వర్షపు నీటిని వడిసి పట్టి



దేశంలో రోజుకు ఏడు లక్షల టన్నుల చెత్త ఉత్పత్తి అవుతున్నట్లు ఆర్థిక సహకార అభివృద్ధి సంస్థ వెల్లడించింది. అంటే యేటా 2,555 లక్షల టన్నుల పైచిలుకే చెత్త పేరుకుపోతున్నది. ఇందులో ఘన, ద్రవ, వాయు వ్యర్థాలున్నాయి. ఇంత చెత్తలోనూ దాదాపు 50 శాతానికి పైగా అసలు సేకరణే జరుగడం లేదు. ఇందులో తడి, పొడి చెత్తలను వేరు చేస్తే ఘన వ్యర్థాల పరిస్థితి మరీ దారుణం. చాలావరకు నేరుగా భూమిలో వాటిని పడేస్తుండడంతో నేల కలుషితమవుతున్నది. ఫలితంగా జల కాలుష్యంతో పాటు ప్రజల మానసిక స్థితిపైనా, శారీరక ఎదుగుదలపైనా, సామాజిక అంశాలపైనా చెత్త ప్రభావం పడుతున్నది. ఈ చెత్త కలెక్షన్ చూస్తే ఎవరికైనా కండ్లు తిరుగాల్సిందే! దీనికోసం మేథో సంబంధిత వ్యర్థ నిర్మూలన పద్ధతులు చేసి నీటిని కాపాడాలి అంటున్నది విష్ణుప్రియ. మనలాంటి దేశంలో అది మరీ ముఖ్యమంటున్నది.

**కష్టాలు కళ్లారా..**

విష్ణుప్రియ పుట్టింది ముంబైలోని మిడిల్ క్లాస్ ఫ్యామిలీలో. కెన్యాలో పెరిగింది. చెన్నైలో ఆర్కిటెక్ట్ చదివింది. సెలవులు వచ్చాయంటే అమ్మమ్మ ఊరికి వెళ్లేది. అక్కడ వారి జీవితంలో పడే కష్టాలను కళ్లారా చూసింది. ఒకరోజు ఫ్రెండ్స్‌తో చాట్ చేస్తున్నప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్స్ గురించిన చర్చ వచ్చింది. చాలా స్కూళ్లల్లో కనీస సౌకర్యాలు లేవని తెలిసింది. చాలా టాయిలెట్స్ నీళ్లు లేక మూతబడిపోయాయి. దీనివల్ల అమ్మాయిలకు పీరియడ్స్ సమయంలో ఇబ్బంది ఉంటుందనే విషయం అర్థమైంది. చాలామంది అమ్మాయిలు ఈ కారణంగానే ఆ రోజుల్లో స్కూల్స్ మానేస్తున్నారు. చిన్న వయసులోనే గ్రామాల్లో ఆడపిల్లలు చనిపోతున్నారన్న విషయం తెలిసి ఆశ్చర్యానికి లోనైంది. సరైన టాయిలెట్స్ నిర్మాణం జరుగకపోవడం వల్ల వాళ్లు అనారోగ్యాల బారిన పడి చనిపోతున్నారని తెలుసుకొని బాధపడింది. అందుకే గవర్నమెంట్ స్కూల్స్‌ని దత్తత తీసుకోవాలనుకున్నది. అందులో తక్కువ నీరు ఉపయోగమయ్యేలా

కలిగించే విషయమే. అక్కడే ఎనిమిది రోజులు ఉండి సమాచారాన్ని సేకరించింది. అక్కడి కంపోస్ట్ యార్డ్‌ని వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. దానికి వచ్చిన ఆదరణ చూసి డాక్యుమెంటరీ తీయగలననే నమ్మకం ఏర్పడింది. ఆ తర్వాత డాక్యుమెంటరీ మొదలైంది. దీన్ని కోయంబత్తూరు, బెంగళూరు, పాండిచ్చేరి, హైదరాబాద్, చెన్నై, మధురై, తంజావురులలో తీసింది. వాళ్ల టీమ్ అయితే లడక్, న్యూఢిల్లీలో కూడా తీయాలనుకున్నారు. కానీ అది సాధ్యపడలేదు.

మనమే చేయాలి..

విష్ణుప్రియ మాస్టర్స్ డిగ్రీ చేయాలనుకుంది. కానీ ఇవన్నీ గమనించి చదువు వదిలి ఈ డాక్యుమెంటరీ కోసం చాలా కష్టాలు పడింది. ఈ డాక్యుమెంటరీ చేస్తున్నప్పుడు కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి ఎకో ఫ్రెండ్లీ టాయిలెట్స్‌ను గమనించింది. చెన్నైకి దగ్గరలోని పాఠశాల.. కృష్ణమూర్తి ఫౌండేషన్ స్థాపించిన ఈ స్కూల్ ఎకోఫ్రెండ్లీ టాయిలెట్స్‌లో టాప్‌గా నిలిచింది. ఈ డాక్యుమెంటరీ తీస్తున్నప్పుడు పారిశుద్ధ్య కార్మికుల శ్రమ ఆమెకు బాగా అర్థమైంది. వారి స్థితిగతులు ఆమెను చలింపచేశాయి. వారి పట్ల ఇతరులు ఎంత ఏహ్యాభావంతో ఉంటారో గమనించింది. కాసేపు దుర్గంధాన్నే మనం భరించలేం. అలాంటిది అంత భరిస్తూ వాళ్లు పనిచేయడం మామూలు విషయం కాదంటున్నది విష్ణుప్రియ. మనం కనీసం చెత్తను వేరుచేసి పాడేస్తే వారికి కూడా పెద్ద ఉపశమనం కలిగించిన వాళ్లమవుతాం. మనం చెత్తను ఎలా పడితే అలా పడేయకుండా సెపరేట్ చేయాలి. అలా చేస్తే వారు ఆ చెత్తను ఏడు లేదా ఎనిమిది రకాలుగా రీసైకిల్ చేయొచ్చు. మనం సరిగా విభజించం కాబట్టి వాళ్లూ ఆ పని సరిగా చేయలేరంటున్నది. ప్రభుత్వాలు ఈ చెత్త కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా చేపడితే మంచి జరుగుతుంది. కానీ వాళ్లూ ఆ పని చేయకపోవడం వల్ల గుట్టలుగా చెత్త పేరుకుపోతున్నదంటున్నదీ అమ్మాయి. స్నానం చేసిన నీళ్లు అలా ఊరికే డ్రైనేజ్‌లో కలువకుండా ఆ నీళ్లను వేరే పనికి అంటే.. వాహనాలు కడుగడానికి, మొక్కలకు.. ఇలా ఉపయోగిస్తే మంచిదంటున్నది. అపార్టుమెంట్లు, గేటెడ్ కమ్యూనిటీలు అందరూ కలిసి ఈ కార్యక్రమాన్ని చేపట్టాలంటున్నది.

**మన దగ్గర కూడా..**

మా అమ్మానాన్న నాకు ఎంతో సపోర్ట్ చేశారు. రెండు సంవత్సరాలుగా నేను సబ్బులు, షాంపూలు వాడడం మానేశా. ప్లాస్టిక్ ప్యాకింగ్‌లో వచ్చేవాటి మీద నాకు నేనుగా నిషేధం విధించుకున్నా. నేనే స్వయంగా సబ్బులు, షాంపూలు తయారు చేసుకున్నా. ఎక్కడికి వెళ్లినా ప్లేట్, స్పూన్‌లాంటివి వెంట తీసుకెళుతున్నా. డిస్పోజల్ వాటిని అస్సలు వాడడం లేదు. నేను

భూగర్భజలాలను పెంచుకుందాం. ఇప్పటికే మన ఆహారంలో కూడా ప్లాస్టిక్ వచ్చి చేరింది. స్వీడన్, ఇతర కొన్ని దేశాలు చెత్తను కాల్చి వేస్తాయి. కొన్ని దేశాలు ఏకంగా వేరే దేశాలకు చెత్తను ఎగుమతి చేసి దాని ద్వారా ఎలిక్ట్రిసిటీని పొందుతున్నాయి. అలాంటి టెక్నాలజీలు మన దగ్గర కూడా వస్తే ఎంత బాగుంటుందో కదా! దీన్ని ఒక ఉద్యమంలా చేస్తే త్వరలోనే స్వచ్ఛ భారతదేశాన్ని చూడొచ్చు అంటున్నది విష్ణుప్రియ.

ఈ డాక్యుమెంటరీ సంభాషణ తమిళంలో సాగుతుంది.. అర్థం కావడం కోసం ఇంగ్లిష్‌లో సబ్‌టైటిల్స్ కూడా వస్తుంటాయి. ఓపెనింగ్‌లోనే చెత్త వేయండమ్మా అంటూ మున్సిపాలిటీ వాళ్లు వస్తారు.. తడి, పొడి.. ప్లాస్టిక్, నాన్‌ప్లాస్టిక్.. ఇలా సంబంధం లేకుండా చెత్తంతా ఒకే చోట వేసేస్తారు.. ఊరి బయట పెద్ద డంపింగ్ యార్డ్‌లో ఈ చెత్తంతా పోగై ఉంటుంది.. కట్ చేస్తే.. ఇంట్లో మరుగుదొడ్డి లేదు.. ఊరి బయటకు ఎక్కడికో వెళ్లాలి... ఆ మురుగునీటితోనే అన్ని కార్యక్రమాలూ జరుగాలి.. నీటి కొరత వల్ల కొన్ని బడులు మూతబడి ఉంటాయి.. పాఠశాలల్లోని టీచర్లు ఈ సమస్యలపై మాట్లాడుతుంటారు..

ఇంకా ఈ డాక్యుమెంటరీలో వెల్లూరు శ్రీనివాసన్ సత్యమేవ జయతేలో వేస్ట్ మేనేజ్‌మెంట్ గురించి మాట్లాడారు. కేరళకు చెందిన పాల్ కల్వర్ట్.. ఎకో-శాన్ టాయిలెట్ డిజైనర్. తన మాటలను కూడా ఇందులో వినవచ్చు. గంట సేపు ఉండే ఈ డాక్యుమెంటరీ వల్ల ఈ రెండింటిపై అవగాహన కలుగడమే కాదు.. మన బాధ్యత ఏంటో గుర్తొస్తుంది.

మీల్ అంటే తమిళంలో తిరిగి పొందడం అని అర్థం. మనం కోల్పోతున్న ప్రకృతిని అచ్చంగా ఆస్వాదించగలిగితే ఎంత బాగుంటుందని ఆలోచించింది. అందుకే విష్ణుప్రియ ఈ డాక్యుమెంటరీకి ఆ పేరు పెట్టింది.

చెత్తను సరిగ్గా పడేయకపోతే.. అది భూమిలో

# నేచురల్ హెయిర్ కలర్స్



హెయిర్‌డైస్ వేసుకున్నప్పుడు అవి జుట్టుకు సరిపడకపోవడం, కేశాల సహజమైన కాంతి కోల్పోవడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతుంటాయి. వీటికి విరుగుడుగా శిరోజాలకు ఆరోగ్యాన్ని, సహజమైన రంగును ఇచ్చేవి ఉన్నాయి. వాటిలో...

బ్రౌన్ కలర్ రావాలంటే...

టేబుల్ స్పూన్ కాఫీ గింజలు లేదా పొడిని కప్పు నీటిలో వేసి బాగా మరిగించి 20 నిమిషాల సేపు చల్లారనివ్వాలి. జుట్టు కాస్త నలుపు రంగు రావాలంటే కాఫీ డికాషన్‌లో పావు టీ స్పూన్ లవంగాల పొడిని కూడా కలిపి మరిగించాలి. ఈ డికాషన్‌ని వడకట్టి, తలకు షాంపూతో స్నానం చేశాక ఈ మిశ్రమాన్ని జుట్టుకంతా పట్టించాలి. 20 నిమిషాల తర్వాత జుట్టును కడిగేసుకోవాలి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే జుట్టు రంగు, ఆరోగ్యం మెరుగుపడుతుంది. డైస్ వాడకం వల్ల కేశాలకు కలిగే హాని కూడా తగ్గుతుంది.

బీట్‌రూట్‌ను పేస్ట్ చేసి, నీళ్లలో కలిపి మరిగించాలి. చల్లారిన తర్వాత వడకట్టిన నీటిని రాత్రి పడుకోబోయేముందు మాడుకు పట్టించి, వేళ్లతో మసాజ్ చేసుకోవాలి. మరుసటిరోజు ఉదయం తలస్నానం చేయాలి. వారానికి రెండు సార్లు ఇలా చేస్తూ ఉంటే కురులకు కొద్దిగా పర్పుల్ కలర్ వస్తుంది. హెయిర్ కలర్స్ వాడే యువతరపు జుట్టుకు ఇది మంచి ఆప్షన్. చుండ్రు సమస్య కూడా తగ్గిపోతుంది.ముదురు రంగు బంతిపూలను రెండు కప్పుల నీళ్లలో వేసి, కప్పు మిశ్రమం అయ్యేవరకు మరిగించాలి. ఈ నీటిని మాడునుంచి శిరోజాలకు పూర్తిగా పట్టించాలి. గంట తర్వాత శుభ్రపరుచుకోవాలి. తలలో అక్కడక్కడా తెల్లబడిన వెంట్రుకలు ఎర్రగా అవుతాయి. డై వాడేవారి జుట్టు పొడిబారి వెంట్రుకలు బిరుసు అవుతుంటాయి. నివారణకు టేబుల్ స్పూన్ పెరుగులో పెసరపిండి కలిపి, రోజంతా అలాగే ఉంచాలి. తర్వాత రోజు మిశ్రమాన్ని మాడుకు, శిరోజాలకు పట్టించి, గంట తర్వాత తలస్నానం చేయాలి. ఇలా వారానికి ఒకసారి చేస్తే హెయిర్ డై/కలర్‌లలో ఉండే రసాయనాల ప్రభావం తగ్గడమే కాకుండా వెంట్రుకలు మృదువుగా అవుతాయి.

## కూరగాయలతో పచ్చడి



**కావల్సినవి:** క్యారెట్, క్యాప్సికం, ఉల్లిపాయ - ఒక్కోటి చొప్పున, క్యాబేజీ తరుగు - రెండు పెద్ద చెంచాలు, పచ్చిమిర్చి - ఐదు, వెల్లుల్లి తరుగు - పెద్ద చెంచా, ఆవనూనె - పావుకప్పు, ఉప్పు- తగినంత, ఆవపిండి - రెండు చెంచాలు, ఎండుమిర్చి - మూడు, నిమ్మకాయ - ఒకటి, ఆవాలు - చెంచా.

తయారీ: క్యారెట్, క్యాప్సికం, ఉల్లిపాయని సన్నగా తరిగి ఈ ముక్కలకు క్యాబేజీ కూడా కలపాలి. వీటిపై ఆవపిండీ, తగినంత ఉప్పూ వేసి మరోసారి కలపాలి. తరవాత నిలువుగా తరిగిన పచ్చిమిర్చి ముక్కలు వేయాలి. ఇప్పుడు బాణలిలో నూనె వేడిచేసి ఆవాలూ, ఎండుమిర్చీ, వెల్లుల్లి ముక్కలు వేయించి.. ఈ కూరముక్కలపై వేయాలి. చివరగా నిమ్మరసం కలిపితే చాలు. ఇందులో పచ్చిమిర్చి వేస్తాం

హెల్త్ బిట్స్ అధిక రక్తపోటు ఉన్నవాళ్లు ఆపిల్, అరటిపండ్లు తింటే మంచిదట. 'ఫ్రాంటియర్స్ ఇన్ న్యూట్రిషన్' అనే జర్నల్‌లో ప్రచురితమైన ఓ అధ్యయనం ఈ విషయం వెల్లడించింది. వారంలో మూడు నుంచి ఆరుసార్లు ఆపిల్ గానీ లేదంటే అరటిపండ్లుగానీ తిన్నవారు అన్ని రకాలైన కారణాల వల్ల మరణించే ముప్పు 40 శాతం వరకు తక్కువగా ఉందట.

%ఖీఎవఎశీవీని

దోహదపడుతుంది. కాగా పియర్స్, ద్రాక్ష, అనాస పండ్ల నుంచి ఇలాంటి ప్రయోజనాలు దక్కవట.

**వీరికి నాక్టూరియా సమస్య**

ఇప్పుడు ఎక్కువసేపు టీవీలు, స్మార్ట్‌ఫోన్లలో వీడియోలు చూసేవాళ్లే కనిపిస్తున్నారు. అయితే రోజుకు అయిదు గంటలకంటే ఎక్కువ వీడియోలు చూసేవాళ్లలో రాత్రిళ్లు తరచుగా మూత్రానికి వెళ్లాల్సి వచ్చే నాక్టూరియా అనే సమస్య తలెత్తుతుందట. ఇది రాత్రి నిద్రకు ఆటంకం కలిగించడమే కాకుండా అధిక రక్తపోటు, గుండె కవాటాల వ్యాధుల

# హెల్త్ బిట్స్



**బీపీకి మంచి పండ్లు**

అధిక రక్తపోటు ఉన్నవాళ్లు ఆపిల్, అరటిపండ్లు తింటే మంచిదట. 'ఫ్రాంటియర్స్ ఇన్ న్యూట్రిషన్' అనే జర్నల్‌లో ప్రచురితమైన ఓ అధ్యయనం ఈ విషయం వెల్లడించింది. వారంలో మూడు నుంచి ఆరుసార్లు ఆపిల్ గానీ లేదంటే అరటిపండ్లుగానీ తిన్నవారు అన్ని రకాలైన కారణాల వల్ల మరణించే ముప్పు 40 శాతం వరకు తక్కువగా ఉందట. అయితే దీనికి కారణం ఏంటనేది మాత్రం పరిశోధకులు ఇదమిత్థంగా తేల్చలేదు. కాకపోతే అరటిపండ్లలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తపోటును తగ్గించడంలో ముప్పును పెంచుతుందట. టీవీలు, వీడియోలు చూడటానికి నాక్టూరియాకు మధ్య సంబంధం ఏంటనేది తెలియదు. ఎక్కువసేపు తెరలకు అతుక్కుపోయి కూర్చోవడం టైప్ 2 డయాబెటిస్ ముప్పును పెంచుతుంది. నాక్టూరియా ముప్పు కారకాల్లో టైప్ 2 డయాబెటిస్ ఒకటి కావడం గమనార్హం. అంతేకాకుండా వీడియోలు చూస్తూ నీళ్లు, ఇతర పానీయాలు తీసుకుంటూ ఉంటారు. ఇది కూడా తరచుగా మూత్రానికి దారితీస్తుందని పరిశోధకులు వెల్లడించారు. ఈ అధ్యయనం 'న్యూరోయూరాలజీ అండ్ యూరోడైనమిక్స్'లో ప్రచురితమైంది. స్క్రీనింగ్ టైం తగ్గించుకోవాలి మరి!

# తిన్న ఆహారం జీర్ణం కాలేదా ?

# ఈ చిట్కాలు పాటించండి..!



తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం కాకపోతే ఎవరికైనా ఇబ్బందిగానే ఉంటుంది. గ్యాస్, అసిడిటీ, మలబద్దకం వంటి సమస్యలు అజీర్ణం కారణంగానే వస్తాయి. ఇవి వచ్చాయంటే ఎవరైనా మరిన్ని ఇబ్బందులు పడాల్సి ఉంటుంది. ఈ క్రమంలో కొందరికి జీర్ణాశయంలో మంట పుడుతుంది కూడా. ముఖ్యంగా పొట్ట పై భాగంలో ఇలా అనిపిస్తుంది. కొవ్వు పదార్థాలు, ఫ్రై చేయబడిన ఆహారం, ఇతర జంక్ ఫుడ్స్ తినడం కారణంగా ఎవరికైనా అజీర్ణ సమస్య వస్తుంది. అలాగే వేళ తప్పించి భోజనం చేయడం, మద్యపానం, ధూమపానం, బాక్టీరియా ఇన్‌ఫెక్షన్ తదితర కారణాల వల్ల కూడా కొందరిలో అజీర్ణ సమస్య వస్తుంటుంది. అయితే కింద సూచించిన పలు చిట్కాలు పాటిస్తే అజీర్ణ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. మరి ఆ **చిట్కాలు ఏమిటో ఇప్పుడు చూద్దామా..!**

1. అజీర్ణ సమస్యకు అల్లం చక్కని పరిష్కారాన్ని చూపుతుంది. ఒక గ్లాస్ నీటిలో కొద్దిగా అల్లం ముక్కలు వేసి ఆ నీటిని బాగా మరిగించాలి. అనంతరం అల్లంలో ఉండే సారం ఆ నీటిలోకి చేరుతుంది. అప్పుడు ఆ నీటిని వేడిగా ఉండగానే తాగేయాలి. ఇలా చేయడం వల్ల ఆహారం త్వరగా జీర్ణమవుతుంది. అజీర్ణ సమస్య బాధించదు. అలాగే అల్లం ముక్కలను దంచి రసం తీసి ఆ రసాన్ని సేవించినా చాలు, సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది.
2. ఒక గ్లాస్ నీటిలో కొద్దిగా బేకింగ్ సోడాను కలిపి తాగితే అజీర్ణ సమస్య బాధించదు. నీటికి బదులుగా తేనె, నిమ్మరసంలను కూడా ఉపయోగించవచ్చు.
3. ఒక గ్లాస్ నీటిలో 1 టీస్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్‌ను కలిపి తాగితే అజీర్ణ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. అవసరం అనుకుంటే ఆ మిశ్రమంలో తేనె కూడా కలుపుకోవచ్చు.
4. ఒక గ్లాస్ నీటిలో కొన్ని సోంపు గింజలను వేసి బాగా మరిగించాలి. అనంతరం ఆ నీటిని వడకట్టి వేడిగా ఉండగానే తాగాలి. దీంతో ఆహారం త్వరగా జీర్ణమవుతుంది.
5. గుప్పెడు వాము తీసుకుని అందులో కొంత ఉప్పు వేసి బాగా నలిపి ఆ మిశ్రమాన్ని తినాలి. వెంటనే నీరు తాగాలి. దీంతో గ్యాస్, అసిడిటీ, అజీర్ణం తగ్గుతాయి.





## ఐఫోన్ ధర వాచిపోద్ది

**న్యూఢిల్లీ-నవభూమి:** టెక్నాలజీ దిగ్గజం యాపిల్‌ను అమెరికాకు తెచ్చేందుకు ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేస్తున్న ప్రయత్నం చాలాచాలా ఖరీదైనదిగానే కనిపిస్తున్నది. అవును మరి.. ట్రంప్ పుణ్యమాని యాపిల్‌కు 'మేక్ ఇన్ యూఎస్' కష్టాలు వచ్చిపడ్డాయిప్పుడు. భౌగోళిక, రాజకీయ వ్యూహాల దృష్ట్యా చైనా నుంచి భారత్‌కు తమ తయారీని మార్చాలనుకున్న అమెరికన్ కంపెనీ యాపిల్‌కు ట్రంప్ రూపంలో ప్రధాన అవరోధం ఏర్పడుతున్నది. అమెరికా సంస్థలు స్థానిక ఉత్పాదకతకే ప్రాధాన్యం ఇవ్వాలంటూ అక్కడి కార్పొరేట్లపై గత కొద్ది రోజులుగా ప్రెసిడెంట్ ట్రంప్ ఒత్తిడి తెస్తున్నారు. దీంతో యాపిల్ తల పట్టుకుంటున్నది.ఇదీ సంగతి..యాపిల్ ఉత్పత్తులు ప్రస్తుతం 80 శాతం చైనాలోనే తయారవుతున్నాయి. దీనివల్ల అక్కడ దాదాపు 50 లక్షల మందికి ఉద్యోగ-ఉపాధి అవకాశాలూ లభిస్తున్నాయి. అయితే గత కొన్నేండ్లుగా చైనా పరిస్థితులు తమకు ప్రతికూలంగా మారుతున్నాయని భావిస్తున్న కంపెనీలు.. ఇతర ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి పెడుతున్నారు. ఈ క్రమంలోనే భారత్‌పై యాపిల్ దృష్టి సారించింది. అయితే గతంతో పోల్చితే ఇప్పుడు మారిన అమెరికా అవసరాలు, ప్రాధాన్యాలు, లక్ష్యాల వల్ల యాపిల్ స్వదేశానికే రావాలని ట్రంప్ పట్టుబడుతున్నారు. గురువారం ఆ సంస్థ సీఈవో టిమ్ కుక్‌తో జరిగిన సంభాషణల్లోనూ ట్రంప్ ఇదే విషయాన్ని స్పష్టం చేశారు.

## ఎఫ్‌డీలపై ఎస్బీఐ వడ్డీ రేట్ల తగ్గింపు




**న్యూఢిల్లీ-నవభూమి** ప్రభుత్వ రంగ అతిపెద్ద బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) ఫిక్స్‌డ్ డిపాజిట్లపై మరోమారు వడ్డీ రేట్లకు కోత పెట్టింది. తాజాగా వడ్డీ రేట్లను 20 బేసిస్ పాయింట్ల (0.20శాతం) మేర తగ్గించింది. శుక్రవారం నుంచే ఈ కొత్త రేట్లు అమల్లోకి వచ్చాయని తెలిపింది. అత్యధిక వడ్డీ ఇచ్చే 444 రోజుల స్పెషల్ డిపాజిట్ స్కీమ్ అమృత్ వృష్టితో పాటు అన్ని కాలావధి డిపాజిట్లపై ఈ కోత ఉంటుందని ఎస్బీఐ తెలిపింది. 444 రోజుల డిపాజిట్ స్కీమ్‌పై ఇప్పటివరకు 7.05 శాతం వడ్డీ ఇచ్చింది. తాజాగా దీన్ని 6.85 శాతానికి సవరించింది. రూ.3 కోట్ల లోపు ఎఫ్‌డీలపై 1-2 ఏండ్ల వ్యవధికి వడ్డీ రేటును 6.50శాతానికి పరిమితం చేసింది. కీలక వడ్డీరేట్లను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వరుసగా రెండు సార్లు తగ్గించిన నేపథ్యంలో రుణాలు, ఎఫ్‌డీలపై బ్యాంక్‌లు వడ్డీ రేట్లను తగ్గిస్తున్నాయి.

## టీసీఐకి రూ.114 కోట్ల లాభాలు

**గూర్‌గావ్-నవభూమి** మల్టీ మోడల్ లాజిస్టిక్ ఆపరేటర్ అయినా ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (టీసీఐ) 2025 మార్చితో ముగిసిన త్రైమాసికంలో 11.8 శాతం వృద్ధితో రూ.114 కోట్ల నికర లాభాలు సాధించినట్లు ప్రకటించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.102 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.1,079 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. గడిచిన మార్చి త్రైమాసికంలో 9.35 శాతం పెరిగి రూ.1,179 కోట్లకు చేరింది.

## అమెరికా కాన్సులేట్‌తో వై యాక్సిస్ ఫౌండేషన్ ఒప్పందం




**హైదరాబాద్-నవభూమి** భారత్‌లోని విద్యార్థులకు అమెరికాలో విద్యను మరింత చేరువ చేయడానికి వీలుగా యూఎస్ కాన్సులెట్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు వై యాక్సిస్ ఫౌండేషన్ తెలిపింది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా విద్యార్థులకు యుఎస్‌లో విద్యను విశ్వసనీయంగా మార్చడానికి వీలుగా యూఎస్ రాయబార కార్యలయంతో జట్టు కట్టినట్లు ఆ సంస్థ పేర్కొంది. వై యాక్సిస్ ఫౌండేషన్ కార్యాలయంలో జరిగిన ఈ ఒప్పందంలో అమెరికా కాన్సలేట్ జనరల్ హైదరాబాద్ జెనిఫర్ లార్సన్, వై ఆక్సిస్ ఫౌండేషన్ ట్రస్టీ జేవియర్ అగస్టిన్ పాల్గొన్నారు. యూఎస్‌లో చదువుకోవాలనుకునే వారికి అవసరమైన కచ్చితమైన పూర్తి సమాచారం తమ వద్ద లభిస్తుందని అగస్టిన్ పేర్కొన్నారు.

## టిసిఐక్యూ 4 ఎఫ్‌వై 2025 ఆర్థిక సంవత్సరానికి మంచి ఎదుగుదల



**హైదరాబాద్-నవభూమి** ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (టి సి ఐ), ఇండియా అనేది ఇంటిగ్రేట్ చేయబడిన మల్టీ మోడల్ లాజిస్టిక్స్ మరియు సరఫరా పరిష్కారాలను అందించే సంస్థ. అది ఈరోజు ఈ త్రైమాసికానికి మార్చ్ 31, 2025 తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక ఫలితాలను వెల్లడించింది. ఆదాయం: ఇదే కాల వ్యవధి లో గత సంవత్సరం ? 10,954 మిలియన్ల తో పోలిస్తే ఆదాయం యొక్క పూర్తి నివేదిక 9.3% ఎదుగుదల తో 11,972 మిలియన్ లకు చేరుకుంది.ఈ బి ఐ డి టి ఏ: సంస్థ యొక్క వడ్డీ కి ముందు ఆదాయం, టాక్సులు, తగ్గుదల మరియు యమార్టైజేషన్ (ఈ బి ఐ డి టి ఏ) ? 1,401 మిలియన్ రూపాయల వద్ద నిలిచింది మరియు అది 2024 ఆర్థిక సంవత్సరం లో 11.3% పెరుగుదల తో ? 1,259 మిలియన్ల కు చేరుకుంది.%-% టాక్స్ తరువాత లాభం(పి ఏ టి): ముందు సంవత్సరం ? 1,033 మిలియన్స్ తో పోలిస్తే పి ఏ టి 11.4% నుంచి ? 1,151 మిలియన్ రూపాయలకు పెరిగింది.

## కొత్త సిరీస్‌లో రూ.20నోట్లు.. ప్రకటించిన ఆర్‌బీఐ..!

**న్యూఢిల్లీ-నవభూమి:** త్వరలో మహాత్మా గాంధీ సిరీస్ (కొత్త) రూ.20 నోట్లను విడుదల చేయనుంది. ఈ విషయాన్ని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. కొత్త నోట్లపై ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంతకంతో రానున్నాయి. ఈ నోట్ల డిజైన్ మహాత్మా గాంధీ సిరీస్ (కొత్త) రూ.20 నోట్ల మాదిరిగానే ఉంటుంది. గతంలో సెంట్రల్ బ్యాంక్ జారీ చేసిన అన్ని రూ.20 నోట్లు చట్టబద్ధంగా చెలామణిలో ఉంటాయని ఆర్‌బీఐ ఓ నోటిఫికేషన్‌లో తెలిపింది. కొత్త గవర్నర్ సంతకంతో కొత్త నోట్లను జారీ చేయడం అనేది ఆర్బీఐ అధినాయకత్వం.

# హెరిటేజ్ ఫుడ్స్ రికార్డ్ రెవెన్యూ

**హైదరాబాద్-నవభూమి:** గడిచిన ఆర్థిక సంవత్సరం (2024-25 )లో రికార్డ్ స్థాయిలో రూ.4,134.6 కోట్ల రెవెన్యూ సాధించినట్లు హెరిటేజ్ ఫుడ్స్ తెలిపింది. ఇంతక్రితం ఏడాదితో పోల్చితే 9 శాతం పెరుగుదల చోటు చేసుకున్నట్లు పేర్కొంది. కంపెనీ నికర లాభాలు 77 శాతం పెరిగి రూ.188.30 కోట్లకు చేరినట్లు వెల్లడించింది. 10.4 శాతం వృద్ధితో రోజుకు 17.2 లక్షల లీటర్ల పాలు సమీకరించినట్లు వెల్లడించింది. పెరుగు, పన్నీర్‌లలో టాప్ 5 బ్రాండ్లలో ఒక్కటిగా నిలిచినట్లు తెలిపింది. పాల అమ్మకాలు ఏడాదికేడాదితో పోల్చితే 4.5 శాతం పెరిగి రోజుకు 11.6 లక్షల లీటర్లకు చేరినట్లు ఆ సంస్థ పేర్కొంది. సగటు లీటర్ విక్రయ ధర రూ.55.6గా ఉందని పేర్కొంది. ఇది వరకు ఎప్పుడూ లేని విధంగా రికార్డ్ వార్షిక అమ్మకాలను సాధించినట్లు హెరిటేజ్ ఫుడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బ్రహ్మణి నారా తెలిపారు. నికర లాభాలు 77 శాతం పెరిగి రూ.188.3 కోట్లకు చేరాయన్నారు.భెల్ లాభాల్లో 42 శాతం వృద్ధి విద్యుత్, ఇంజనీరింగ్ ఉత్పత్తులను తయారు చేసే ప్రభుత్వ రంగ సంస్థ భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (భెల్) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. గడిచిన ఆర్థిక సంవత్సరం (2024-25) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం 42.1 శాతం వృద్ధితో రూ.695.97 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.489.62 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.8,260.25 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. గడిచిన క్యూ4లో 29.7 శాతం పెరిగి రూ.10,715.21 కోట్లకు చేరింది.హ్యుందారు లాభాల్లో 4 శాతం తగ్గుదల ప్రముఖ కార్ల తయారీ దిగ్గజం హ్యుందారు ఇండియా నికర




లాభాల్లో తగ్గుదల చోటు చేసుకుంది. గడిచిన ఆర్థిక సంవత్సరం (2024-25) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో 4 శాతం తగ్గుదలతో రూ.1,614 కోట్ల నికర లాభాలు నమోదు చేసింది. ఇంతక్రితం ఏడాది ఇదే క్యూ4లో రూ.1,677 కోట్ల లాభాలు సాధించింది. గడిచిన క్యూ4లో కంపెనీ రెవెన్యూ 1.5 శాతం పెరిగి రూ.17,940 కోట్లుగా చోటు చేసుకుంది.

## పాడిన పాటే మళ్లీమళ్లీ.. భారత్‌పై ట్రంప్ అసత్య ప్రచారం

**న్యూఢిల్లీ-నవభూమి:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జీరో టారిఫ్‌ల విషయంలో పాడిందే పాడుతున్నారు. అమెరికా నుంచి దిగుమతి చేసుకొబోయే పలు రకాల వస్తువులపై భారత్ జీరో టారిఫ్‌లను ఆఫర్ చేసిందని మరోసారి వ్యాఖ్యానించారు. భారత్-అమెరికా దేశాల మధ్య వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు జరుగుతున్న సమయంలో ట్రంప్ నుంచి పదేపదే జీరో టారిఫ్‌ల ప్రస్తావన రావడం చర్చనీయాంశమైంది.తాజాగా ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో డొనాల్డ్ ట్రంప్ భారత్‌ను లక్ష్యంగా చేసుకొని మాట్లాడారు. ప్రపంచంలో అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో భారత్ ఒకటని ఆరోపించారు. అమెరికా నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై సుంకాలను 100 శాతం తగ్గించడానికి భారత్ ఇప్పటికే అంగీకరించిందని వ్యాఖ్యానించారు. మరోవైపు భారత్‌తో వాణిజ్య ఒప్పందానికి తొందరలేదని, తమతో ఒప్పందం కుదుర్చుకునేందుకు చాలామంది ఆసక్తి చూపుతున్నారని అన్నారు.ఇదిలావుంటే ట్రంప్ వ్యాఖ్యలపై ఇప్పటికే జైశంకర్ స్పందించారు. వాణిజ్య ఒప్పందంపై రెండు దేశాల మధ్య చర్చలు



జరుగుతున్నాయని ఆయన తెలిపారు. అవి సంక్లిష్ట చర్చలని, ప్రతి అంశంపై నిర్ణయం తీసుకునే వరకు చర్చలు కొనసాగుతూనే ఉంటాయని అన్నారు. వాణిజ్య ఒప్పందం పరస్పరం ప్రయోజనకరంగా ఉండాలని, అది జరిగేవరకు దాని గురించి ప్రకటన చేయడం తొందరపాటే అవుతుందని ట్రంప్ పేరును ప్రస్తావించకుండా సెటైర్ వేశారు. అయినా ట్రంప్ మళ్లీ జీరో టారిఫ్ ప్రస్తావన తీసుకొచ్చారు.

## భారత్ నిర్ణయంపై కోర్టు మెట్లెక్కిన తుర్కియే సంస్థ

**న్యూఢిల్లీ-నవభూమి:** ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్‌కు తుర్కియే మద్దతు తెలిపిన విషయం తెలిసిందే. మద్దతు ఇవ్వడంతోపాటు డ్రోన్లు, ఆయుధాలు సరఫరా చేసింది. దీంతో తుర్కియేపై భారత్ కఠిన చర్యలు చేపడుతున్నది. ఇందులో భాగంగా జాతీయ భద్రతా కారణాలను చూపుతూ దేశంలోని పలు విమానాశ్రయాల్లో గ్రౌండ్ హ్యాండ్లింగ్ సేవలు అందించే తుర్కియే సంస్థ సెలెబి ఏవియేషన్ సెక్యూరిటీ క్లియరెన్స్‌ను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో కేంద్రం నిర్ణయంపై సెలెబి సంస్థ కోర్టుమెట్లెక్కింది. న్యూ ఢిల్లీ చర్యను ఢిల్లీ హైకోర్టులో చట్టపరంగా సవాల్ చేసింది. కేంద్రం నిర్ణయాన్ని సవాల్ చేస్తూ.. అస్పష్టమైన జాతీయ భద్రతా సమస్యలను హేతుబద్ధంగా ఉదహరించారని తెలిపింది. భారత్ చర్య 3,791 ఉద్యోగులు, పెట్టుబడిదారుల విశ్వాసంపై ప్రభావం చూపుతుందని కంపెనీ వాదించింది. ఎలాంటి ముందస్తు హెచ్చరికలూ లేకుండా న్యూ ఢిల్లీ ఈ ఆదేశాలు జారీ చేసిందని పేర్కొంది. కేంద్రం నిర్ణయాన్ని పక్కన పెట్టాలని కోరింది.అంతకు ముందు ఈ వ్యవహారంపై స్పందించిన సెలెబి.. తమది తుర్కియేకి చెందిన సంస్థ కాదని స్పష్టం చేసింది. అంతేకాదు, ఆ దేశాధ్యక్షుడు ఎర్డోగాన్ కుటుంబంతో తమకు ఎలాంటి సంబంధం లేదని, ఆయన కుమార్తె తమకు బాస్ కాదని వివరణ ఇచ్చింది. సెలెబిసంస్థను ఎర్డోగాన్ కుమార్తె సుమేయే నియంత్రిస్తున్నా రంటూ జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని తెలిపింది. అంతేకాదు తమ మాతృ సంస్థలో సుమేయే పేరుతో ఎవరికీ వాటాలు గానీ, యాజమాన్య హక్కులు గానీ లేవని స్పష్టం చేసింది. కంపెనీ యాజమాన్యం హక్కులన్నీ సెలెబియోగ్లు కుటుంబ సభ్యులైన కెన్ సెలెబియోగ్లు, కెనన్ సెలెబియోగ్లులకు మాత్రమే పరిమితం అని వెల్లడించింది. తమ మాతృ సంస్థలో 65శాతం వాటాలు కెనడా,పశ్చిమ ఐరోపా దేశాలకు చెందిన సంస్థాగత మదుపరులవేనని కంపెనీ స్పష్టం చేసింది.ఈ మేరకు సెలెబి సంస్థ ఓ ప్రకటన విడుదల

## భారీగా తగ్గిన టీవీఎస్ ఐక్యూబ్ ధర..



**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రముఖ ద్విచక్ర వాహన సంస్థ టీవీఎస్ కీలక నిర్ణయం తీసుకున్నది. తన ఎలక్ట్రిక్ స్కూటర్ మాడల్ ఐక్యూబ్ ధరను భారీగా తగ్గించింది. బ్యాటరీ కెపాసిటీని పెంచడంతోపాటు ధరను రూ.26 వేల వరకు దించింది. ఐక్యూబ్, ఐక్యూబ్ ఎస్ మాడళ్ల ధరలను రూ.16 వేలు తగ్గించిన సంస్థ..ఐక్యూబ్ ఎస్‌టీ మాడళ్లను రూ.26 వేలకు తగ్గించింది.దీంతో ఐక్యూబ్ స్కూటర్ ప్రారంభ ధర రూ.1.31 లక్షలకు దిగిరాగా, గరిష్ఠ ధర రూ.1.59 లక్షలకు తగ్గింది. ఈ ధరలు వెంటనే అమలులోకి రానున్నట్లు పేర్కొంది. అలాగే బ్యాటరీ కెపాసిటీని 3.4 కిలోవాట్ల నుంచి 3.5 కిలోవాట్లకు పెంచిన సంస్థ..మరో మాడల్‌ను 5.1 కిలోవాట్ల నుంచి 5.3 కిలోవాట్లకు పెంచింది. సింగిల్ చార్జింగ్‌తో ఐక్యూబ్ ఎస్ మాడల్ 145 కిలోమీటర్లు, ఐక్యూబ్ ఎస్‌టీ మాడల్ 212 కిలోమీటర్లు ప్రయాణించనున్నది.

## తుర్కియే బ్రాండ్స్ అమ్మకాలను నిలిపివేసిన మింత్ర, అజియో




**న్యూదిల్లీ-నవభూమి:** ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్‌కు తుర్కియే మద్దతు తెలిపిన విషయం తెలిసిందే. మద్దతు ఇవ్వడంతోపాటు డ్రోన్లు, ఆయుధాలను కూడా సరఫరా చేసింది. దీంతో తుర్కియేపై భారత ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. ప్రస్తుతం నెట్టింట 'బాయ్‌కాట్ తుర్కియే' ట్రెండ్ అవుతోంది. ఆ దేశ వస్తువులను భారత్‌లో నిషేధించాలన్న డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో దేశీయ వ్యాపారులు తుర్కియేతో వాణిజ్య సంబంధాలను తెంచుకునే దిశగా అడుగులు వేస్తున్నారు.ఈ క్రమంలో ఇప్పటికే పలువురు వ్యాపారులు తుర్కియే యాపిల్స్, ఇతర వస్తువుల విక్రయాన్ని నిలిపివేసిన విషయం తెలిసిందే. తాజాగా ఈ జాబితాలోకి ప్రముఖ ఆన్‌లైన్ షాపింగ్ సంస్థలు మింత్ర , అజియో వచ్చి చేరాయి. తమ ప్లాట్‌ఫామ్‌ల నుంచి తుర్కియేకి చెందిన వస్త్ర బ్రాండ్లను తొలగించాయి. గత వారం నుంచి ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఫ్లిప్‌కార్ట్‌కు చెందిన ప్రముఖ ఆన్‌లైన్ ఫ్యాషన్ పోర్టల్ మింత్రా తెలిపింది. రిలయన్స్‌కు చెందిన ఆన్‌లైన్ ఫ్యాషన్ పోర్టల్ అజియో కూడా తుర్కియేకి చెందిన ప్రముఖ వస్త్ర బ్రాండ్లయిన కోటాన్, ఎల్‌సీ వైకికి, మావి వంటి వాటి అమ్మకాలను తమ సైట్‌లో నిలిపివేసింది. అంతేకాకుండా, తుర్కియేలో తమ సంస్థ కార్యకలాపాలను కూడా మూసివేసినట్లు రిలయన్స్ అధికారి ఒకరిని ఉటంకిస్తూ వరుస కథనాలు వస్తున్నాయి.

# ఏఐతో ఉద్యోగాలు పోతాయన్నది అపోహ

**హైదరాబాద్-నవభూమి** కృత్రిమ మేధ (ఏఐ)తో ఉద్యోగాలు పోతాయనేది అపోహ మాత్రమే అని ఐఐఐటీ హైదరాబాద్ ప్రొఫెసర్ రమేశ్ లోగనాథన్ స్పష్టం చేశారు. ఐటీ రంగంలో ఉద్యోగస్తులు కొత్త టెక్నాలజీకి తగ్గట్టుగా అప్డేట్ కావాలని ఆయన సూచించారు. హైదరాబాద్‌లోని మొత్తం 10 లక్షల మంది ఐటీ ఉద్యోగుల్లో 20-30 వేల మంది మాత్రమే ఏఐని ఉపయోగించి పనిచేస్తున్నారని తెలిపారు.ఇంజినీరింగ్ విద్యపై ఏఐ ఎలాంటి ప్రభావం చూపదని.. సివిల్, మెకానికల్ ఇంజినీర్లు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు అయినట్టే ఇంజినీరింగ్‌లో ఏ కోర్సు చేసినా దర్జాగా ఏఐ ఉద్యోగాలు పొందవచ్చని చెప్పారు. ప్రస్తుతం అన్ని రంగాల్లో పట్టభద్రుల అవసరం ఉన్నదని, నిర్మాణ, తయారీ రంగాల్లో సివిల్, మెకానికల్ ఇంజినీర్లు దొరకని ఆందోళనకర పరిస్థితి నెలకొన్నదని తెలిపారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సేవలు విస్తృతంగా వ్యాపిస్తున్న ప్రస్తుత తరుణంలో ఐటీ రంగంతోపాటు ఇంజినీరింగ్ విద్యపై ఏఐ ఏ మేరకు ప్రభావం చూపనుందనే అంశంపై ఆయన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.ఐటీ రంగంపై ఏఐ ప్రభావం ఎలా ఉండబోతున్నది? రమేశ్ లోగనాథన్: కృత్రిమ మేధతో ఐటీ రంగానికి తక్షణ నష్టమేమీ ఉండదు. దాని వల్ల మనకు కొత్త అవకాశాలు లభించే అవకాశం ఉంది. ఏఐ వల్ల ఉద్యోగాలు పోతాయని 2016, 2020లో సైతం వార్తలు వచ్చాయి. గత రెండేండ్ల ఆ వదంతులు ఎక్కువయ్యాయి. ప్రస్తుత పరిస్థితులు మనకు అనుకూలంగా మారేందుకు కాస్త సమయం పడుతుంది. కొన్ని విభాగాల్లో మాత్రమే అవకాశాలు తగ్గి మరికొన్నింటిలో పెరుగుతాయి. చాట్ జీపీటీ వల్ల జాబ్స్ పోతాయని గతంలో ప్రచారం జరిగినప్పటికీ ఎక్కడా అలా జరగలేదు. ప్రస్తుతం హైదరాబాద్‌లో ప్రత్యక్షంగా 10 లక్షల మంది ఐటీ ఉద్యోగులుండగా, వీరిలో 6 లక్షల మంది ఐటీ డెవలపర్లు ఉన్నారు. ఏఐ వల్ల ఉద్యోగాలు పోతాయనే చర్చ నడుస్తున్నది కదా? రమేశ్ లోగనాథన్: ఉదాహరణకు బ్యాంకింగ్ వ్యవస్థను తీసుకుంటే ఆ రంగంలో ఓ సిస్టమ్‌ను డెవలప్ చేసి దాన్ని వినియోగించేందుకు కనీసం వెయ్యి మంది ఉద్యోగులు అవసరమవుతారు. వారు చేసే పని అస్సలు మారదు. అక్కడక్కడా ఏఐ సేవలను మాత్రం వినియోగించుకుంటారు. ఓ 20-30 మంది చేసే పనులను ఏఐతో చేయిస్తారు. ఏఐ కారణంగా ఏటీఎం నుంచి డబ్బులు విత్‌డ్రా చేసే పద్ధతితోపాటు ప్రధాన బ్యాంకింగ్ వ్యవస్థలో ఎలాంటి మార్పులు ఉండవు. ఆ సిస్టమ్‌ను ఇప్పటికే 30-40 ఏండ్ల నుంచి వినియోగిస్తున్నారు. భవిష్యత్తులో ఏఐని వినియోగించి ఆన్‌లైన్ మోసాలను గుర్తించే అవకాశం ఉన్నది. అందుకోసం కొంత మంది ఏఐ నిపుణులు పనిచేస్తారు. అదనపు పనులకే ఏఐని వినియోగిస్తారు తప్పా ముందు నుంచి ఉన్న పనిలో, సిస్టమ్‌లో ఎలాంటి మార్పు ఉండదు. కొత్తగా ఏ టెక్నాలజీ వచ్చినా మనం చేసే పనుల్లో 90-95 శాతం మేరకు ఎలాంటి మార్పు ఉండదు. ఏఐ వల్ల ఐటీ రంగంలో ఉద్యోగాలు పెరగలేదు. అలా అని తగ్గనూలేదు. గత 3-4 ఏండ్ల నుంచి ఏం జరుగుతున్నదో ఈ ఏడాది కూడా అదే జరుగుతున్నది. కోడింగ్ పనుల కోసం బడా ఐటీ కంపెనీలతోపాటు స్టార్టప్‌లు సైతం ఏఐని.వినియోగిస్తుండటాన్ని ఎలా చూడొచ్చు? రమేశ్ లోగనాథన్: ఈ పరిణామం కొత్తదేమీ కాదు. గత 5-10 ఏండ్ల నుంచి పనిచేస్తున్న నిష్ణాతులైన డెవలపర్లకు మంచి రిసోర్స్‌లు ఉన్నాయి. 'స్టాక్ ఓవర్ ఫ్లో' సైట్ మనకు చాలా రోజుల నుంచి అందుబాటులో ఉన్నది. అందులోకి వెళ్లి ఫలానా సాఫ్ట్‌వేర్ తయారీకి కోడ్ కావాలి అని సెర్చ్ చేస్తే అది కోడ్‌ను మనకు చూపిస్తుంది. ముందు నాలుగైదు వేర్వేరు ప్రోగ్రామ్‌లను తీసుకుని కోడ్‌లను చూసి మనం రాయాల్సి ఉండేది. ఇప్పుడు ఏఐ కారణంగా ఆ సమయం ఆదా అవుతుంది. అయితే ముందు నుంచే మనకు శాంపిల్ కోడ్ అందుబాటులో ఉన్నది. వంద మంది డెవలపర్లు చేసే మొత్తం పనిని ఏఐతో పూర్తిచేసే టెక్నాలజీ ఇంకా రాలేదు. అయితే ఒక డెవలపర్ చేసే పనిలో ఏఐ టూల్ ఓ రిసోర్స్‌గా ఉంటుంది. ఏఐ వచ్చిన తర్వాత టెక్నాలజీ మెరుగుపడింది. 25-30 ఏండ్ల క్రితం సాఫ్ట్‌వేర్ కోడ్ మొత్తాన్ని డెవలపర్లే రాసేవారు. 15 ఏండ్ల క్రితం కోడ్‌ను రాసేటప్పుడు ఎంఎస్ వర్డ్‌లో సెంటెన్స్ కరెక్షన్ ఆప్షన్ వచ్చినట్టే కోడ్ కరెక్షన్ ఆప్షన్ వచ్చింది. 10 ఏండ్ల క్రితంతో పోలిస్తే ఇప్పుడు కోడింగ్ మరింత సులభమైంది. ప్రస్తుతం కోడ్‌ను రాయడంలో ఏఐ సహాయపడుతున్నది. ఇప్పటివరకు ఉన్న టెక్నాలజీతో పోలిస్తే ఏఐ మెరుగైనదే అయినప్పటికీ దాన్ని మనం సాధనంలానే వినియోగించు కోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఇంజినీరింగ్‌లో ఏ కోర్సులు చేస్తే బాగుంటుంది? రమేశ్ లోగనాథన్: కాలేజీల్లో నాలుగు రకాల ఏఐ కోర్సులు అందుబాటులో ఉన్నా యి. వాటిలో 90-95 శాతం కోర్సులు ఒకేలా ఉంటాయి. సర్టిఫికెట్‌లో డిగ్రీ మాత్రమే వేరుగా ఉంటుంది. వారంతా చదివేది కంప్యూటర్ సైన్సే. ఏ కోర్సు చేసినా ఇబ్బందేమీ ఉండదు. ప్రస్తుతం మనకు ఏఐపై మంచి పట్టున్న లెక్చరర్లు అందుబాటులో లేరు. దీంతో కంప్యూటర్ సైన్స్ పాఠ్యప్రణాళికలో 5 శాతం మార్పు చేసి ఏఐ విద్యను బోధిస్తున్నారు. భవిష్యత్తులో ఐటీ ఇంజినీర్ల అవసరం చాలా తగ్గుతుందని నిపుణులు చెప్తుండటంపై మీ స్పందన ఏమిటి? రమేశ్ లోగనాథన్: ఏఐ కారణంగా ఓ ఐదేండ్లలో ఇంజినీర్ల అవసరం తగ్గుతుందనుకుంటే ఈ ఏడాది ఇంజినీరింగ్ చదివే వాళ్ల సంఖ్య తగ్గాలి కదా? అలా జరగలేదంటే దాని ప్రభావం లేదనే అర్థం. భవిష్యత్తులో ఇంజినీర్ల అవసరం తగ్గుతుందని కొందరు వాదిస్తున్నప్పటికీ అందుకు సరైన ఆధారాలేమీ లేవు. నిపుణులు అభిప్రాయపడినట్టు టెక్నాలజీ ఆ రేంజ్‌లో ఏమీ లేదు. గతంలో చాట్ జీపీటీ గురించి ఇలాంటి వాదనలు తెరపైకి వచ్చాయి. మనం చేసే రిసెర్చ్‌లో మాత్రమే ఇలాంటి టూల్స్ ఉపయోగపడతాయి. గతంలో మనం గూగుల్‌లో సమాచారాన్ని తెలుసుకునే వాళ్లం. ఇప్పుడు చాట్ జీపీటీ లాంటి వాటితో సమయం ఆదా అవుతుందేమో కానీ మనం చేయాల్సిన పని ఏమాత్రం తగ్గదు. కొన్ని విభాగాల్లో ఈ టూల్స్ ఉపయోగపడతాయే తప్ప మొత్తం పనిని అవే చేయలేవు. ఏఐ విస్తృతంగా వ్యాపిస్తున్న ప్రస్తుత తరుణంలో మన విద్యార్థులను ఎలా సన్నద్ధం చేయాలి? రమేశ్ లోగనాథన్: ప్రస్తుతం నిర్మాణ, తయారీ రంగాల్లోని కంపెనీలకు సివిల్, మెకానికల్ ఇంజినీర్లు



దొరకని పరిస్థితి నెలకొన్నది. అక్కడ పనిచేసే ఇంజినీర్లు తమ ఉద్యోగాలను వదిలేసి సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తున్నారు. దీంతో అన్ని విభాగాల్లో మనకు పట్టభద్రులు చాలా అవసరం. సివిల్ ఇంజినీర్లకు రూ.30-40 వేల ప్రారంభ వేతనం ఉన్నప్పటికీ తమ పిల్లలు సాఫ్ట్‌వేర్ ఉద్యోగమే చేయాలనే దృక్పథం చాలా మంది తల్లిదండ్రుల్లో ఉన్నది. ప్రస్తుతం మన దేశంలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లకు ఇస్తున్న సగటు ప్యాకేజీ రూ.3 లక్షలే. అంటే.. వారి నెలవారీ జీతం రూ.25 వేలు మాత్రమే. సివిల్ కంపెనీలు ఇంతకు మించి వేతనాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాయి.

సివిల్, మెకానికల్ ఇంజినీర్లు సాఫ్ట్‌వేర్‌లో రాణిస్తున్నారు. అదేవిధంగా ఇంజినీరింగ్‌లో కంప్యూటర్ సైన్స్ చేసినవారు దర్జాగా 'ఏఐ'లో జాబ్‌లు చేయొచ్చు. ఆ ఉద్యోగాలు చేయడానికి కేవలం ఏఐ స్పెసిఫిక్ ఇంజినీరింగ్ డిగ్రీ మాత్రమే ఉండాల్సిన అవసరం లేదు. ఇంజినీరింగ్‌లో ఏ కోర్సు చేసినా ఏఐలో ఉద్యోగాలు పొందవచ్చు. ఇంజినీరింగ్ విద్యార్థులు స్కూల్‌కు వెళ్లి చదివినట్టు చదువుతున్నారు. ఇంజినీరింగ్ విద్య అంటే భవనాలు నిర్మించడం, యంత్రాలు, సాఫ్ట్‌వేర్లు తయారు చేయడమే. కానీ, క్షేత్ర స్థాయిలో పరిస్థితి అలా లేదు.

ఇంజినీరింగ్ విద్యార్థులు ఏఐ నేర్చుకుంటున్నారా లేదా అనేది సమస్యే కాదు. వారిని స్టార్టప్‌ల వైపు మళ్లించి నిష్ణాతులుగా మార్చాల్సిన అవసరం ఉన్నది. ముఖ్యమైన కోడింగ్‌లకు మున్ముందు మనుషుల అవసరం ఉండదన్న అంచనాలు ఉన్నాయి కదా? రమేశ్ లోగనాథన్: గత ఏడాదిన్నరగా ఏఐ టూల్స్ అందుబాటులో ఉన్నాయి. ఏఐతో తమకు ఉపయోగం ఉందని చెప్తున్న వారిలో ఇప్పటివరకు కనీసం ఒక్కరిని కూడా ఉద్యోగం నుంచి తొలగించిన దాఖలాలు లేవు. టూల్స్ ఆధారంగా కోడ్‌ను రాసే విధానం గత 25 ఏండ్ల నుంచి ఉన్నది. అది ఏటేటా మెరుగుపడుతూనే ఉంటుంది. ఉద్యోగులు పదేండ్ల క్రితం పనిచేసినట్టు ఇప్పుడు పనిచేస్తామంటే కుదరదు. ముఖ్యంగా ఐటీ ఉద్యోగులు ఎప్పటికప్పుడు అప్డేట్ కావాల్సి ఉంటుంది. లేకుంటే వారికి భవిష్యత్తు ఉండదు. ఏఐ టెక్నాలజీ వల్ల ఎవరికీ ఉద్యోగాలు పోయే అవకాశం లేదు. అప్డేట్ అవ్వనివారికి మాత్రం ఉద్యోగాలు పోతాయనడంలో సందేహం లేదు.



# భారత్-పాకిస్థాన్ దేశాలు మళ్లీ శాంతి చర్చలు జరుపాలి : రష్యా

**మాస్కో-నవభూమి:** భారత్-పాకిస్థాన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలపై ఆ రెండు దేశాలు పరస్పర చర్చలు జరుపాలని ఇప్పటికే అమెరికా , చైనా భారత్‌కు సూచించాయి. తాజాగా రష్యా కూడా ఆ జాబితాలో చేరింది. 'ఇరుదేశాల మధ్య ఉన్న సమస్యలపై భారత్, పాకిస్థాన్ ప్రత్యక్ష శాంతి ఒప్పంద చర్చలు జరపాలని ఆశిస్తున్నాం. ఈ విషయంలో ఇరుదేశాలు పరస్పర విశ్వాసంతో ముందుకు వెళ్లాలని కోరుకుంటున్నాం' అని రష్యన్ ఫెడరేషన్ విదేశాంగ శాఖ ప్రతినిధి మరియా జఖరోవా పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం భారత్-పాకిస్థాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం



కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో అమెరికా స్పందిస్తూ.. భారత్, పాక్‌ల మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని స్వాగతించింది. రెండు దేశాల మధ్య సంఘర్షణ నివారణకు తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ప్రకటించింది. రెండు దేశాలు శాంతి మార్గాన్ని ఎంచుకోవడాన్ని అభినందిస్తున్నామని వ్యాఖ్యానించింది. భారత్- పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు చెలరేగినప్పుడు తమ మద్దతు పాక్‌కే అని తెగేసి చెప్పిన చైనా.. ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణను మాత్రం సమర్థిస్తున్నట్లు పేర్కొంది. చర్చలు, సంప్రదింపుల ద్వారా ఇరు దేశాల మధ్య ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించింది. ఇదిలావుంటే భారత్‌తో చర్చలకు పాక్ సంసిద్ధత వ్యక్తం చేసింది. అయితే కశ్మీర్ అంశం కూడా చర్చల్లో చేర్చాలనేది తమ షరతు అని పేర్కొంది.

## చైనాలో పాక్ విదేశాంగ మంత్రి పర్యటన, ఆపరేషన్ సింధూర్ తర్వాత ఇదే మొదటిసారి



**ఇస్లామాబాద్-నవభూమి:** పాకిస్తాన్ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి ఇషాక్ డార్ సోమవారంనాడు చైనాలో పర్యటించనున్నారు. తన పర్యటనలో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. మంగళవారంనాడు చైనాకు రానున్న ఆఫ్ఘనిస్థాన్ తాత్కాలిక విదేశాంగ శాఖ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాఖిని కూడా ఇషాక్ దార్ కలుసుకుంటారు. జియా న్యూస్ సమాచారం ప్రకారం, మూడు దేశాల నేతలు (విదేశాంగ మంత్రులు) త్రైపాక్షిక సమావేశం జరుపుతారు. ప్రాంతీయ వాణిజ్యం, భద్రతా సహకారం పెంపు, పాకిస్తాన్-ఇండియా మధ్య దాడుల అనంతరం దక్షిణ ఆసియాలో నెలకొన్న పరిస్థితులపై ప్రధానంగా మూడు దేశాల విదేశాంగ శాఖ మంత్రులు చర్చిస్తారని తెలుస్తోంది. 'ఆపరేషన్ సింధూర్' పేరుతో పాక్, పీఓకేలోని కీలక ఉగ్రస్థావరాలపై భారత్ మెరుపుదాడి చేసి 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టిన అనంతరం పాక్ విదేశాంగ మంత్రి చైనాలో పర్యటించనుండటం ఇదే మొదటిసారి. పహల్గాంలో ఏప్రిల్ 22న 26 మంది టూరిస్టులను ఉగ్రవాదులు అత్యంత కిరాతకంగా కాల్చి చంపడంతో 'ఆపరేషన్ సిందూర్' పేరుతో మే 7న పాక్, పీఓకేలోని 9 ఉగ్ర స్థావరాలపై భారత బలగాలు మెరుపుదాడులు చేశాయి. దీంతో మే 8,9,10 తేదీల్లో పాకిస్థాన్ భారత సైనిక స్థావరాలపై దాడులకు ప్రయత్నించింది. అయితే భారత బలగాలు ఆకాష్ క్షిపణులు వంటి ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్‌తో వాటిని దీటుగా తిప్పికొట్టాయి. తీవ్ర ప్రతిఘటనతో బెంబేలెత్తిన పాక్ మే 10న సంధి కోరుతూ కాల్పుల విరమణ ప్రతిపాదన ముందుకు తేవడంతో భారత్ అందుకు అంగీకరించింది.

## విద్యార్థితో అసభ్య ప్రవర్తన.. అలాంటి ఫొటోలు పంపి..



**మాస్కో-నవభూమి:** ఈ ప్రపంచంలో అత్యంత ప్రమాదకరమైనవి ఏవైనా ఉన్నాయి అంటే.. అవి కచ్చితంగా మనిషి చేసే చెడు ఆలోచనలే. చెడు ఆలోచనల్ని కంట్రోల్ చేసుకోకపోతే అవి మన జీవితాన్నే నాశనం చేస్తాయి. ఇందుకు రష్యాకు చెందిన ఓ ఉపాధ్యాయురాలి జీవితమే ప్రత్యక్ష ఉదాహరణ. ఆమె తను ఉన్నతమైన స్థితిలో ఉన్నానని మర్చిపోయింది. విద్యాబుద్ధులు నేర్పించి సక్రమమార్గంలో పెట్టాల్సిన విద్యార్థితో తప్పుగా ప్రవర్తించింది. బాలుడితో తన కోర్కెలు తీర్చుకోవడానికి ప్రయత్నించింది. చివరకు విషయం బయటపడి భారీ మూల్యం చెల్లించుకుంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే.. రష్యాకు చెందిన 27 ఏళ్ల ఆనా ప్లాస్యుక్ ఓ స్కూల్లో టీచర్‌గా పని చేస్తోంది. ఆమెకు పెళ్లై భర్త ఉన్నా కూడా స్కూల్లోని 11 ఏళ్ల బాలుడిపై కన్నేసింది. పిల్లాడిని భయపెట్టి ముద్దులు పెట్టుకునేది. అతడిని కూడా అసభ్యంగా తాకేది. కొన్ని సార్లు అతడి ఫోన్‌కు తన పర్సనల్ ఫొటోలు పంపేది. బాలుడ్ని కూడా ఫొటోలు పంపమని అడిగేది. ఇద్దరి మధ్యా అసభ్యకరమైన చాటింగ్ నడిచింది. ఓ రోజు ఈ మెసెజ్లు, ఫొటోలను బాలుడి తల్లి చూసి షాక్ అయింది. ఆ టీచర్ గురించి ప్రిన్సిపల్‌కు ఫిర్యాదు చేసింది. ఆ తర్వాత ఈ విషయం పోలీసుల వరకు వెళ్లింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఆనాను అదుపులోకి తీసుకుని విచారించారు. ఆ పిల్లాడు తనను తరచుగా పొగుడుతూ ఉండేవాడని, తన గురించి ఎక్కువ శ్రద్ధ చూపించే వాడని ఆనా పోలీసులకు తెలిపింది. అయితే, ఆనా బాలుడితో తప్పుగా ప్రవర్తించిందని తేలటంతో పోలీసులు ఆమెను అరెస్ట్ చేశారు. తాజాగా కోర్టు ఆనా కేసుపై తుది తీర్పును ఇచ్చింది. ఆనాకు 9 సంవత్సరాల జైలు శిక్ష విధించింది. 10 సంవత్సరాల పాటు ఆనా చదువు చెప్పడానికి వీలు లేదని కోర్టు ఆదేశించింది.

## జన్యువును మార్చి.. మృత్యువును ఏమార్చి

**వాషింగ్టన్-నవభూమి** అమెరికాలోని పెన్సిల్వేనియాకు చెందిన చిన్నారి కేజే మల్డూన్. పుట్టుకతోనే ఏదో అనారోగ్యం. పరీక్షలు చేసిన వైద్యులు 'సీపీఎస్ 1'గా పిలిచే అరుదైన జన్యులోపంగా గుర్తించారు. సగటున ప్రతి 13 లక్షల మందిలో ఒకరికి మాత్రమే వచ్చే సమస్య. ఇలా పుట్టిన చిన్నారుల్లో చాలా మంది కొన్ని నెలల్లోనే చనిపోతారు. ఒకవేళ బతికినా మానసిక, శారీరక ఎదుగుదల సరిగా ఉండక.. జీవచ్ఛవంలా బతకాల్సిందే. లక్షల మందిలో ఒకరికి వచ్చే సమస్య కాబట్టి.. దీనిపై పెద్ద స్థాయిలో పరిశోధనలు, ఔషధాల తయారీ వంటివేవీ లేవు. కానీ.. అమెరికా వైద్య నిపుణులు అత్యంత అరుదైన జన్యు సమస్యకు.. అంతే వినూత్నమైన 'జన్యు సవరణ (జీన్ ఎడిటింగ్)' చికిత్స చేసి కేజే ప్రాణాలు నిలబెట్టారు. జన్యుమార్పిడి చికిత్సల్లో ఉపయోగించే క్రిస్పర్ విధానం సాయంతో.. ఆ చిన్నారిలోని జన్యువులోని రసాయనాల అమరికలో ఉన్న లోపాన్ని సవరించారు. ఇలా 'ఓ వ్యక్తిలోని జన్యులోపాన్ని వారికే ప్రత్యేకించిన (పర్సనలైజ్డ్/ కస్టమైజ్డ్ జీన్ ఎడిటింగ్ థెరపీ) చికిత్స'తో నయం చేయడం ప్రపంచంలో ఇదే మొదటిసారి. కేజే పుట్టిన రెండు వారాలకే అతడి కాలేయ కణాల్లోని ఓ జన్యువులో లోపాన్ని వైద్యులు గుర్తించారు. జీవక్రియల్లో భాగంగా మన శరీరంలో ఉత్పత్తయ్యే అమ్మోనియా, ఇతర విష పదార్థాలను నిర్వీర్యం చేసే ఎంజైమ్‌ను కాలేయం ఉత్పత్తి చేయడానికి ఆ జన్యువే కీలకం. దానిలో లోపం వల్ల ఆ ఎంజైమ్ సరిగా ఉత్పత్తిగాక.. శరీరంలో విష పదార్థాలు పేరుకుపోయి.. మెదడు దెబ్బతింటుంది. కోమాలోకి వెళ్లిపోయి, చనిపోయే ప్రమాదం ఉంటుంది. దీనిపై ఫిలడెల్ఫియా పిల్లల ఆస్పత్రి నిపుణురాలు రెబెక్కా ఆర్లెన్స్ నిక్లాస్, పెన్సిల్వేనియా యూనివర్సిటీ వైద్య నిపుణుడు, భారత సంతతికి చెందిన కిరణ్ ముసునూరు బృందం ఫోకస్ చేసింది. వినూత్నమైన ప్రయోగాత్మక చికిత్స చేసేందుకు కేజే తల్లిదండ్రులు నికోల్, కైల్‌లను ఒప్పించింది. కణాల్లోని జన్యువులను కత్తిరించి.. ఏదైనా భాగాన్ని తొలగించడానికి, అవసరమైతే అతికించడానికి వీలయ్యే 'క్రిస్పర్ కాస్9' విధానాన్ని వినియోగించింది. కేజే కాలేయ కణాలను సేకరించి పరిశోధన చేసింది.

### భారత్ ఆందోళన పర్యవసానం.. పాక్‌కు రుణాలపై

# ఐఎంఎఫ్ కొత్తగా 11 షరతులు



**ఇస్లామాబాద్-నవభూమి** ఆపరేషన్ సిందూర్ వేళ పాకిస్తాన్‌కు బెయిల్ ఔట్ ప్యాకేజీ ఇవ్వడంపై అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థకు భారత్ నుంచి ఇటీవల తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఉగ్రవాదాన్ని పెంచి పోషించడానికి పాక్ నిధులు మళ్లిస్తోందంటూ ఆరోపణలు గుప్పించింది. ఎట్టకేలకు భారత్ ఆందోళనను పరిగణనలోకి తీసుకున్న ఐఎంఎఫ్ తాజాగా పాక్‌పై 11 షరతులు విధించింది. ఇకపై రుణాన్ని విడుదల చేయాలంటే ఈ షరతులకు లోబడి వ్యవహరించాల్సిందేనని స్పష్టం చేసింది. వీటిలో రూ.17.6 ట్రిలియన్ల పాక్ బడ్జెట్‌కు పార్లమెంటు ఆమోదం పొందటం, విద్యుత్ బిల్లులపై రుణ సేవల సర్‌చార్జి పెంపు, మూడేళ్లకు మించి ఉపయోగించిన కార్ల దిగుమతిపై ఉన్న ఆంక్షలను తొలగించడం వంటివి ఉన్నాయి. తాజాగా విధించిన షరతులతో కలిపి పాక్ రుణాలపై ఐఎంఎఫ్ విధించిన షరతుల సంఖ్య 50కి చేరినట్టు ఐఎంఎంఫ్ శనివారంనాడు విడుదల చేసిన స్టాఫ్ లెవెల్ రిపోర్ట్‌లో పేర్కొంది. పాకిస్తాన్, ఇండియా మధ్య గత రెండు వారాలుగా నెలకొన్న ఉద్రిక్తతలను ఐఎంఎఫ్ తన నివేదికలో ప్రస్తావించింది. అయితే ఇంతవరకూ మార్కెట్ ప్రతిస్పందన నియంత్రణలోనే ఉందని, మార్కెట్ లాభాల్లో ఉందని తెలిపింది. "వచ్చే ఆర్థిక బడ్జెట్లో రక్షణ బడ్జెట్ రూ.2.414 ట్రిలియన్లగా ఉంది. గత ఏడాది బడ్జెట్‌తో పోలిస్తే అది రూ.251 బిలియన్లుగా, 12 శాతం పెంపుతో ఉంది. ఫెడరల్ బడ్జెట్ రూ.17.6 ట్రిలియన్‌గా ఉంది. ఇందులో రూ.1.07 ట్రిలియన్లు అభివృద్ధి కోసం కేటాయించనున్నారు" అని పేర్కొంది. షరతులు..నాలుగు ప్రావిన్సులు కొత్త వ్యవసాయ ఆదాయపు పన్ను చట్టాలని అమలు చేయాలని, పన్ను రిటర్నింగ్ ప్రాసెసింగ్, పన్ను చెల్లింపుదారుల గుర్తింపు, నమోదు, కమ్యూనికేషన్ క్యాంపెయిన్, సమ్మతిని మెరుగుపరచే వ్యూహాల కోసం కార్యాచరణ వ్యవస్థను ఏర్పాటు చేయడం వంటివి ఐఎంఎఫ్ షరతుల్లో ఉన్నాయి. ఇందుకోసం ప్రావిన్స్‌లకు ఈ ఏడాది జూన్ వరకూ గడువు విధించింది. "ఐఎంఎఫ్ సూచించిన గవర్నెన్స్ గయోగ్రొస్టిక్ అసెస్‌మెంట్ ఆధారంగా ప్రభుత్వ బలోపాతానికి చేపట్టే కార్యాచరణ పథకాన్ని ప్రభుత్వం రూపొందించాలి. 2027 తర్వాత ఆర్థిక రంగ వ్యూహాన్ని వివరించే ప్రణాళికను సైతం సిద్ధం చేయాలి.

ఇంధన రంగంలో నాలుగు కొత్త షరతులు అమలు చేయాలి. జూలై 1 నాటికి వార్షిక విద్యుత్ సుంకాల పునర్వవస్థీకరణ నోటిఫికేషన్లు జారీ చేయాలి. అలాగే 2035 కల్లా ప్రత్యేక సాంకేతిక జోన్లు, ఇతర పారిశ్రామిక ప్రాంతాలకు సంబంధించిన అన్ని ప్రోత్సాహకాలు తొలగించేందుకు ప్రభుత్వం ఒక ప్రణాళికలను ఈ ఏడాది చివరిలోగా సిద్ధం చేయాలి" అని ఐఎంఎఫ్ స్పష్టం చేసింది.

### అమెరికాలో సుడిగాలి తుఫాను..

# ఇప్పటివరకు 27 మంది మృతి



**విస్కాన్సిన్-నవభూమి:** అగ్రరాజ్యం అమెరికాను మరో తుఫాను చుట్టుముట్టింది. ఈ క్రమంలో అమెరికాలోని మిడ్‌వెస్ట్ ప్రాంతంలో వచ్చిన తుఫాను కారణంగా ఇప్పటివరకు 27 మంది మరణించారు. వీరిలో ఆగ్నేయ కెంటుకీలో వచ్చిన సుడిగాలిలో తొమ్మిది మంది మరణించారు. శుక్రవారం రాత్రి లారెల్ ప్రాంతంలో సంభవించిన సుడిగాలి కారణంగా అనేక మంది తీవ్రంగా గాయపడినట్లు కెంటుకీ అధికారులు తెలిపారు. ప్రాణాలతో బయటపడిన వారి కోసం బాధిత ప్రాంతంలో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని లారెల్ కౌంటీ షెరీఫ్ జాన్ రూట్ కార్యాలయం సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఒక ప్రకటనలో తెలిపింది. చిక్కుకున్న వారి కోసం గాలింపు మరోవైపు మిస్సోరిలో దాదాపు ఏడుగురు మరణించారు. ఈ క్రమంలోనే అధికారులు ఇంటింటికీ వెళ్లి చిక్కుకున్న వారి కోసం వెతుకుతున్నారు. మిస్సోరి ప్రాంతాన్ని అనేక తుఫానులు తాకగా, వాటిలో ఒక సుడిగాలి కూడా ఉంది. ఇవి విస్కాన్సిన్‌లో కూడా సంభవించాయి. దీంతో గ్రేట్ లేక్స్ ప్రాంతంలో మిలియన్ల మంది వినియోగదారులకు విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. తుఫాను ధాటికి అనేక భవనాలు దెబ్బతిన్నాయి. చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి. స్థానిక ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. పలు ప్రాంతాల్లో కర్ఫ్యూ ఈ క్రమంలో 5,000 కంటే ఎక్కువ ఇళ్లు ప్రభావితమయ్యాయని సెయింట్ లూయిస్ మేయర్ కారా స్పెన్సర్ తెలిపారు. ఈ తుఫానులు తీవ్రమైన వాతావరణ వ్యవస్థలో భాగంగా విస్కాన్సిన్‌లో మళ్లీ సుడిగాలుల రూపంలో సంభవించాయి. ఈ నేపథ్యంలో వరదలు ఎక్కువగా ప్రభావితమైన ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించారు. ఈ క్రమంలో మిస్సోరి, ఆగ్నేయ కెంటుకీతో సహా ఏడు రాష్ట్రాల్లో ఇది అత్యధిక ప్రభావాన్ని చూపింది.

తుఫాను సమయంలో గంటకు 160 కి.మీ వేగంతో గాలులు వీచాయి. అనేక ఇళ్ల పైకప్పులు గాలిలో ఎగిరిపోయాయి. దీంతో ఆయా ప్రాంతాలు శిథిలాల నిలయంగా మారాయి. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. వేలాది మందిని సహాయ శిబిరాలకు తరలించారు. ఈ క్రమంలో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అక్కడి అధికారులు చెబుతున్నారు.

### 200 మంది సైనికులను

# కిరాతకంగా చంపిన అల్‌ఖైదా టెర్రరిస్టులు



**బుర్కినా-నవభూమి** ఆఫ్రికన్ దేశమైన బుర్కినా ఫాసోలో అల్-ఖైదాతో సంబంధం ఉన్న ఉగ్రవాద సంస్థ సైన్యంపై దాడికి తెగబడింది. ఏకంగా 200 మంది సైనికులను పొట్టనపెట్టుకుంది. బుర్కినా ఫాసో చరిత్రలోనే ఇది అతిపెద్ద ఉగ్రదాడి. దాడి అనంతరం అల్‌ఖైదా అనుబంధ సంస్థ %జీఎన్×వీ% ఇది చేసింది మేమే అని ప్రకటించుకుంది. జిబో నగరంలోని ఒక సైనిక స్థానిక స్థావరం, పోలీస్ స్టేషన్, మార్కెట్‌ను లక్ష్యంగా చేసుకుని అనూహ్య దాడికి పాల్పడ్డాయి ఉగ్రమూకలు. ఈ దుర్ఘటనలో సైనికులతో పాటు పదుల సంఖ్యలో పౌరులు కూడా ప్రాణాలు కోల్పోయినట్లు స్థానికులు చెబుతున్నారు. 200 మంది సైనికులు మృతి ఈ వారం బుర్కినా ఫాసోలోని సైనిక స్థావరంపై జరిగిన దాడిలో 200 మంది సైనికులు మరణించారు. అల్-ఖైదాతో సంబంధం ఉన్న సంస్థ ఈ దాడికి బాధ్యత వహించినట్లు సాయుధ గ్రూపుల ఆన్‌లైన్ కార్యకలాపాలను పర్యవేక్షించే ఒక %చీ+ూ% తెలిపింది. జిబోలోని ఒక పోలీస్ స్టేషన్, మార్కెట్‌ను లక్ష్యంగా చేసుకుని ఆదివారం (మే 18, 2025) తెల్లవారుజామున దాడికి పాల్పడింది. అధికారికంగా ప్రాణనష్టం గురించిన వివరాలు వెల్లడికానప్పటికీ, జిబో నివాసితులు కూడా ఈ దాడుల్లో డజన్ల కొద్దీ మరణించినట్లు తెలుస్తోంది. బుర్కినా ఫాసో పొరుగునే ఉన్న మాలి, నైజర్ వంటి దేశాలు కూడా చాలా కాలంగా ఉగ్రవాద దాడులకు గురవుతున్నాయి. ఈ ప్రాంతాలు మొత్తం అల్-ఖైదా మద్దతుగల ఉగ్రవాదులకు నిలయంగా మారాయి. ప్రజలను తరిమేస్తున్న టెర్రరిస్టులు బుర్కినా ఫాసోలోని అధిపతి ఉస్మాన్ డికో జిబో నివాసితులను ఇళ్లు ఖాళీ చేయమని ఆదేశిస్తున్న ఓ వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఉగ్రసంస్థ వరస దాడులకు పాల్పడుతూ భూభాగాలను ఆక్రమించుకుంటూ వెళ్తోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుమారు 2 లక్షల మంది జనాభా ఉన్న జిబో నగరంలోని కీలక సైనిక తనిఖీ కేంద్రం తాజా దాడిలో పూర్తిగా ధ్వంసమైంది. సాయుధ దళాల మందుగుండు సామాగ్రిని కూడా ఉగ్రమూకలు నాశనం చేశాయి. బుర్కినా ఫాసోలో జరిగిన అత్యంత ఘోరమైన దాడుల్లో ఇదీ ఒకటని బుర్కినా ఫాసో సైనిక నాయకుడు ఇబ్రహీం ట్రోరే వెల్లడించారు. జమాత్ నుస్రత్ ఉల్-ఇస్లాం వా అల్-ముస్లిమీన్ మృతి చెందిన సైనికుల సంఖ్యను ఎక్కువ చేసి చెబుతోందని బుర్కినా ఫాసో సైనిక వర్గాలు వాదిస్తున్నాయి. అమెరికాకు చెందిన ఇంటెలిజెన్స్ గ్రూప్ ఒక అధికారిక ప్రకటనలో ఈ విషయాన్ని తెలిపింది. ఆఫ్రికాలోని సాయుధ గ్రూపుల ఆన్‌లైన్ కార్యకలాపాలను ఈ బృందం పర్యవేక్షిస్తుంది. "గత నెలలో బుర్కినా ఫాసోలో కార్యకలాపాలు పెరిగిన నేపథ్యంలో ఈ ఆపరేషన్ జరుగుతోంది. దీని ఫలితంగా పెద్ద సంఖ్యలో ప్రాణనష్టం సంభవించింది" అని తెలిపింది.

## తుర్కియే అధ్యక్షుడి ఆధిపత్య ప్రదర్శన.. వేలు పట్టుకుని వదలకుండా

**మాస్కో-నవభూమి** దేశాధినేతలు తమ ఆధిపత్యం ప్రదర్శించేందుకు రకరకాల ట్రిక్స్ వాడుతుంటారు. అవతలి వారిపై పైచేయి సాధించినట్టు బాడీ లాంగ్వేజ్ ద్వారా పలు పరోక్ష సంకేతాలు ఇస్తుంటారు. ముఖ్యంగా శిఖరాగ్ర సమావేశాల్లో అప్పుడప్పుడూ ఇలాంటి దృశ్యాలు కనిపించాయి. ఇక తాజా ఫ్రాన్స్, తుర్కియే అధ్యక్షుల భేటీలో ఇదే దృశ్యం కనిపించిందంటూ జనాలు నెట్టింట తెగ చర్చించుకుంటున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో కూడా ప్రస్తుతం తెగ వైరల్ అవుతోంది. తిరానాలో జరుగుతున్న ఐరోపా పొలిటికల్ కమ్యూనిటీ సమ్మిట్‌లో ఈ ఆసక్తికర సన్నివేశం కనిపించింది. రష్యా ఉక్రెయిన్ యుద్ధం విషయంలో ఐరోపా దేశాలు ఓవైపు, తుర్కియే మరోవైపు అన్నట్టు ప్రస్తుత పరిస్థితి ఉంది. ఈ విషయం తాజా సమావేశంలో కూడా స్పష్టంగా కనిపించింది. రష్యా తీరును ఖండిస్తున్న ఐరోపా దేశాల్లో ఫ్రాన్స్ ముందు వరుసలో ఉంది. పుతిన్ తీరును ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమాన్యుయెల్ మాక్రాన్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అయితే, తుర్కియే మాత్రం రష్యా విషయంలో మౌనంగా ఉంటోంది. పుతిన్‌పై విమర్శలు ఎక్కుపెట్టట్లేదు. ఈ నేపథ్యంలో తుర్కియే అధ్యక్షుడు ఎర్డొగాన్, ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ సమ్మిట్‌లో తారసపడ్డప్పుడు ఆసక్తికర సన్నివేశం కనిపించింది.



## లష్కరే టాప్ కమాండర్ హతం.. ఇండియాలో పలు ఉగ్రదాడుల్లో అతని ప్రమేయం..



**ఇస్లామాబాద్-నవభూమి:** పాక్ కేంద్రస్థానంగా పనిచేసే లష్కరే తొయిబా ఉగ్రవాద సంస్థకు చెందిన టాప్ కమాండర్ అబు సైఫుల్లా ఆదివారం నాడు హతమయ్యాడు. పాకిస్థాన్‌లోని సింధ్ ప్రావిన్స్‌లో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు అతన్ని కాల్చి చంపినట్టు భద్రతా వర్గాలు తెలిపాయి. సైఫుల్లాకు వినోద్ కుమార్, మొహమ్మద్ సలీమ్, ఖలీద్, వనియాల్, వాజిద్, సలీమ్ భాయ్ అనే మారుపేర్లు కూడా ఉన్నాయి. లష్కరే ఆపరేషన్లు, రిక్రూట్‌మెంట్ల నిర్వహణ, నిధుల సమీకరణ, సరిహద్దు చొరబాట్లలో సైఫుల్ కీలకంగా వ్యవహించే వాడు. భారత్‌లో జరిగిన పలు కీలక ఉగ్రదాడుల్లోనూ సైఫుల్లా కీలకంగా వ్యహరించాడు. ఉత్తర్ ప్రదేశ్‌లోని రాంపూర్‌లో సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్)పై 2001లో జరిగిన దాడికి సైఫుల్లా వ్యూహరచన చేశాడు. 2008లో నాగపూర్‌లోని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయంపై దాడి ఘటనకూ ప్లాన్ చేసినది ఇతనే. 2005లో బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ (ఐఐఎస్‌సీ) వద్ద జరిగిన బాంబు పేలుడుతోనూ సైఫుల్లాకు సంబంధం ఉంది. కాగా, నేపాల్‌లో లష్కరే కీలక మాడ్యూల్‌గా సైఫుల్లా వ్యవహరించే వాడు. పోరస్ ఇండో-నేపాల్ సరిహద్దు గుండా టెర్రరిస్టులను భారత భూభాగంలోకి పంపేందుకు మార్గం సుగమం చేసేవాడు. లష్కరే తొయిబా, దాని పొలిటికల్ ఫ్రండ్ జమాత్ ఉద్ దవా (జేయూడీ)కి ఫండ్‌రైజర్‌గా వ్యవహరించేవాడు. పాక్‌లోని సింధ్ ప్రావిన్స్ బదిన్ జిల్లా మాట్లి తాలూకాలో ఆదివారం నాడు గుర్తుతెలియని వ్యక్తుల చేతుల్లో సైఫుల్లా హతమవడంతో లష్కరేకి గట్టి దెబ్బే తగిలినట్టయింది.

## బ్రిడ్జ్‌ను ఢీకొట్టిన నేవీ షిప్.. వీడియో చూస్తే మైండ్‌బ్లాంక్



**న్యూయార్కు-నవభూమి** అగ్రరాజ్యం అమెరికా లోని న్యూయార్క్ నగరంలో ఓ నేవీ షిప్ ప్రమాదం కలకలం రేపింది. మెక్సికోకు చెందిన కువాటెమోక్ అనే నేవీ శిక్షణా నౌక.. బ్రూక్లిన్ బ్రిడ్జ్‌ను గట్టిగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా.. 19 మంది గాయపడ్డారు. ప్రయాణ సమయంలో మెక్సికన్ నౌకకు ఏర్పాటు చేసిన మూడడుగుల తెర భాగం బ్రూక్లిన్ బ్రిడ్జ్‌ను ఢీకొట్టింది. దీంతో ఆ షిప్‌కు ఏర్పాటు చేసిన భారీ తెరతో పాటు బ్రిడ్జ్ కింది భాగం ధ్వంసమయ్యాయి. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఊహించని ప్రమాదం..మెక్సికోకు చెందిన ఈ శిక్షణా నౌక దాదాపు 297 అడుగుల పొడవు, 40 అడుగుల వెడల్పుతో ఉంది. బ్రిడ్జ్‌ను ఢీకొట్టడంతో షిప్ ప్రయాణం ఆగిపోయింది. శిక్షణలో భాగంగా ప్రతి ఏడాది ప్రపంచంలోని పలు పోర్ట్‌లకు వెళ్తూ ఉంటుందీ నౌక. ఇదే క్రమంలో ఈ సంవత్సరం ఏప్రిల్ 6వ తేదీన మెక్సికోలోని అకపుల్కో పోర్ట్ నుంచి జర్నీ మొదలుపెట్టింది. కింగ్‌స్టన్, హవానా, కోసుమెల్, న్యూయార్క్, సేంట్ మాలో, అబెర్డీన్ లాంటి 15 దేశాల్లోని 22 పోర్ట్‌లను సందర్శించాలని ప్రణాళిక వేశారు నేవీ అధికారులు. 277 మంది సిబ్బందితో నౌక ప్రయాణం మొదలైంది. కానీ న్యూయార్క్‌లో ఊహించని ప్రమాదంతో జర్నీ ఆగిపోయింది. ఈ ఘటన మీద మెక్సికో ప్రెసిడెంట్ క్లాడియా షైన్‌బామ్ స్పందించారు. నౌకలోని ఇద్దరు సిబ్బంది మృతి చెందడం బాధాకరమని అన్నారు. ఇది తమను తీవ్రంగా కలచివేసిందన్నారు షైన్‌బామ్.

## 1 బిలియన్ డాలర్ల నిధులపై పాక్‌కు షరతులు వర్తిస్తాయి



**హైదరాబాద్-నవభూమి:** పాకిస్థాన్‌కు 1 బిలియన్ డాలర్ల నిధులు (దాదాపు రూ.8,540 కోట్లు) అంతర్జాతీయ ద్రవ్య నిధి ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. తాజాగా ఈ నిధులను మంజూరు చేయడానికి ఐఎంఎఫ్ పాక్‌కు పలు షరతులు విధించింది. గవర్నెన్స్ డయాగ్నొస్టిక్ అసెస్మెంట్ ఆధారంగా ప్రభుత్వ బలోపేతానికి చేపట్టే చర్యల ప్రణాళికను ప్రభుత్వము ప్రచురించాలి. అంతేకాకుండా 2027 తర్వాతి ఆర్థిక రంగం పరిపాలన, నియంత్రణ గురించి ప్రణాళిక రూపొందించాలి. అలాగే ఎనర్జీ రంగంలో కొత్త షరతులను తీసుకరావాలని తెలిపింది. ఇందులో భాగంగా.. ఫిబ్రవరి 15, 2026 నాటికి గ్యాస్ చార్జీలను సవరించాలని, ఇంకా మే నెలాఖరులోపు ఈ ఆర్డినెన్స్‌ను శాశ్వత చట్టంగా మార్చాలని తెలిపింది. ఇంకా ప్రస్తుతం ఉన్న రూ.3.21 యూనిట్ పరిమితిని జూన్ లోపు తొలగించాలని తెలిపింది. వీటితోపాటు, 2035 నాటికి ప్రత్యేక పార్కులకు ఇచ్చే రాయితీలను పూర్తిగా తొలగించాల్సిందిగా %×వీఖీ% కోరింది. దీని కోసం ఈ ఏడాది చివర్లో నివేదిక సమర్పించాలని తెలిపింది. అలాగే జూలై చివరినాటికి, వాణిజ్య ప్రయోజనాల కోసం 5 సంవత్సరాల లోపు వయస్సున్న వాడిన కార్ల దిగుమతికి అనుమతి చట్టసభకు సమర్పించాలని తెలిపింది.

## కాలిఫోర్నియాలో బాంబు పేలుళ్లు..

**హైదరాబాద్-నవభూమి** అమెరికాలోని కాలిఫోర్నియాలో బాంబు పేలుళు కలకలం రేపాయి. స్థానికంగా ఉన్న ఓ క్లినిక్ సమీపంలో బాంబు పేలుడు సంభవించింది. ఈ పేలుడులో ఒకరు మరణించగా, దాదాపు నలుగురు గాయపడ్డారు. బాధితులను స్తానిక ఆస్పత్రికి తరలించారు అధికారులు. సంఘటన స్థలాన్ని అధికారులు పరిశీలించారు. ఇది అంతర్జాతీయ ఉగ్రవాద సంఘటనా లేక దేశీయ ఉగ్రవాదుల పనేనా అనే దానిపై దర్యాప్తు చేస్తోందని ఆ సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ అకిల్ డేవిస్ చెప్పారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in




# ప్రేమలో మునిగి తేలుతున్న సమంత, రాజ్

టాలీవుడ్ స్టార్ నటి సమంత రెండో పెళ్లికి సిద్ధమైనట్లు గత కొంత కాలంగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. 'ది ఫ్యామిలీమ్యాన్ సీజన్ 2' దర్శకుడు రాజ్ నిడిమోరు తో ఆమె ప్రేమలో పడిందని, గత కొంతకాలంగా ఇద్దరూ డేటింగ్ చేస్తున్నారంటూ బాలీవుడ్, టాలీవుడ్ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. ఇక నెట్టింట ఎక్కడ చూసినా వీరిద్దరి గురించే విపరీతంగా చర్చ నడుస్తోంది. వీరిద్దరూ అతి తొందర్లోనే పెళ్లి చేసుకోబోతున్నారంటూ సోషల్‌మీడియా మొత్తం కోడైకూస్తోంది. అయితే, ఈ రూమర్స్‌పై సమంతగానీ, రాజ్ గానీ ప్రత్యక్షంగా స్పందించలేదు. ఈ ప్రచారం నేపథ్యంలో రాజ్ నిడిమోరు భార్య శ్యామలి దే పెడుతున్న పోస్ట్‌లు చర్చకు దారితీస్తున్నాయి. తాజాగా ఆమె పెట్టిన ఓ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. 'మంచి కర్మను సృష్టించండి. ప్రజలకు సాయం చేయండి. అందరితో న్యాయంగా వ్యవహరించండి' అంటూ ఇన్‌స్టా స్టోరీస్‌లో పోస్టు పెట్టింది. అంతకు ముందు 'నా గురించి మాట్లాడేవారికి.. నా తరఫున మాట్లాడేవారికి.. నేను చెప్పేది వినేవారికి.. నా గురించి వార్తలు వినేవారికి.. నా గురించి రాసే వారికి.. నా కోసం ఆలోచించేవారందరికీ దేవుడు ఆశీర్వాదం, ప్రేమ ఉండాలని కోరుకుంటున్నా' అనే పోస్ట్‌ను ఆమె షేర్ చేసిన విషయం తెలిసిందే. సామ్-రాజ్ డేటింగ్ రూమర్స్ వేళ శ్యామలి దే పెట్టే పోస్టులు చర్చకు దారితీస్తున్నాయి. వీరిద్దరి మధ్య రిలేషన్ నిజమే నన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

నవచిత్ర



# రొమాంటిక్ బ్యూటీకి రొమాన్స్ నచ్చకపోతే ఎలా?



మాలీవుడ్ బ్యూటీ ఇవానా టాలీవుడ్ లో క్రేజీ బ్యూటీగా వెలిగిపోతుంది. ఇటీవల రిలీజ్ అయిన సింగిల్ తో తొలి తెలుగు స్ట్రెయిట్ హిట్ అందుకుంది. సినిమాలో సెకెండ్ లీడ్ పోషించినా మరోసారి తనదైన పెర్ఫార్మెన్స్ తో ఆకట్టుకుంది. తొలి సినిమా లవ్ స్టోరీతోనే పాపులర్ బ్యూటీగా మారిన ఇవానాకు సింగిల్ సక్సెస్ కలిసొచ్చింది. డ్రాగన్ క్లైమాక్స్ లో ఎంట్రీ తో ఒక్కసారిగా థియేటర్లను ఊపేసింది.

అమ్మడికి టాలీవుడ్ లో అవకాశాలు జోరందుకున్నాయి. త్రినాధరావు నక్కిన దర్శకత్వంలో ఓ సినిమాకి రెడీ అవుతున్నట్లు ప్రచారంలో ఉంది. ఇంకా యంగ్ హీరోలకు పర్ఫెక్ట్ జోడీ కావడంతో దర్శకులు చూపు ఇవానా వైపే ఉంది. పారితోషికం పరంగానూ అందుబాటులో ఉండే నాయిక కాబట్టి నిర్మాతలు ఆసక్తిగానే ఉన్నారు. అయితే ఇవానా తాజా వ్యాఖ్యలతో హీరో-దర్శక-నిర్మాతలు ఊసురుమనేలా ఉన్నారు. ఈ బ్యూటీకి హీరోలతో రొమాన్స్ ఎంత మాత్రం ఇష్టం ఉండదంది. రొమాంటిక్ సీన్స్, గ్లామర్ సీన్స్, ముద్దులు, పెదవి ముద్దులు వంటి సన్నివేశాల్లో నటించడం అంటే చికాకుగా ఉంటుందని తెలిపింది. వాటికి బధులు ఎమోషన్స్ సీన్స్ బాగా చేస్తానని...వాటిలో లీనమై పోతానంటోంది.

అలాగే యాక్షన్ చిత్రాల్లో ఫైటింగ్ లు చేయాలన్నా ముందుంటానంది. 12 ఏళ్లకే చైల్డ్ ఆర్టిస్ట్‌గా ఇండస్ట్రీకి వచ్చినా కొన్ని అవమానాలు ఎదుర్కున్నట్లు గుర్తు చేసుకుంది.

హైట్ లేనని విమర్శిం చేవారట. ఇలా ఉంటే అవకాశాలు ఎవరిస్తారని కామెంట్ చేసినట్లు గుర్తు చేసుకుంది. విమర్శల సంగతి పక్కన బెడితే? ఇవానాతో యాక్షన్ సినిమాలు...ఎమోషన్ కథలు తీసే దర్శకులు ఎవరుంటారు? ఇవానా అంటే యూత్‌లో క్రేజీ బ్యూటీ. ఆమెతో రొమాంటిక్ సన్నివేశాలకు ప్రాధాన్యత ఇస్తారు. మంచి పెర్ఫార్మర్ కాబట్టి అందుకు స్కోప్ ఉంటుంది. ఇవానా మెచ్చిన కథలు రావాలంటే తాను పెద్ద స్టార్ అయిన తర్వాతే సాధ్యమవుతుంది.

# అక్కడా సౌత్ భామలు సత్తా చాటాలంటోన్న రెజీనా!



రెజీనా కసాండ్రా టాలీవుడ్ లో అప్పుడప్పుడు కనిపించినా? కోలీవుడ్ ..బాలీవుడ్ లో మాత్రం బాగానే సినిమాలు చేస్తోంది. సొంత భాష తమిళం అమ్మడిని బాగా ఆదుకుంది. వచ్చిన అవకాశాల్ని వినియోగిం చుకుని ఖాళీ లేకుండా పనిచేస్తోంది. ఆరేడేళ్లగా బాలీవుడ్‌లో నూ సినిమాలు చేస్తోంది. ఇటీవల రిలీజ్ అయిన జాట్-కేసరి చాప్టర్ 2 చిత్రాలతో మంచి విజయాలు అందుకుంది. నటిగా రెజీనా మరింత పరిణతి చెందింది. ఐటం పాటల్లో సైతం అలరిస్తుంది. తాజాగా రెజీనా సౌత్..నార్త్ భామలను ఉద్దేశించి కొన్ని ఇంట్రెస్టింగ్ విషయాలు పంచుకుంది. ఆవేంటో ఆమె మాటల్లోనే.. నేను పంజాబీ అమ్మాయి పాత్ర పోషించలేను. పోషించినా అది పరిపూర్ణం కాదు. కానీ ఒక పంజాబీ అమ్మాయి సౌత్ లో ఎలాంటి పాత్ర వచ్చినా పోషించగ లదు. అలాంటి వారిని చాలా క్లోజ్ గా చూసాను. సొంత భాషలో సినిమాలు చేయడం ఏ నటికైనా కంఫర్ట్ గానే ఉంటుంది. అంచనాలకు మించి భైరవం: బెల్లంకొండ కానీ ఒకే భాషకు పరిమితమైతే నటిగా పరిపూర్ణం అయినట్లు కాదు. ఎలాంటి పాత్ర పోషించినా ఆ పాత్ర ప్రభావ వంతంగా ఉండాలి. రెజీనా మంచి పాత్ర పోషించిందని మాట్లాడుకోవాలి. అంత ప్రభావాన్ని చూప గలిగే స్థాయికి చేరుకోవాలనేది నా ఆకాంక్ష. సౌత్ భామలు నార్త్ లో ఎక్కువ సినిమాలు చేయాలని కోరుకుం టున్నాను. అందకు భాష అడ్డంకిగా మారకూడదు. 20 సంవత్స రాలుగా పరిశ్రమలో ఉంటున్నాను. 2018 నుండి హిందీ సినిమాలు చేస్తున్నాను. ఈ ప్రయాణంలో సౌత్ భామలు నార్త్ లో కనిపించింది చాలా తక్కువ. అక్కడ పరిశ్రమలో మన వాళ్లను చూడాలనుకుంటు న్నాను. నేను హిందీలో ప్రావీణ్యం సంపా దించాను. చదవగలను.. రాయగలను. కానీ మరింత పర్ఫెక్షన్ కోసం హిందీ ట్యూటర్ కూడా ఉన్నారు. భాషపై ఎంత పట్టుంటే? అంతగా పరిశ్రమలో రాణించగలం అంది.

# త్రిషకి చెక్ పెట్టేందుకు రెడీనా..?



కోలీవుడ్ లో ఇద్దరి హీరోయిన్స్ మధ్య టఫ్ ఫైట్ నడుస్తుంది. అది ఎవరన్నది కనిపెట్టడం పెద్ద కష్టమేమి కాదు ఒకరు లేడీ సూపర్ స్టార్ ఇమేజ్ తో ఫిమేల్ సెంట్రిక్ సినిమాలతో అదరగొడుతుంటే మరొకరు కమర్షియల్ సినిమాలు చేస్తూ అడపాదడపా సోలో సినిమాలు చేస్తూ ఆడియన్స్ మెప్పు పొందుతున్నారు. ఇద్దరి కెరీర్ రెండు దశాబ్దాలుగా కొనసాగుతున్నా ఇప్పటికీ ఇద్దరికీ అక్కడ మంచి ఫాలోయింగ్ ఉంది. ఐతే ఇప్పుడు ఆ ఇద్దరు తెలుగు సినిమాల మీద స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఇంతకీ ఎవరా ఇద్దరు ఏంటా కథ అంటే ఈ మ్యాటర్ పూర్తిగా తెలుసుకోవాల్సిందే. తమిళ్ లో స్టార్ హీరోయిన్స్ గా కొనసాగుతున్న నయనతార, త్రిషల మధ్య టఫ్ ఫైట్ నడుస్తుంది. మొన్నటిదాకా ప్రతి స్టార్ సినిమాలో నయనతార కామన్ హీరోయిన్ అయ్యేది ఐతే ఇప్పుడు ఆ ఛాన్స్ త్రిష తీసుకుంటుంది. 1, 2 సినిమాలు చేశాక త్రిషకు మరిన్ని ఆఫర్లు వస్తున్నాయి. కోలీవుడ్ లో త్రిష సినిమా సినిమాకు తన ఫాం ని మెరుగుపరచుకుంటుంది. నయనతార కూడా అక్కడ తన పంథాలో సినిమాలు చేస్తూ వెళ్తుంది. ఐతే త్రిష ఆఫ్టర్ లాంగ్ టైం తెలుగులో విశ్వంభర సినిమా చేస్తుంది. మెగాస్టార్ చిరంజీవితో సినిమా కాబట్టి అందరి ఫోకస్ ఆ సినిమా మీద ఉంది. ఇదే కాదు త్రిష నెక్స్ట్ రెండు తెలుగు సినిమాలు డిస్కషన్ స్టేజ్ లో ఉన్నాయని టాక్. ఐతే ఈ టైం లో త్రిష తెలుగు సినిమాలకు చెక్ పెట్టేలా చూస్తుంది నయనతార. ఇన్నాళ్లు తమిళ్ లో బిజీగా ఉండి టాలీవుడ్ ఆఫర్లు కాదన్న నయనతార ఇప్పుడు మళ్లీ తెలుగు సినిమాలకు సైన్ చేస్తుంది. మెగాస్టార్ చిరంజీవి అనిల్ రావిపూడి కాంబో సినిమాలో నయనతార నటిస్తుంది. ఆమె సినిమాలో నటిస్తుందన్న ఆన్ బోర్డ్ వీడియో చేసి సర్ ప్రైజ్ చేసింది. ఐతే త్రిష ఇప్పుడు తన ఫోకస్ టాలీవుడ్ మీద పెట్టగా ఇక్కడ ఆమె ఛాన్స్ లను కాజేయాలని చూస్తుంది నయనతార. ఇద్దరు చిరంజీవి సినిమాతోనే తెలుగు రీ ఎంట్రీ ఇవ్వడం విశేషం. త్రిష తప్పకుండా ఇంకా ఛాన్స్ లు రాబట్టుకునేలా ఉంది. నయనతార కూడా మెగా 157 చేస్తే తప్పకుండా మరిన్ని అవకాశాలు దక్కించుకునేలా ఉంది.

# హరిహర వీరమల్లు ఈ సారి కూడా వాయిదా పడుతుందా? కారణం ఏంటంటే..!



పవన్ కళ్యాణ్, క్రిష్ కాంబోలో చాలా కాలం క్రితం మొదలైన 'హరిహర వీరమల్లు' సినిమా ఇంత వరకు థియేటర్స్‌లోకి రాలేదు. పవన్ రాజకీయాలతో బిజీగా ఉన్న నేపథ్యంలో సినిమా షూటింగ్ కూడా సజావుగా జరగకపోవడంతో క్రిష్ తప్పుకున్నాడు. జ్యోతికృష్ణ టేకప్ చేసి ఇటీవలే షూటింగ్ పూర్తి చేశాడు. ఐదేళ్లుగా సెట్స్ పై ఉన్న ఈ సినిమా జూన్ 12న విడుదల కానుందంటూ ఇటీవల మేకర్స్ ప్రకటించారు. కాని ఆ సమయానికి కూడా మూవీ రిలీజ్ అయ్యే అవకాశం కనిపించడం లేదు. అందుకు కారణం జూన్ 1 నుంచి సినిమా థియేటర్లు బంద్ చేయాలని తెలుగు రాష్ట్రాల సినీ ఎగ్జిబిటర్లు కీలక నిర్ణయం తీసుకుంది. అద్దె ప్రాతిపాదికన సినిమాలను ప్రదర్శించలేమని, పర్సంటెజీ రూపంలో చెల్లిస్తేనే సినిమాలను ప్రదర్శిస్తామంటూ నిర్మాతలకు లేఖ రాయాలని ఎగ్జిబిటర్లు తీర్మానం చేశారు.

# అల్లర్ల కేసులో నటి అరెస్ట్... బిగ్ ట్విస్ట్ ఏమిటంటే..?



గత ఏడాది విద్యార్థుల ఆందోళనలతో అనూహ్యరీతిలో ప్రధాని పీఠం నుంచి దిగిపోయిన షేక్ హసీనా.. ప్రస్తుతం భారత్ లో తలదాచుకుంటున్న సంగతి తెలిసిందే. ఆ సమయంలో ఆమె పార్టీ అవామీలీగ్ మద్దతుదారులైన హిందూ మైనారిటీలు, వారి ప్రార్థనా మందిరాలపై పెద్ద ఎత్తున దాడులు జరిగాయి. ఈ క్రమంలో వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ సమయంలో యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత హసీనాపై హత్య సహా పలు అభియోగాలపై కేసులు నమోదయ్యాయి. నాడు ఆమె బంగ్లా నుంచి పారిపోయి భారత్ వచ్చేశారు. ఈ క్రమంలో ఆమె పార్టీ నేతలతోపాటు, సన్నిహితులపైనా హత్య కేసులు పెట్టారు. ఈ సమయంలో ఆమె బయోపిక్ లో నటించిన నటిపైనా కేసు పెట్టడం గమనార్హం. గత ఏడాది బంగ్లాదేశ్ లో జరిగిన అల్లర్లకు సంబంధించిన కేసులో బంగ్లాదేశ్ నటి నస్రత్ ఫరియాను ఆదివారం పోలీసులు అరెస్ట్ చేశారు. ఆదివారం ఉదయం ఢాకా నుంచి థాయిలాండ్ కు వెళ్తుండగా.. షాజలాల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ లోని ఇమ్మిగ్రేషన్ చెక్ పాయింట్ వద్ద ఆమెను అధికారులు కస్టడీలోకి తీసుకున్నారు! ఈ సందర్భంగా స్పందించిన ఢాకా ఎయిర్ పోర్ట్ ఇమ్మిగ్రేషన్ యూనిట్ వర్గాలు... హసీనా దేశాన్ని వదిలి పారిపోయిన సమయంలో జరిగిన అల్లర్లలో ఆమెపై హత్యాయత్నం కేసు నమోదయ్యిందని, అందులో భాగంగానే అధికారులు ఆమెను కస్టడీలోకి తీసుకున్నారని తెలిపాయి. ప్రస్తుతం ఆమెను ఢాకా మెట్రోపాలిటన్ పోలీస్ డిటెక్టివ్ బ్రాంచ్ కార్యాలయానికి తరలించినట్లు తెలుస్తోంది. ఇక్కడ ఆసక్తికరమైన విషయం ఏమిటంటే... బంగ్లాదేశ్ మాజీ అధ్యక్షుడు షేక్ ముజిబుర్ రెహమాన్ జీవితం ఆధారంగా రూపొందించిన "ముజిబ్ ది మేకింగ్ ఆఫ్ ఎ నేషన్" సినిమాలో బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా పాత్రను నుస్రత్ ఫరియా పోషించారు. 2023లో విడుదలైన ఈ చిత్రం సంచలనం సృష్టించింది.

# పూనమ్ కౌర్ ఏంటి ఇలా అయింది..

ఒకప్పుడు టాలీవుడ్‌లో వైవిధ్యమైన సినిమాలలో నటిస్తూ మంచి పేరు తెచ్చుకుంది పూనమ్ కౌర్. ఈమె సినిమాల కన్నా కూడా వివాదాలతోనే ఎక్కువగా పేరు తెచ్చుకుంది. పవన్ కళ్యాణ్ మీద పరోక్షంగా ట్వీట్లు చేయడం గురూజీ అంటూ త్రివిక్రమ్‌ని టార్గెట్ చేస్తూ కొన్ని పోస్ట్‌లు పెట్టడం వంటి చేస్తుంది పూనమ్ కౌర్. అయితే తాజాగా ఆమె ఏపీ సీఎం చంద్రబాబుతో భేటీ అయ్యారు. చంద్రబాబు నాయుడికి ప్రత్యేకంగా ఓ బహుమతిని కూడా ఇచ్చింది పూనమ్ కౌర్. ఆమె అందించిన కానుక సాంప్రదాయ పటచిత్ర కళను ఆధారంగా చేసుకొని ఉంది . ఇందులో అమరావతి అభివృద్ధిని ప్రతిబింబించే దృశ్యాలతో పాటు



, ఆ ప్రాంతం కలల రాజధానిగా ఎలా మారుతోం దో కళాత్మకంగా వివరిం చబడింది. కళ, కథనం, భావోద్వేగాల సమ్మేళనంగా ఆర్ట్ వర్క్‌ని సీఎం చంద్రబాబు నాయుడు చాలా ఆసక్తిగా గమనించారు. అయితే చాలా రోజుల తర్వాత ఈ కార్యక్రమంలో కనిపించిన పూనమ్ చాలా లావుగా ఏదో అనారోగ్య సమస్యతో బాధపడుతున్నట్టుగా కనిపించింది. ఈ క్రమంలో నెట్టింట అనేక వార్తలు హల్‌చల్ చేస్తున్ననేపథ్యంలో పూనమ్ కౌర్ తన హెల్త్ గురించి క్లారిటీ ఇచ్చింది. ప్రస్తుతం తన ఆరోగ్యం ఏమీ బాగా లేదని , ఫుడ్ ఎలర్జీ వచ్చిందని పూనమ్ చెప్పుకొచ్చింది. ఈవెంట్‌లో పాల్గొనేకంటే ముందు ఆమె ఆరోగ్యం ఏమీ బాగా లేదంట. ఫుడ్ ఎలర్జీతో బాధపడుతూ ఉందట. అంతే కాకుండా ఫైబ్రోమయాల్జియా అనే వ్యాధితో తనకి ఇబ్బందులు ఎదురయ్యాయని పూనమ్ పేర్కొంది. తన ఆరోగ్య సమస్యల వల్లే అలా శరీరం ఉబ్బుతోందని, అందుకే అలా కనిపిస్తున్నాను అంటూ పూనమ్ చెప్పుకు రాగా, ఆమెకి కొందరు నెటిజన్స్ సలహాలు ఇస్తున్నారు. ముందు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టమని అంటున్నారు. కాగా, హైదరాబాదులో జరిగిన తెలుగు వన్ డిజిటల్ మీడియా సంస్థ వజ్రోత్సవ వేడుకల్లో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు.

# కరోనా బారినపడ్డ ట్రావిస్ హెడ్.. నేటి లక్నో మ్యాచ్‌కు దూరమయ్యే ఛాన్స్..!



**న్యూదిల్లీ-నవభూమి:** సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ కరోనా వైరస్ బారినపడ్డాడు. సోమవారం లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగే మ్యాచ్‌కు దూరం కానున్నాడు. సన్‌రైజర్స్ హెడ్ కోచ్ డేనియల్ వెట్టోరి ఈ విషయాన్ని వెల్లడించాడు. హెడ్ కొవిడ్ బారినపడడంతో భారత్‌కు రావడంలో ఆలస్యమవుతుందని కోచ్ పేర్కొన్నాడు. అయితే, హెడ్‌కు ఎప్పుడు.. ఎక్కడ కరోనా వైరస్ వచ్చిందనే విషయాన్ని మాత్రం సన్‌రైజర్స్ కోచ్ సమాధానం ఇవ్వలేదు. సోమవారం ఉదయం వరకు భారత్‌కు చేరుకుంటాడని.. వైద్య సిబ్బంది అతన్ని పరీక్షిస్తారని ఆ తర్వాత పరిస్థితిని అంచనా వేస్తామని పేర్కొన్నాడు. వెట్టోరి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హెడ్ సోమవారం ఉదయం వస్తున్నాడని చెప్పాడు. కొవిడ్ బారినపడడంతో ప్రయాణించలేకపోయాడని తెలిపాడు. ఇదిలా ఉండగా.. భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఐపీఎల్ వారం పాటు వాయిదా పడింది. హెడ్ కెప్టెన్ కమిన్స్‌తో కలిసి ఆస్ట్రేలియాకు వెళ్లిపోయాడు. జూన్ 11న ప్రారంభం కానున్న ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్‌కు ముందు ఇద్దరు మళ్లీ ఐపీఎల్‌లో చేరుతారా? లేదా? అన్న అనుమానాలు వ్యక్తమయ్యాయి. అయితే, మిగతా మ్యాచుల కోసం హెడ్, కమిన్స్ ఇద్దరూ భారత్‌కు వస్తారని సన్‌రైజర్స్ జట్టు యాజమాన్యం తెలిపింది. ఇదిలా ఉండగా.. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇప్పటికే ప్లేఆఫ్ రేసు నుంచి నిష్క్రమించింది. మే 25న చివరి గ్రూప్ మ్యాచ్ ఆడనున్నది. ఈ సీజన్‌లో హైదరాబాద్ జట్టుకు మూడు మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. సోమవారం లక్నోతో, ఆ తర్వాత ఆర్‌సీబీ, కేకేఆర్‌తో మ్యాచులు ఆడనున్నది. ఇదిలా ఉండగా.. ట్రావిస్ హెడ్ ఈ ఐపీఎల్ సీజన్‌లో 11 మ్యాచుల్లో 281 పరుగులు చేశాడు. గత సీజన్‌లో 15 మ్యాచుల్లో 567 పరుగులు చేయగా.. ఈ సారి మాత్రం పెద్దగా ఆకట్టుకోలేకపోయాడు.

# భారీ విజయంతో ప్లేఆఫ్స్‌కు గుజరాత్



**న్యూదిల్లీ-నవభూమి:** ఐపీఎల్-18లో మాజీ చాంపియన్ గుజరాత్ టైటాన్స్ దుమ్మురేపింది. ఆదివారం ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆ జట్టు 10 వికెట్ల తేడాతో భారీ విజయం సాధించి ఈ సీజన్‌లో ప్లేఆఫ్స్ చేరిన తొలి జట్టుగా నిలిచింది. క్యాపిటల్స్ నిర్దేశించిన 200 పరుగుల ఛేదనను టైటాన్స్ 19 ఓవర్లలోనే దంచేసింది. సాయి సుదర్శన్ (61 బంతుల్లో 108 నాటౌట్, 12 ఫోర్లు, 4 సిక్సర్లు), శుభ్‌మన్ గిల్ (53 బంతుల్లో 93 నాటౌట్, 3 ఫోర్లు, 7 సిక్సర్లు) మెరుపులతో ఆ జట్టు ఘనవిజయం సాధించింది. ఢిల్లీ బౌలర్లు ఒక్క వికెట్ కూడా తీయలేకపోయారు. మొదట బ్యాటింగ్ చేసిన క్యాపిటల్స్.. స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ (65 బంతుల్లో 112 నాటౌట్, 14 ఫోర్లు, 4 సిక్సర్లు) ఐపీఎల్‌లో ఐదో శతకంతో రాణించడంతో 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 199 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో ఓపెనర్‌గా వచ్చిన రాహుల్.. టీ20లలో పరిస్థితులకు తగ్గట్టు ఇన్నింగ్స్‌ను ఎలా ఆడాలో చేతల్లో చూపించాడు. ఆరంభంలో రాహుల్ ఆట చూస్తే.. తొలి 18 బంతుల్లో అతడు చేసినవి 17 పరుగులే. ఆ తర్వాత కాస్త గేర్ మార్చినా.. పూర్తిస్థాయిలో జూలు విదిల్చలేదు. మూడో ఓవర్‌లోనే డుప్లెసిస్ (5) నిష్క్రమించడంతో రాహుల్ ఆచితూచి ఆడాడు. సిరాజ్ 5వ ఓవర్లో రెండు బౌండరీలు బాదిన అతడు.. రబాడా 6వ ఓవర్లో 6, 4, 6తో పంథా మార్చాడు. పొరెల్ క్రీజులో నిలిచినా అతడు స్వేచ్ఛగా బ్యాట్ ఝుళిపించలేకపోయాడు. 35 బంతుల్లో అర్ధ శతకం పూర్తయ్యాక రాహుల్ పూర్తిస్థాయిలో జోరు పెంచాడు.

నవక్రీడ

# సాఫ్ విజేత భారత్.. ఫైనల్‌లో బంగ్లాదేశ్‌పై విజయం




**యుపియా**-నవభూమి: సాఫ్ అండర్-19 చాంపియ న్‌షిప్ టైటిల్‌ను యువ భారత జట్టు సొంతం చేసుకుంది. ఆదివారం యుపియా (అరుణాచల్‌ప్రదేశ్)లో జరిగిన ఫైనల్‌లో భారత్ 1-1 (4-3)తో బంగ్లాదేశ్‌పై ఉత్కంఠ విజయం సాధించింది. నిర్దేశిత సమయానికి ఇరు జట్ల స్కోర్లు సమం కాగా.. పెనాల్టీ షూటౌట్ ద్వారా తేలిన ఫలితంలో యువ భారత్ అదరగొట్టింది. మొదట 2వ నిమిషంలోనే గోల్ కొట్టిన భారత్.. ఆ తర్వాత ఆ జోరు చూపించలేకపోయింది. 61వ నిమిషంలో జాయ్ అహ్మద్ గోల్ చేయడంతో బంగ్లా స్కోరును సమం చేసింది. షూటౌట్‌లో భారత్ వరుసగా హ్యాట్రిక్ గోల్స్ చేసి విజేతగా నిలిచింది.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**